ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
16-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 45 పేజీలు: 16 వెల: 6.50

వైఎస్సార్సీపీలో చేరిన ముద్రగడ పద్మనాభం 2లో
ఎన్నికలబాండ్ల పూర్తి డేటా ఎందుకివ్వలేదు: సుప్రీం 5లో




## ఇంధన, పారిశ్రామిక రంగాలలో ఏపికి
# జాతీయ గుర్తింపు



### విద్యుత్ పంపిణిలో తగ్గిన నష్టాలు
### విశాఖ జిఐసితో రూ.13.11లక్షల కోట్ల పెట్టుబడులు
### విశాఖలో ఇన్ఫోసిస్ అభివృద్ధి కేంద్రం
### ఐటిలో భారీగా పెట్టుబడులు: సిఎం జగన్

**విజయవాడ, మార్చి15,ప్రభాతవార్త:** ఇంధన, పారిశ్రామిక రంగాల్లో గత అయిదేళ్ళ కాలంలో ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో గుర్తింపు పొందే దిశలో కార్యచరణ చేపట్టిందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.విద్యుత్తు ప్రసార, పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గాయని వివరించారు.2019లో తాము అధికారాన్ని చేపట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు 311కిపైగా భారీ పరిశ్రమలు స్థాపించి 1.30లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు.రాష్ట్రంలో ఇంధన రంగం,పారిశ్రామిక రంగాల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు,భవిష్యత్తు కార్యచరణ తదితరంశాలపై సీఎం జగన్ ఉన్నత అధికార యంత్రాంగంతో ప్రత్యేకంగా చర్చించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ సుస్థిర భవిష్యత్తు కోసం హరిత శక్తి ఉత్పత్తిని ప్రోత్స హించడం కోసం తమ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన ఎగుమతి విధానం- 2020, ఏపీ పంప్డ్ స్టోరేజీ ప్రమోషన్ పాలసీ-2022,ఏపీ హరితశక్తి,హరిత అమ్మోనియా ప్రమోషన్ పాలసీ-2023లను ప్రకటించింది.వీటి ద్వారా విద్యుత్తు ఉత్పాదక శక్తిని గణనీయంగా పెంచడానికి వీలు లభిం చిందన్నారు. పంప్డ్ స్టోరేజీ హైడ్రోపవర్ ప్రాజెక్టు కోసం అనుకూల ప్రదేశాలను గుర్తించడంలో.మన రాష్ట్రంలో దేశంలోనే ముందంజన ఉందన్నారు.ఆర్థికాభివృద్ధి కీలక సూచిక అయిన విద్యుత్తు తలసరి వినియోగం 2019-20ఆర్థిక సంవత్సరంలో 1,203 యూనిట్లు ఉండగా.డిసెంబర్ 2023 నాటికి 1400లకు పెరిగింది.విద్యుత్తు ప్రసార,పంపిణీ నష్టాలు 13శాతం నుండి 9.27 శాతానికి తగ్గాయన్నారు. మన రాష్ట్రంలో విద్యుత్తు గ్రిడ్‌ను మరింత సమర్ధవం తంగా నిర్వహించేందుకు మా ప్రభుత్వం వినియోగదారులకు ఎలాం టి అదనపు ఖర్చులేకుండా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుందన్నారు.యూనిట్ కేవలం రూ.2.49ల ఆకర్షణీయమైన రేటుతో సంవత్సరానికి 7వేల మెగావాట్ల విద్యుత్తు తయారీ కోసం సోలార్‌ఎనర్జీ కార్పోరేషన్

>>2



# నగదు అనుమానాస్పద లావాదేవీలపై నిఘా

### లోక్‌సభ అభ్యర్థికి రూ.95లక్షలు, అసెంబ్లీకి రూ.40లక్షల దాకా అనుమతి
### ఇఎస్‌ఎంఎస్ యాప్‌ను ఉపయోగించుకోండి: సిఇఓ ముఖేష్ కుమార్ మీనా

**సచివాలయం, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న ఎన్నికల నేపధ్యంలో బా ్యంకు ఖాతాల ద్వారా అనుమానాస్పద, అధిక మొత్తంలో జరిగే లావాదేవీల వివరాలు ఎప్పటికప్పుడు ఆదాయపు పన్ను శాఖకు, ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష ్ కుమార్ మీనా బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ, ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అమలు అంశాలపై బ్యాంకర్లతో మీనా సమీక్షించారు. గత ఏడాది అక్టోబర్ 1నుండి రోజుకి రూ.10 లక్షలకు మించి మరియు 30రోజుల కాలవ్యవధిలో రూ.50లక్షలకు మించి లావాదేవీలు అయిన బ్యాంకు ఖాతాల వివరాలను అందజేయాలని అన్ని బ్యాంకుల నోడల్ అధికారులను మీనా కోరారు. ఈ సదర్భంగా మీనా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి లోక్ సభ అభ్యర్థి రూ.95 లక్షలు, శాసనసభ అభ్యర్థి రూ.40 లక్షల మేర వ్యయం చేసేందుకు అనుమతి ఉంటుందన్నారు. అయితే అంతకు మించి జరిగే వ్యయంపై పటిష్టమైన నిఘా ఉంటుందన్నారు. ఈ విషయంలో బ్యాంకర్లు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తించాల న్నారు. రాజకీయ పార్టీలు, వారి అభ్యర్దుల బ్యాంకు ఖాతాల నుండి జరిగే లావాదేవీల వివరాలను ఎప్పటికప్పుడు ఆదాయపు పన్ను శాఖకు, ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని కోరారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తరు వాత అభ్యర్దులు వారి సంబంధీకుల లేదా రాజకీయ పార్టీల బ్యాంకు అకౌంట్‌ల నుంచి లక్ష రూపాయిలకు మించి జరిపే లావాదేవీల వివరాలను కూడా అందజేయాల్సి ఉ ంటు ందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న సమయంలో అధిక మొత్తంలో నగదు, లిక్కరు మరియు ఓటర్లకు ప్రలోభపర్చే సామాగ్రి అక్రమ తరలింపుపై పూర్తి స్థాయిలో నిఘా ఉంటుందన్నారు. అలా తరలించే సమయంలో సీజ్ చేయబడిన వివరాలను రియల్ టైమ్ బేసిస్‌లో నివేదించేందుకు ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ విధానాన్ని భారత ఎన్నికల సంఘం అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ అంశానికి సంబంధించి ఐ.టి., జి.ఎస్.టి., పోలీస్, ఎక్సైజ్ తదితర 22 ఎన్ఫోర్సె మెంట్ ఏజన్సీలు నిరంతరం పనిచేస్తున్నాయన్నారు. సీజ్ చేసే నగదు, వస్తువుల వివరాలను ఈ యాప్‌లో ఫీడ్ చేయడం జరుగుతుందన్నారు. అన్ని బ్యాంకుల ప్రతినిధులు ఈ యాప్‌ను పటిష్టంగా వినియోగించుకునేందుకు ఈ యాప్ లోకి లాగిన్ అవ్వాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు బ్యాంకులు తరలించే సోమ్మును అకారణంగా జప్తు చేయకుండా ఉండేందుకు ఈఎస్‌ఎంఎస్ యాప్‌ను వినియోగించుకోవాలని బ్యాంకర్లను కోరారు. ఈఎస్‌ఎంఎస్ యాప్ ద్వారా నగదు తరలింపునకు బ్యాంకులు అనుమతులు, రసీదు పొందవచ్చనని, క్యూఆర్ కోడ్ ద్వారా అధికారులు ధ్రువీకరణ చేసుకునే వీలుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్ాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్ రవీంద్ర బాబు, అన్ని బ్యాంకుల ప్రతినిధులు మరియు డిప్యూటీ సీఈవో కె. విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ద్రోహం చేసిన జగన్

### పథకాలను రద్దుచేసి, దాడులు చేయించిన సిఎం జగన్
### రాష్ట్ర భవిష్యత్ కోసమే మూడు పార్టీల పొత్తు
### పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు



**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** బిజెపితో పొత్తు ప్రకటన అనంతరం వైసిపి తప్పుడు ప్రచారానికి దిగుతోందని, పూర్తిస్థాయిలో దీన్ని తిప్పికొట్టాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పార్టీ నేతలకు సూచించారు.. ముస్లింలకు జగన్ ఏమీ చేయలేక, మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ముస్లింలకు ఉనన్న 4శాతం రిజర్వేషన్లు కాపాడింది టిడిపియే అని చెప్పారు.. శుక్రవారం పార్టీ నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ లో మాట్లాడారు.. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, మతసామరస్యాన్ని కాపాడామని తెలిపారు. ఉర్దూ యూనివర్సిటీ, హజ్ హౌస్‌ల నిర్మాణంతోపాటు ఉర్దూభాషను రెండో అధికారిక భాషగా చేశామని తెలిపారు.. పండుగ సమయంలో రంజాన్ తోఫాతోపాటు, దుల్హన్ పథకంతో ముస్లింలను ఆదుకున్నామని చెప్పారు. టిడిపి ముస్లింల కోసం తీసుకొచ్చిన 10 పథకాలను జగన్ రద్దుచేశారని బాబు గుర్తుచేశారు.. వలంటీర్లను ఇంటింటికీ పంపి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని, దాన్ని పూర్తిస్తాయిలో ఎండగట్టాలనానన్నరు.. రాష్ట్రంలో అన్నివర్గాలు జగన్ వంచనకు గురయ్యాయని తెలిపారు.. సామాజిక న్యాయం చేసిన ఏకైక పార్టీ టిడిపియే అని అన్నారు. కావాలనే కొన్నికులాలను జగన్ ఎదగనీయకుండా అణగదొక్కారన్నారు.

చిలకలూరిపేట సభను చారిత్రాత్మకంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. పొత్తు ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.. ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలవాలి అన్నసంకల్పంతోనే ముందుకు వెళ్తున్నామని తెలపారు.. ఎవరికి ఎన్ని సీట్లు అనేది ముఖ్యం కాదని రాష్ట్ర భవిష్యత్‌ను కాపాడుకోవటం అందరి బాధ్యత అన్నారు. పొత్తులో భాగంగా ఇచ్చి పుచ్చుకునే ధోరణితో ఉండాలన్నారు.. ఎవరూ తక్కువ కాదు, ఎక్కువ కాదని అన్నారు. సమష్టి నాయకత్వం, పద్ధతి ప్రకారం నడుస్తున్నామని తెలిపారు.

పొత్తులో భాగంగా టిడిపిపై పవిత్రమైన బాధ్యత ఉందని స్పష్టం చేశారు.. మూడు పార్టీ నేతలు ఏకతాటిపైకి రావాలన్నారు. జగన్ అరాచకరాలతో రాష్ట్రంవిధ్వంసం అయ్యిందని తెలిపారు. కేంద్ర సాయం ఉంటే రాష్ట్రాభివృద్ధికి నిధులువస్తాయని తెలిపారు.

కేంద్రంలో అనుకూల ప్రభుత్వాలు ఉంటే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.. ప్రచారంలో ఎవరు ముందుంటారో వారిదే యుద్ధంలో పైచేయి అవుతుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

జాతీయ మీడియా సర్వేలతో మనమే గెలుస్తామని తేలిపోయిందని తెలిపారు. 20 పార్లమెంట్‌లు గెలుస్తామని చెబుతున్నారని, మరింత కృషిచేస్తే 25కు 25 గెలుస్తామని అన్నారు.. దొంగ ఓట్లు పడటానికి అవకాశమే ఉండకూడదని తెలిపారు. జనసేన, బిజెపి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.. ప్రతి ఒక్కరూ ఐదేళ్లుగా ప్రాణాలకు తెగించి పోరాడారని, సీట్లు త్యాగం చేసిన వారికి ఎమ్మెల్సీలు, చైర్మన్లుగా అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఎవరి త్యాగలూ వృధా కావని చంద్రబాబు పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో ప్రధాని రోడ్‌షో

### తండోపతండాలుగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు

**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీ దూకుడు పెంచింది. అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అగ్రనేతలు ప్రచార బరిలోకి దిగారు. పదిరోజుల వ్యవధిలోనే తెలంగాణలో మరోసారి అడుగుపెట్టిన ప్రధాని మోడీకి బిజెపి శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం మల్కాజిగిరి లోక్‌సభ స్థానం పరిధిలో ఏర్పాటు చేసిన రోడ్‌షోలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్నారు. ఓపెన్‌టాప్ జీప్‌లో కాషాయం టోపీ ధరించి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మల్కాజ్‌గిరి అభ్యర్థి ఈటెల రాజేందర్‌లతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకుసాగారు. ఈసందర్భంగా రోడ్డుకు ఇరువైపులా నిలబడిన ప్రజలకు షేక్ హ్యాండ్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మీర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్ వరకు దాదాపు 1.3 కిలోమీటర్ల మేర సాగిన ర్యాలీలో, బిజెపి శ్రేణులు, సామాన్య ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై మోడీ..మోడీ అంటూ నినాదాలు చేశారు.

దీంతో సర్వత్రా మోడీ నామజపంతో మల్కాజిగిరి ప్రాంతమంతా ఒక్కసారిగా మార్మోగింది. అలాగే రోడ్లన్నీ రోడ్లన్నీ కాషాయమయంగా మారాయి. ఈసందర్భంగా బిజెపి శ్రేణులు రహదారి వెంట దాదాపు 60స్వాగత వేదికలు ఏర్పాటు చేశారు. ఈర్యాలీలో కిషన్‌రెడ్డి, ఈటెల రాజేందర్‌తోపాటు, హైదరాబాద్, చేవెళ్ల, భువనగిరి లోక్ సభ అభ్యర్థులు కూడా పాల్గొన్నారు.



16-3pg2exHMNWJQE.qxd:16-3pg2exHMNWJQE.qxd 1/1/02 12:02 PM Page 1





శుక్రవారం అమరావతిలో సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ముద్రగడ పద్మనాభం

# వైఎస్సార్సీలో చేరిన ముద్రగడ

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్త:** సీనియర్ రాజకీయ నాయకుడు,మాజీ మంత్రి,కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.సీఎం మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముద్రగడను సాదరంగా ఆహ్వానించి,కండువా కప్పి తమ పార్టీలోకిఆహ్వానించారు.ముద్రగడ తనయుడు గిరి కూడా తండ్రితో పాటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ముద్రగడ తమ పార్టీలోకి రావడం పట్ల సీఎం జగన్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఆయన రాజకీయ అనుభవం పార్టీకి ఎంతో అవసరమన్నారు.ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు.ఎన్నికల్లో జగన్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.పార్టీనేత ఆదేశాలను అనుగుణంగా అడుగులు వేస్తానన్నారు.రాజకీయాలు,సామాజిక వర్గాలకతీతంగా సీఎం జగన్ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను వర్తింపచేయడం ప్రశంసనీయమన్నారు.ఆయన కృషిలో తాను భాగస్వామినవుతానన్నారు.ప్రజలందరి సంక్షేమాన్ని కాంక్షించే సీఎం జగన్ మనకుండటం ప్రజల అదృష్టమన్నారు.తాను ఏ నిర్ణయమైన ఆలోచించి తీసుకుంటానన్నారు.తనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాలన్పించిందన్నారు. కాపులకు మంచి జరగాలంటే ఈ పార్టీ వల్లనే సాధ్యమన్నారు.కాపుల సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వైకాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు.గత కొద్ది నెలలుగా ముద్రగడ ఏ పార్టీలోకి వెళ్తారనే చర్చ ఏపీలో ఉత్కంఠగా సాగింది.మొదట ఆయన జనసేనలో చేరతారని భావించినా,ఆయన ఆ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేశారు.అనంతర రాజకీయ పరిణామాల్లో ముద్రగడ వైకాంగ్రెస్ పార్టీలో చేరతానని స్పష్టం చేశారు.గురువారమే వాస్తవానికి ఆయన భారీ ర్యాలీగా బయలుదేరి సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరతానని ప్రకటించారు.ర్యాలీకి తగిన అనుమతులు లభించడం కష్టమని భావించిన ఆయన ఒక్కడినే వచ్చి సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరతానని ప్రకటించారు.అన్నట్లుగానే నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.సీఎం జగన్‌కు తాను పార్టీలో చేరడానికి ముందు ముద్రగడ పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి అభినందించారు. ఈ చేరిక కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జ్ కురసాల కన్నబాబు,ఎంఎల్‌సీ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముద్రగడను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల రంగంలో దింపుతుందా,ఇతర పార్టీ కార్యక్రమాలకు వినియోగించుకుంటుందో స్పష్టత రావాల్సి ఉందన్నారు.ఇప్పటికే సీఎం అవకాశం ఇస్తే ఎన్నికల బరిలో దిగుతానని స్పష్టం చేశారు.

# ఎపికి జాతీయ గుర్తింపు

>> ఆఫ్ ఇండియాతో మన రాష్ట్రం ఒప్పందం కుదుర్చుకుంది.కృష్ణపట్టణంలోని దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్‌స్టేషన్‌లోని 800 మెగావాట్ల 2వ దశ యూనిట్‌ని,ఇబ్రహీంపట్టణంలోని నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్‌లోని 800ల మెగావాట్ల 5వదశ యూనిట్‌ని రాష్ట్రానికి అంకిత మిచ్చినట్లు తెలిపారు.పారిశ్రామికంగా మనం అనుసంధానంగా పలు దేశ,విదేశాల కంపెనీల ఒప్పందాలు కుదుర్చుకున్నాం,వందల సంఖ్యలో మెగా పరిశ్రమలు అందుబాటులోకి వచ్చామన్నారు. మార్చి 2023 లో జరిగిన ప్రపంచపెట్టుబడిదారుల సదస్సు ఫలితంగా రూ.13.11లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రానికి రాబోతున్నాయి.ఇందుకుగాను 386 ఒప్పందాలు జరిగాయన్నారు. తద్వారా 6.7లక్షల మందికి అదనపు ఉద్యోగాలు లభిస్తాయి.2019 నుండి 2003 వరకు, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఏక గవాక్ష విధానం ద్వారా 56,645 దరఖాస్తులు స్వీకరించబడగా, వాటిలో 54,292 దరఖాస్తులు అంటే 98.83శాతం నిర్దేశసమయంలో ఆమోదించ బడ్డాయన్నారు.వీటితో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు రూ.5995కోట్లు పెట్టుబడితో ఉత్పత్తులను మొదలుపెట్టడం జరిగిందన్నారు. దీనివలన 13,67,618 మందికిఉపాధి లభించిందన్నారు.ఎంఎస్ఎంఇలకు పలుపారిశ్రామిక ప్రోత్సాహక ప్యాకేజీని పొడిగించడం జరిగిందన్నారు.సూక్ష్మ,చిన్న పారిశ్రామిక వేత్తల క్లస్టర్ల అభివృద్ధి కార్యక్రమం క్రింద 55కొత్త క్లస్టర్ గుర్తించబడ్డాయి.ఈ పథకం ద్వారా 37,400 మందికి ఉపాధి అవ కాశాలతో పాటు 6సాధారణ సౌకర్య కేంద్రాలకు(కామన్ ఫెసిలిటీస్ సెంటర్) కేంద్ర ప్రభుత్వం యొక్క తుది ఆమోదంలభించిందన్నారు. మూడు మౌలికసదుపాయాల అభివృద్ధిప్రాజెక్టులు పూర్తయ్యాయి. 15,144 మందికి ఉపాధికల్పనా సామర్థ్యాన్ని కలిగిన మరో18ప్రాజెక్టులు ప్రస్తుతం అమలు దశలో ఉన్నాయన్నారు. సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలతో సహా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించడంకోసం విశాఖ-చెన్నయి పారిశ్రామిక కారిడార్‌వంటి ప్రధాన పారిశ్రామిక కారిడార్ ప్రాజెక్టులను త్వరితగతిన అభివృద్ధిచేయడానికి ప్రభుత్వంపనిచేస్తోంది.పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఏపీ సమాచార సాంకేతికపాలసీ 202-24,ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ 2021-24పాలసీ అమలు చేస్తున్నామన్నారు.

## వలంటీర్లను సత్కరించడం చట్టవిరుద్ధం కాదు..


## పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్త:**వలంటీర్ల సేవలను సీఎం జగన్ కొనియాడటం వారిని సత్కరించడం.ఆ సందర్భంలో చేసిన ప్రసంగం చట్టవిరుద్ధమంటూ దాఖలైన ఒక ఫిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో గత ప్రభుత్వంలో ఏర్పాటైన జన్మభూమి కమిటీలతో ప్రస్తుతం తెచ్చిన వాలంటీర్ వ్యవస్థను పోల్చడాన్ని తాము ఎలా తప్పుపట్టగలమని హైకోర్టు ప్రశ్నించింది. పల్నాడు జిల్లాలో ఇటీవల నిర్వహించిన గ్రామ,వార్డు వాలంటీర్లు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రతిపక్షనేత చంద్రబాబును విమర్శిస్తూ ముఖ్యమంత్రి చేసిన ప్రసంగాన్ని చట్టవిర్దుమని ప్రకటించాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పిల్‌ను) ఏపీ హైకోర్టు కొట్టేసింది. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని చట్టవిరుద్దంగా ప్రకటించడమేమిటని ప్రశ్నించింది. వాలంటీర్ వ్యవస్థను జన్మభూమి కమిటీలతో పోల్చడానికి వీలు లేదంటారా? మంచి చేసిన వాళ్ళను సన్మానించకూడదా అని ప్రశ్నించింది.ఈ కార్యక్రమానికి ఖర్చు చేసిన సొమ్మును ముఖ్యమంత్రి నుంచి వసూలు చేయాలని ఎలా కోరుతారని తీవ్రంగా మందలించింది. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాలుపంచుకోవాలా?వద్దా అనేది కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించాలన్నారు. ఆ పని కోర్టుది కాదని హైకోర్టు స్పష్టంచేసింది.అందులో జోక్యం చేసుకోలేమని చెప్పింది. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదని కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) ఇప్పటికే ఆదేశాలు ఇచ్చిందని సీఈసీ తరపు న్యాయవాది అవినాశ్‌దేశాయ్ హైకోర్టుకు తెలిపారు.పోలింగ్ ఏజెంట్లుగా కుడా వ్యవహారించడానికి వీలు లేదని చెప్పినట్లు చెప్పారు.

ఈ విషయంలో స్పష్టమైన మార్గ దర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. వాలంటీర్ల విషయంలో ఈసీ స్పష్టమైన నిర్ణయం తీసు కున్నందున ఈ వ్యాజ్యంలో విచారించడానికి ఏమీ లేదని పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది.

# ఇప్పటికీ మారని డిఎంకె: ప్రధాని మోడీ ఆగ్రహం

**చెన్నై, మార్చి 15:** తమిళనాడుకు డిఎంకె, కాంగ్రెస్ ఇండియా కూటమి ఎప్పటికీ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చలేవని కన్యాకుమారిలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మహిళలతో ఎలా అనుచితంగా ప్రవర్తించాలో కాంగ్రెస్, డిఎంకెలకు మాత్రమే తెలుసు. డిఎంకె మహిళల పేరుతో రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. జయలలితకు డిఎంకె నేతలు ఏంచేశారో అందరికీ గుర్తుంది. మహిళల పట్ల వారి వైఖరి ఇప్పటికీ అలాగే ఉంది. తమిళనాడులో మహిళలపై నేరాలు పెరిగాయి. మేము పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చినప్పుడు కాంగ్రెస్, డిఎంకె మద్దతు ఇవ్వలేదు. తమిళనాడు ఒడరేవు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని తెలిపారు. మా ప్రభుత్వం మత్స్యకారుల సం క్షేమం కోసం కూడా కృషి చేస్తోంది. ఆధునిక ఫిషింగ్ బోట్‌లకు ఆర్థిక సహాయం అందించడం నుంచి వాటిని కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం పరిధిలోకి తీసుకురావడం వరకు మేము వారి సంరక్షణను తీసుకున్నామని మోడీ వెల్లడించారు.




శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న చంద్రబాబునాయుడు

# ఎపిపిఎస్సీ అక్రమాల్లో జగనే తొలి ముద్దాయి

### ప్రతిష్టాత్మక సర్వీస్ కమిషన్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు

### హైకోర్టుకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన అధికారులను ఏమనాలి?

### సవాంగ్, సీతారామాంజనేయులు, ధనుంజయ్‌రెడ్డిపై విచారణ చేపట్టాలి

### పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో చంద్రబాబు ఆగ్రహం

**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిపిఎస్సీలో చోటుచేసుకున్న అక్రమాల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ముద్దాయి అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ప్రతిష్టాత్మక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లోని అక్రమాలతో విద్యార్థుల కలలను ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. అక్రమాలకు పాల్పడిందేకాకుండా, హైకోర్టుకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన అధికారులను ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. ఐపిఎస్‌లు గౌతమ్ సవాంగ్,సీతారామాంజనేయులుతో పాటు, ధనుంజయ్‌రెడ్డి పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ విచారణ చేయాలన్నారు.. ఎపిపిఎస్సీలోని అక్రమాలపై ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. ఎపిపిఎస్సీలో చోటుచేసుకున్న అక్రమాలపై 5కోట్ల మంది ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. దుర్మార్గుల పాలనలో ఎంత బరితెగింపు ఉంటుందో ఇదొక ఉదాహరణ అని అన్నారు. రాష్ట్ర యువతకు జరుగుతున్న అన్యాయం చూస్తుంటే బాధ, ఆవేదన కలుగుతున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. యువత ఆశలను చంపి, జీవితాలను నాశం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి దుర్మార్గులను ఏంచేసినా తప్పులేదన్నారు. తెలియక తప్పు చేస్తే..క్షమించవచ్చుని, కానీ కావాలని యువత గొంతు నులిమే క్రూర మృగాలను క్షమించకూడదన్నారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఎంపికై ప్రజలకు సేవా చేయాలన్నది కొందరి కల అని అన్నారు. పేదరిక వ్యవస్థ నిర్మూలన కోసం పనిచేయాలననది వారి ఆలోచన, అన్నిశాఖలకు సంబంధించిన ముఖ్యమైన పోస్టులు, ఇక్కడ నియామకాలు చేస్తారని, ఎపిపిఎస్సీ ఛైర్మన్‌గా నియమించటానికి నీతి, నిజాయితీ, సమర్ధత ఉన్న వారిరే తీసుకుంటాని చెప్పారు.. నియామకాల్లో రాజీ పడితే బోర్డు నాశనం అవుతుందని అన్నారు.. నాడుఛైర్మన్‌గా ఉన్న ఉదయ్‌భాస్కర్ ఎవరో కూడా నాకు తెలీదని, సమర్థులు ఎవరో వడగట్టి మంచి వ్యక్తిని తీసుకున్నామని చంద్రబాబు గుర్తుచేశారు.

**వైసిపి కార్యాలయంలో ఎపిపిఎస్సీ:** గౌతమ్ సవాంగ్... ఒక టెయింటెడ్ క్యారెక్టర్ అధికారి అని, నాడు రాజధాని ప్రాంతానికి నేను వెళుతుంటే నాపై రాళ్లు, చెప్పులు వేచించారని అన్నారు. కోపంతో కొందరు వచ్చి నిరసన తెలిపారు అని చెప్పిన దుర్మార్గుడు ఈ గౌతమ్ సవాంగ్ అని ఒక డిజిపి స్థాయిగా నాడు అనే మాటేనా ఇది అని అన్నారు. డిజిగా తప్పించాక ఎపిపిఎస్సీ ఛైర్మన్‌గా నియమించబడ్డారని తెలిపారు. ఎపిపిఎస్సీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారని అన్నార. . ఇది వైసిసి కార్యాలయమా? జీవి సుధాకర్‌రెడ్డి అనంతపురం జిల్లాకుచెందిన వైకాపానేత, జగన్ తాత రాజారెడ్డి అన్న ప్రభుదాస్ మనుమడు సుధీర్ అని అన్నారు. ఇతనే అక్రమాలకు సూత్రధారి అని చెప్పారు.

గౌతమ్ సవాంగ్ వచ్చాక.. 2021 డిసెంబర్ , 2022 ఫిబ్రవరిలో జరిగిన మాన్యువల్ వాల్యూయేషన్ ఫలితాలుతొక్కిపెట్టి, నచ్చిన అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారని అన్నారు. మొదటిసారి చేసిన వాల్యూయేషన్ వివరాలు దాచిపెట్టి, రెండోసారి వాల్యుయేషన్ చేయాలని గౌతమ్‌సవాంగ్ ప్రభుత్వానికి రిక మెండ్ చేశారని అన్నారు. ఇది ఎపిపిఎస్సీ రూల్ నెంబర్ 3(9)కి వ్యతిరేకం అన్నారు.

| ROSA DEAR GOLD FRIDAY<br>DrawDate on:15/03/24 | |
| --- | --- |
| DAY - ROSA SERIES Dr No:230 | DAY - DEAR SERIES Dr No:230 |
| 1st Prize Rs.100000/- 728647 | 1st Prize Rs.100000/- 485469 |
| 2nd Prize Rs.7000/- 50560 | 2nd Prize Rs.7000/- 23683 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 35647 36884 42628 46274 47731 | 08796 24170 27437 29706 62013 |
| 68351 71820 80938 92827 96058 | 64067 66235 79172 87898 89852 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1673 3231 3681 4769 6236 7159 7758 | 0318 1112 3234 3380 3581 3839 4638 |
| 8289 9563 9787 | 6701 7864 8219 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0048 2108 2709 3953 4426 5832 5873 | 0597 0674 3052 3377 5686 6332 8306 |
| 6407 8342 8744 | 8316 9320 9539 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0083 1914 3926 5215 6326 7599 8719 | 0081 0979 2406 4364 6571 8149 9474 |
| 0113 2121 3968 5219 6357 7671 8833 | 0111 1108 2571 4781 6589 8157 9552 |
| 0143 2207 4006 5422 6390 7704 8880 | 0163 1154 2590 4824 6604 8192 9592 |
| 0288 2352 4040 5481 6772 7723 9218 | 0224 1317 2769 5033 6650 8199 9650 |
| 0346 2354 4047 5597 6802 7779 9270 | 0265 1332 2836 5065 6695 8231 9742 |
| 0424 2358 4059 5598 6860 7782 9294 | 0313 1407 2856 5324 6977 8336 9818 |
| 0630 2673 4289 5651 6913 7851 9548 | 0379 1436 2922 5421 7406 8447 9834 |
| 0659 2898 4324 5736 6958 7934 9561 | 0407 1447 3039 5601 7477 8458 9850 |
| 0709 3484 4329 5942 6974 7952 9953 | 0410 1504 3112 5653 7592 8893 9945 |
| 0845 3486 4450 5956 7085 8179 9959 | 0492 1839 3197 5682 7621 8911 9949 |
| 0977 3602 4857 5957 7089 8250 | 0740 2077 3304 5709 7743 9129 |
| 1210 3694 4946 5985 7388 8354 | 0780 2086 3378 5777 7854 9180 |
| 1244 3762 5074 6015 7515 8412 | 0842 2249 3474 5807 7969 9249 |
| 1269 3901 5092 6244 7556 8575 | 0845 2294 3714 6403 7992 9376 |
| 1894 3917 5158 6270 7582 8598 | 0885 2378 3840 6561 8134 9440 |

| SINGAM KUIL ORANGE FRIDAY<br>DrawDate on:15/03/24 | |
| --- | --- |
| DAY - SINGAM SERIES Dr No:230 | DAY - KUIL SERIES Dr No:230 |
| 1st Prize Rs.100000/- 269371 | 1st Prize Rs.100000/- 664712 |
| 2nd Prize Rs.7000/- 33054 | 2nd Prize Rs.7000/- 97067 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03971 06481 07949 10983 29268 | 07848 21232 34227 36122 38711 |
| 30741 30947 40349 49572 89853 | 48045 71573 81441 87494 88916 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2661 3321 4220 4245 4890 5356 6823 | 0686 1148 1486 2918 3306 3906 5773 |
| 8342 8894 9099 | 8975 9147 9303 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0634 0663 0750 0934 2379 4066 5352 | 0484 1056 1473 2226 3640 3844 6564 |
| 8619 8962 9110 | 6596 7050 7425 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0071 1372 2372 4169 5381 7203 8474 | 0297 1436 4136 5478 6908 7790 9502 |
| 0205 1429 2500 4221 5854 7288 8537 | 0335 1562 4223 5688 6941 7904 9515 |
| 0232 1435 2514 4307 5934 7464 8688 | 0423 1710 4287 5910 6949 8474 9534 |
| 0297 1484 2538 4319 6015 7468 9112 | 0535 1965 4355 6302 7071 8591 9538 |
| 0619 1514 3418 4357 6196 7492 9161 | 0674 2320 4467 6326 7077 8593 9595 |
| 0633 1541 3478 4367 6414 7616 9327 | 0804 2532 4473 6364 7094 8608 9682 |
| 0650 1660 3488 4501 6473 7645 9500 | 0891 2549 4521 6402 7182 8738 9704 |
| 0667 1663 3563 4735 6510 7674 9654 | 0952 2969 4581 6520 7344 8772 9887 |
| 0672 1688 3565 4810 6656 7822 9872 | 1034 3045 4585 6658 7395 8831 9920 |
| 0728 1698 3572 4818 6777 7829 9996 | 1111 3087 4669 6664 7514 8833 9955 |
| 0781 1719 3711 4850 6956 7918 | 1119 3113 4741 6745 7545 8849 |
| 0782 1793 3842 4868 6971 8166 | 1171 3780 4823 6756 7605 9162 |
| 0888 1910 4042 4893 7092 8359 | 1229 3897 4904 6826 7608 9227 |
| 0943 2082 4050 5171 7126 8399 | 1310 4028 4906 6837 7714 9294 |
| 1063 2114 4127 5269 7194 8409 | 1333 4067 5154 6888 7772 9327 |

| THANGAM VAIRAM CHARM FRIDAY<br>DrawDate on:15/03/24 | |
| --- | --- |
| DAY - THANGAM SERIES Dr No:230 | DAY - VAIRAM SERIES Dr No:89 |
| 1st Prize Rs.100000/- 138318 | 1st Prize Rs.50000/- 396566 |
| 2nd Prize Rs.7000/- 63951 | 2nd Prize Rs.7000/- 63411 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10672 11755 32483 37303 54297 | 04259 26199 33607 36725 44914 |
| 54629 65341 71113 81179 98838 | 51425 55210 68928 91325 95816 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1436 2467 3453 3976 4039 5298 5625 | 0753 3068 3506 3773 4740 7228 7470 |
| 7122 7280 8974 | 7739 8325 9965 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0225 0602 0804 2615 3058 3821 4179 | 0435 2134 2321 4554 4637 5078 5324 |
| 5176 5204 6253 | 8198 8890 9397 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0148 1150 2391 4502 6061 7794 9187 | 0043 1969 3586 5019 7107 8285 9612 |
| 0168 1280 2696 4537 6164 7982 9203 | 0264 2168 3760 5156 7236 8588 9622 |
| 0280 1539 2989 4604 6223 8124 9315 | 0690 2205 3761 5256 7285 8673 9628 |
| 0415 1592 3106 4628 6515 8319 9326 | 0735 2495 3832 5362 7308 8826 9665 |
| 0481 1638 3193 4809 6772 8373 9520 | 0743 2636 3897 5446 7523 8834 9751 |
| 0487 1687 3367 4835 6784 8459 9721 | 0886 2837 3923 5904 7531 8839 9791 |
| 0496 1706 3401 4861 6791 8639 9757 | 1020 2880 4078 6012 7555 9013 9799 |
| 0661 1793 3568 4914 6832 8790 9858 | 1060 2883 4194 6104 7610 9187 9840 |
| 0670 2018 3571 5071 7039 8836 9864 | 1207 3101 4256 6244 7733 9271 9910 |
| 0818 2081 3583 5101 7075 8911 9943 | 1298 3122 4261 6329 7746 9366 9972 |
| 0866 2119 3738 5394 7235 8913 | 1449 3154 4438 6377 7778 9396 |
| 0962 2172 4028 5446 7321 8921 | 1640 3242 4683 6567 7933 9487 |
| 0997 2259 4080 5611 7358 8988 | 1670 3267 4782 6933 8046 9488 |
| 1049 2364 4305 5795 7517 9069 | 1743 3459 4933 6987 8248 9497 |
| 1086 2375 4479 5892 7553 9078 | 1942 3562 4975 7059 8278 9547 |

| NALLANERAM MANI CHARM FRIDAY<br>DrawDate on:15/03/24 | |
| --- | --- |
| DAY - NALLANERAM SERIES Dr No:230 | DAY - MANI SERIES Dr No:89 |
| 1st Prize Rs.50000/- 514263 | 1st Prize Rs.50000/- 952785 |
| 2nd Prize Rs.7000/- 00281 | 2nd Prize Rs.7000/- 50668 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14193 14375 39767 43777 55939 | 10125 10723 30136 34054 39028 |
| 63956 69201 77739 81341 84673 | 45561 51291 58470 74445 90548 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0150 0594 1563 1659 2859 3197 3955 | 1194 2381 3988 7196 7546 7637 7997 |
| 5240 8533 8996 | 8246 8391 9157 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0072 3593 3642 4146 4675 4751 5823 | 1673 3303 5888 5906 6479 6715 7506 |
| 7110 7278 9271 | 8929 9762 9907 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0116 2199 3687 5060 6108 7454 8668 | 0088 0983 2122 3672 5910 7430 8722 |
| 0132 2366 3695 5199 6240 7456 8801 | 0110 1015 2194 3799 6009 7452 8801 |
| 0362 2474 3726 5212 6310 7494 8851 | 0193 1058 2350 4021 6541 7490 8811 |
| 0468 2545 3793 5234 6520 7508 8916 | 0234 1238 2602 4080 6583 7508 8846 |
| 0474 2557 3825 5261 6547 7614 9063 | 0291 1311 2775 4250 6596 7531 8856 |
| 0501 2649 3833 5342 6746 7793 9103 | 0326 1366 2782 4345 6726 7700 8895 |
| 0675 2863 3928 5441 6754 7879 9260 | 0460 1402 3047 4384 6924 7925 8991 |
| 1045 2936 3945 5476 6882 7926 9269 | 0603 1429 3087 4407 6961 7926 9235 |
| 1093 3019 3999 5692 7030 8060 9592 | 0666 1469 3142 4877 7046 7932 9310 |
| 1368 3023 4093 5818 7099 8160 9922 | 0704 1630 3182 5305 7190 7936 9824 |
| 1611 3062 4160 5943 7331 8337 | 0735 1828 3348 5308 7222 8227 |
| 1739 3310 4190 5994 7340 8473 | 0736 1852 3392 5544 7234 8288 |
| 1840 3332 4194 6049 7359 8537 | 0789 1885 3411 5591 7266 8372 |
| 1842 3337 4509 6069 7361 8540 | 0850 2114 3555 5679 7275 8409 |
| 1843 3555 4868 6078 7383 8559 | 0862 2117 3624 5899 7323 8712 |

| KUMARAN VISHNU STORM FRIDAY<br>DrawDate on:15/03/24 | |
| --- | --- |
| DAY - KUMARAN SERIES Dr No:230 | DAY - VISHNU SERIES Dr No:230 |
| 1st Prize Rs.50000/- 823864 | 1st Prize Rs.50000/- 738748 |
| 2nd Prize Rs.7000/- 47318 | 2nd Prize Rs.7000/- 62903 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00000 06678 14648 23551 24343 | 02378 02931 04116 07246 12294 |
| 55645 63034 74332 83073 88796 | 22896 42224 55931 58728 93606 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0844 1011 1533 3174 5931 6286 7113 | 1381 1510 1653 3160 3974 4463 4529 |
| 7301 7442 9622 | 5569 7337 7459 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1227 2341 2914 4632 4860 5997 6510 | 2555 4896 4897 4954 5633 7285 8130 |
| 8253 9103 9751 | 8267 9058 9659 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0163 1588 3355 5060 6649 7855 9122 | 0077 1243 2603 3527 5269 7309 8820 |
| 0527 1736 3531 5090 6662 7870 9290 | 0192 1506 2634 3578 5380 7416 8822 |
| 0606 2017 3583 5190 6727 7928 9318 | 0286 1525 2648 3593 5424 7443 8960 |
| 0737 2039 3663 5252 6799 8079 9377 | 0677 1650 2668 3765 6207 7475 9066 |
| 0781 2047 3820 5269 7175 8255 9393 | 0699 1897 2699 3894 6338 7555 9118 |
| 0782 2154 3831 5288 7230 8273 9605 | 0715 1995 3007 4111 6363 7684 9194 |
| 0800 2591 3914 5376 7350 8416 9667 | 0727 2059 3072 4173 6372 7746 9197 |
| 0814 2606 4207 5387 7385 8468 9673 | 0775 2231 3089 4237 6483 7911 9232 |
| 0950 2612 4245 5426 7421 8507 9708 | 0792 2247 3108 4391 6584 8057 9507 |
| 1010 2748 4661 5701 7433 8651 9982 | 0837 2263 3129 4470 6787 8159 9668 |
| 1112 2765 4796 5705 7448 8672 | 0961 2304 3165 4875 7091 8315 |
| 1126 2770 4855 5793 7580 8813 | 1025 2369 3277 5067 7151 8388 |
| 1295 2806 4942 6082 7612 8913 | 1041 2373 3333 5127 7162 8396 |
| 1359 2929 4996 6097 7630 8921 | 1092 2416 3341 5133 7222 8399 |
| 1566 3349 5034 6302 7854 9085 | 1123 2581 3502 5196 7296 8412 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY<br>DrawDate on:15/03/24 | |
| --- | --- |
| SWARNALAXMI SERIES Dr No:230 | DAY - LION SERIES Dr No:89 |
| 1st Prize Rs.50000/- 929509 | 1st Prize Rs.50000/- 728950 |
| 2nd Prize Rs.7000/- 53802 | 2nd Prize Rs.7000/- 96231 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18842 29765 31359 42683 53271 | 17190 17810 28260 39520 41500 |
| 64399 75973 86470 97264 97507 | 52758 63214 74171 85489 96793 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0367 1601 2807 3070 4917 6603 7214 | 1705 1847 2523 2549 3397 5389 5509 |
| 7603 8185 8486 | 6622 8791 9041 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1253 1589 2476 2584 2896 4134 5208 | 1489 1929 3468 3603 3605 3913 4415 |
| 6124 8743 9626 | 4453 4582 9898 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0386 1780 3118 4494 5831 7082 8560 | 0042 1471 2450 3170 4490 6280 8406 |
| 0417 1862 3205 4562 5840 7142 9184 | 0120 1661 2497 3279 4561 6475 8450 |
| 0432 1967 3314 4767 5860 7166 9264 | 0132 1683 2563 3284 4571 6524 8589 |
| 0467 1993 3381 4847 5887 7316 9320 | 0282 1689 2683 3300 4724 6536 8974 |
| 0822 2077 3393 5028 6176 7429 9453 | 0297 1695 2737 3363 4743 6584 9238 |
| 0836 2233 3764 5185 6326 7482 9454 | 0309 1892 2772 3515 4776 6939 9348 |
| 0873 2294 3781 5225 6521 7640 9528 | 0370 1984 2835 3656 4828 7073 9395 |
| 0903 2387 3849 5271 6575 7885 9588 | 0429 2033 2843 3780 4930 7285 9454 |
| 0935 2512 3860 5303 6727 7891 9836 | 0444 2048 2923 3873 4972 7287 9571 |
| 1030 2540 3909 5333 6749 7897 9933 | 0472 2230 3053 3986 5068 7604 9882 |
| 1255 2687 3921 5533 6814 8095 | 0714 2313 3061 4018 5386 8039 |
| 1441 2859 3973 5561 6820 8175 | 0725 2336 3064 4151 5404 8073 |
| 1563 2881 4302 5625 6873 8200 | 0767 2345 3116 4210 6045 8168 |
| 1703 2916 4421 5699 6962 8339 | 1103 2436 3157 4321 6097 8213 |
| 1740 3044 4472 5734 7077 8505 | 1139 2444 3163 4349 6256 8334 |

# ఎపిపిఎస్‌సిలో రూ.150 కోట్ల కుంభకోణం

### ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టిడిపి నేత శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట, మార్చి 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతిపరుల పాలనలో ఏపిపిఎస్‌సి ఉద్యోగాలను సంతలో పశువులను అమ్మినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బాధ్యత వహించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) డిమాండ్‌చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి రాజగోపాల్ మాట్లాడుతూ ఏపిపిఎస్‌సిలో భారీ ఎత్తున రూ.150 కోట్ల కుంభకోణం జరిగిందని విరుచుకుపడ్డారు. గ్రూప్ 1 మెయిన్స్‌లో జగన్మోహనరెడ్డి ప్రభుత్వ అక్రమాలు హైకోర్టులో బహిర్గతమయ్యాయన్నారు. ఒక్కొక్క డిప్యూటి కలెక్టర్ పోస్ట్ రూ.2.50 కోట్లు, ఒక్కో డిఎస్‌పి పోస్ట్ రూ.1.50 కోట్ల వంతున అమ్ముకున్నారని ఆరోపించారు. ఉద్యోగాలకు రేటుకట్టి జగన్‌రెడ్డి అండ్ కో బృందం అవినీతికి తెగబడ్డారని ధ్వజమెత్తారు. ఏపిపిఎస్‌సి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో ప్రభుత్వ పెద్దల వైఫల్యాలు, కుట్రలకు నిరుద్యోగ యువత బలయ్యారని విచారం వ్యక్తంచేశారు. డిజిటల్ మూల్యాంకనం, మాన్యువల్ మూల్యాంకనం అంటూ మోసపూరిత చర్యలతో రాజకీయ మూల్యాంకనలకు పాల్పడ్డారన్నారు. తమ వారిని పోస్టింగ్స్‌లో కూర్చోబెట్టుకునేందుకు గ్రూప్ 1 పోస్టులను అమ్ముకుని అర్హులైన వారికి అన్యాయం చేశారన్నారు. ఏపిపిఎస్‌సిని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చి అక్రమాలకు తెగబడ్డారన్నారు. హైకోర్టును సైతం మూల్యాంకనం విషయంలో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయటం విస్మయం కలిగిస్తుందన్నారు. అక్రమాల వెనుక ఉన్న సర్వీస్ కమిషన్ పెద్దల పాత్రను నిగ్గుతేల్లాని, సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్‌చేశారు. ఏపిపిఎస్‌సి ఛైర్మన్‌గా ఉన్న గౌతమ్ సవాంగ్, సంస్థకార్యదర్శిగా పనిచేసిన మరో ఐపిఎస్ అధికారి సీతారామాంజనేయులపై కేసు నమోదుచేసి తక్షణమే సస్పెండ్ చేసి విచారణ జరుపాలన్నారు. సిబిఐ విచారణ జరిపితే అధికారులతోపాటు ఈ అవినీతిలో భాగస్వాములైన రాజకీయ పెద్దల బండారం కూడా బయటకు వస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్ లేక, ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు రాక తీవ్ర నిరాశలోవున్న యువత ఈ అక్రమాలతో పూర్తిగా నిస్పృహలోకి వెళ్ళే ప్రమాదం ఉందన్నారు. లక్షల మంది విద్యార్థులు ఏండ్ల తరబడి పడిన కష్టాన్ని వారి ఆశలను జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ఇర్రి నరసింహారావు, పెంటేల పూర్ణచంద్రరావు, సెట్యా, దుర్గా, గాలం శ్రీను, చిలుకూరి కార్తీక్, బసవయ్య, లోకల్ సాయి, తాళ్ళూరి వెంకటేష్, ప్రొద్దుటూరి నిహార్, శివ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-225, మరో నలుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి15:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 225 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,32,321కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,97,726మంది కోలుకోగా 1078మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,517కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా,80,27,241మంది వరకు కోలుకున్నారు.1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది.అందులో 68,45,461మంది కోలుకున్నారు.72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది.అందులో 40,55,493మంది కోలుకున్నారు.40,398మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,584కి చేరింది.అందులో 35,73,488మంది కోలుకున్నారు. 38,086మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,709మందికి కరోనా సోకింది.21,21,923మంది కోలుకున్నారు.23,722మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,27,493కి చేరింది.అందులో 21,05,898మంది కోలుకున్నారు. 21,558మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 20,41,816మందికి కరోనా సోకగా, అందులో 20,14,987మంది డిశ్చార్ అయ్యారు. 26,677 మంది మరణించారు.

## వారం - వర్జ్యం

**తేది: 16-03-2024,శనివారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
సప్తమి రా 9:39 , రోహిణి సా 4:05
వ,ఉ 08:06 -9:41, 2) రా 9:50-11:29,
దు:ఉ 06:24 - 08:00,
శుభసమయం ఉ.7:35-8:00,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు.

## వార్తాఫలం

**మేషం:**గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.వస్త్ర వ్యాపారం బాగుంటాయి.

**వృషభ:**కోర్టు వ్యవహారాలు అనుకూలంగామారుతాయి.ప్రయోగలు విజయవంతం అవుతాయి.

**మిథునం:**పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం:** దూరప్రాంతాల నుంచి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.వస్తు లాభం.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికిఅనుకూలంగా ఉంది. కొత్త పెట్టుబడులు లాభిస్తాయి.

**కన్య:** ముఖ్యమైన పనులలో ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తగ్గుతాయి. వస్త్ర లాభం.

**తుల :** నూతన ప్రయత్నాలలో తొందరపాటు వద్దు. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**వృశ్చికం:**భూవివాదాలు పరిష్కరించుకుంటారు. క్రయవిక్రయాలలో లాభాలు.

**ధనుస్సు:** బాధ్యతలు సమర్థవంతంగా నెరవేరుస్తారు.కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం :**.కొత్త గృహం,ఉద్యోగానికి అనుకూలమైన కాలం.ప్రయాణాలలో అసౌకర్యం.

**కుంభం:**కొత్త మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు. సూటిగా నడుచుకుంటారు.

**మీనం :**సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు, పరిపరిష్కారమై లబ్ధి పొందుతారు. కార్య జయం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఆందోళన చేస్తున్న నాయకులను అరెస్టు చేసి, పోలీసు వాహనాల్లో తరలిస్తున్న చిత్రం

# ఎపిపిఎస్సీ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తం

## - అడ్డుకున్న పోలీసులు - టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత, విద్యార్థి సంఘ నేతల అరెస్టు - కృష్ణలంక పోలీసు స్టేషన్‌కు తరలింపు

**అమరావతి, మార్చి15, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిపిఎస్సీ గ్రూప్-1 ఉద్యోగాల అవకతవకల్లో రూ.150 కోట్ల కుంభకోణాన్ని బయటపెట్టాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి ప్రణవ్ గోపాల్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబు ఆధ్వరనయంలో నిరుద్యోగ, విద్యార్థి సంఘాలు విజయవాలోని ఎపిపిఎస్సీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం ముట్టడిని అడ్డుకున్న పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి విజయవాడ కృష్ణలంక పోలీసుస్టేషన్‌కు తరలించారు.. వైపిపి ప్రభుత్వం నిరుద్యోగులపాలిట శాపంలా మారిందని, జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు..పోలీసులు టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత నాయకుల మధ్య వాగ్వాదం, ఒకింత ఉద్రిక్తత చోటుచేసుకుంది.. ఎంవి ప్రణవ్ గోపాల్, శ్రీరాం చినబాబు టిడిపి శ్రేణులతో పోలీసులు ఒకింత దురుసుగా ప్రవర్తించారు. పైగా పోలీసులు వారిపై దాడిచేశారని ఖండించారు..ఈ తరుణంల పలువురు గాయపడ్డారు.

# టిడిపిలో చేరిన యర్రగొండపాలెం వైఎస్సార్సీ నేతలు

## - సాదరంగా ఆహ్వానించిన లోకేష్



శుక్రవారం లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన యర్రగొండపాలెం వైసిపి నేతలు

**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం జిల్లా యర్ర గొండపాలెం నియో జకవర్గానికి చెందిన పలువురు వైసిపి నేతలు టిడిపిలో చేశారు. శుక్రవారం ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో వైసిపికిచెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు పార్టీలో చేరారు. వీరికి పసుపుకండువాలు కప్పి లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. రాష్ట్ర పునర్ని ర్మాణం కోసం చంద్రబాబు నాయ కత్వంపై నమ్మకం ఉంచి, పార్టీలో చేరేవారందరికీ పార్టీ తలుపులు తెరిచే ఉంటాయని లోకేష్ తెలిపారు.. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎరిక్షన్ బాబును మంచి మెజారిటీతో గెలిపించి తమ వద్దకు తీసుకురావాలని, నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. పార్టీలో చేరిన వారిలో పుల్లలచెరువు మండల పార్టీ కన్వీనర్ బోగులు వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు చిన్నపురెడ్డి రమణారెడ్డి,ఆవుల వెంకటరెడ్డి, మాజీసర్పంచ్ మాగులూరి సామేలు, ఎఎంసి మాజీ డైరెక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బోళ్ల పోలిరరెడ్డి తదితరులు ఉన్నారు.

# మాజీ మంత్రి గుమ్మనూరు పట్ల తీవ్ర అసంతృప్తి

## నియోజకవర్గంలో ఏకమవుతున్న టిడిపి ఆశావహులు

**గుత్తి, మార్చి 15 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం పట్ల పత్రికల్లో ప్రచురించడానికి వీలుకాని భాషాజాల ప్రయోగంపై తీవ్ర విమర్శలు గుప్పించిన, వైకాపా మాజీ మంత్రి, ప్రస్తుతం టిడిపిలో చేరిన గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గం సీటు ఆశించడం పట్ల పార్టీ వర్గాల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి పెల్లుబుకుతోంది. బెంజ్ మంత్రి, పేకాట మంత్రి, ఒక కంపెనీకి కేటాయించిన 200 ఎకరాలు తన కుటుంబీకుల పేరుపై కబ్జా చేసిన మంత్రి అంటూ గతంలో రాష్ట్రస్థాయిలో టిడిపి నేతలు విమర్శించారు. ఈ మేరకు ఆయన వ్యవహారశైలి పట్ల తగు చర్యలు తీసుకుంటామని ఆయన పేరును రెడ్‌బుక్‌లో నోట్ చేసుకున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో జయరాంకు ఈ రీతిన ప్రాధాన్యత కల్పిస్తారని తేదేపా వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైపు ఐవిఆర్ సర్వే చేపట్టడంతో పాటు ప్రసార మాధ్యమాల్లో జయరాం తాను తెలుగుదేశం అభ్యర్థిగా ప్రకటించుకోవడంతో పార్టీ వర్గాల్లో మింగుడుపడడంలేదు. 2019 నుండి ప్రతిపక్షంలో వుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నియోజకవర్గం ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్, పిజెఆర్ ట్రస్ట్ చైర్మన్ పెరుమాళ్ల జీవానందరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్, పార్టీ డాక్టర్ సెల్ విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందుతో పాటు పలువురు తటస్తులు అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

RC నం.100/2024/Zi తేది:12.03.2024

ఐటమ్: విశాఖపట్నంలోని ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్‌నకు వెటర్నరీ మందులు మరియు పరికరాలు (వ్యాక్సిన్, క్రిమిసంహారక, ప్రొఫీలాక్టిక్, నులి పురుగుల నివారణ వగైరా) సేకరణ. బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 18.03.2024, ఉ.10.00గం. తదుపరి వివరాలకు దర్శించండి: https://tender.apeprocurement.gov.in. ఫోన్.నం.9866071126.

సం/-.క్యురేటర్, ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్, విశాఖపట్నం.

DIPR.No.13492/CL/Advt/1/1/2022-23 తేది:15.03.2024

# దక్షిణ కైలాసంలో వేద సభ

**శ్రీకాళహస్తి, మార్చి 15 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో శుక్రవారం భారీ ఎత్తున వేదసభను ఏర్పాటు చేశారు. ధూర్జటి కళాప్రాంగణంలో ఈ సభను నిర్వహించారు. ఆంధ్ర,తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి ప్రత్యేంగా వేదపండితుల్ని రపించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ వేద సభలను ఏర్పాటు చేసి నిర్వహించారు. ఆల యానికి చెందిన వేద పండితులు అలయ పారో హితులు అర్థగిరి సార ధ్యంలో ఈ వేదసభకు సంబంధించి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మె న్ అంజూరు తారక శ్రీని వాసులు, ఇఓ నాగేశ్వం రావులు అనుమతిం చారు. మహా శివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని శివప్రసాద్ శర్మ ఇఓతో చర్చించారు. మహాశివరాత్రి తరువాత ఏర్పాటు చేయటం ఇదే మొదటి సారి.ఇఓగా నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎన్నో సంస్కరణలు, ఎన్నో ధార్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ధూర్జటి కళాప్రాంగణంలో వేద పండితులు వేదాల్ని పఠిస్తుండగా సభలో పాల్గొన్న వారు తన్మయత్వంతో ఆలకించారు. కొత్త ధర్మకర్తల మండలి, కొత్త ఇఓ పర్య వేక్షణలో విజయవంతంగా జరిగిన మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలు ముగింపు సందర్భంగా 'వేద సభను' ఏర్పాటు చేయటం పట్ల పలువురు అభినందించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంచే నిర్వహింపబడుతున్న వేద సభలో పాల్గొన్న మూడు రాష్ట్రాల వేదపండితులు

**విశ్వశాంతికే వేదసభ:శివప్రసాద్ శర్మ :** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని ఇఓకు సూచించిన ఆలయ వేదపండితులు హెచ్‌వి శివప్రసాద్‌శర్మ వేదసభకు సంబంధించి వివరిస్తూ ఇది లోకకళ్యాణార్థం,లోక విశ్వశాంతి కోసం ఏర్పాటు చేసినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో రాహుకేతుదోష నివారణ పూజలు విశేషంగా జరుగుతున్నాయి. కాబట్టి ఇలాంటి సభలతో ఉపశమనం ఉంటుందన్నారు. దేశం, రాష్ట్రం, జిల్లా, మన ఊరు సుభిక్షంగా ఉండాలనే మహోన్నత లక్ష్యంతో ఆలయం తరఫున ఏర్పాటు చేశామన్నారు. 13 రోజుల పాటు ఈ దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభ వంగా నిర్వహించారు. మంగళ వారం ఆలయంలో ఉత్సవర్లకు శాంతి హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద సభను ఏర్పాటు చేయటం అదృష్టమన్నారు. ఋగ్వేదం, శుక్ల యజుర్వేదం, కృష్ణ యజుర్వే దం సామవేదం, అధర్వణ వేదం, వేద స్వస్తి, ఆశీర్వాదం నిర్వ హించారు. ఈ వేద సభకు శివప్రసాద్‌శర్మ, హేమంత్‌కుమార్, సంఘమేశ్వరశాస్త్రి, దేవస్థానం వేద పండి తులు, శ్రీశైలం, విజయవాడ, అన్నవరం,సింహచలం, అన్న వరం, కాణిపాకం వచ్చిన నుంచి 60 మంది వేదపండితుల్ని రప్పించినట్లు వివ రించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ నాగేశ్వర రావు దంపతులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

# సీమలో తిరిగే గుల్బర్గా-బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు చార్జీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 15 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా, కర్ణాటకలోని గుల్బర్గా-బెంగుళూరు-గుల్బర్గాల మధ్య రైల్వే శాఖ తాజాగా ప్రవేశ పెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించిన చార్జీల వివరాలు ఇలా ఉన్నాయి.

**బెంగుళూరు నుంచి :** ధర్మవరంకు చైర్ కార్ చార్జీ ధర రూ.465లు, క ఆగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.685లు, అనంతపురంకు చైర్ కార్ చార్జీధర రూ.521లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1.092లు, గుంతకల్లు చైర్‌కార్ చార్జీ ధర రూ.637లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌చార్జీ ధర రూ.1,327లు, మంత్రాలయం రోడ్‌కు చైర్‌కార్ చార్జీ ధర రూ.748లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,559లు, రాయచూరుకు చైర్‌కార్ చార్జీ ధర రూ.787లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.1,652లు, యాద్గిర్‌కు చైర్ కార్ చార్జీ ధర రూ.893లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,854లు, గుల్బర్గాకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,009లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీధర రూ.2110లు (వీటికి అదనంగా రిజర్వేషన్, సూపర్ ఫాస్ట్, జిఎస్‌టి, కెటరింగ్ చార్జీలు అదనం)గుల్బర్గా- బెంగుళూరు-గుల్బర్గాల మధ్యలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నిలిచే స్టేషన్‌లకు కేటరింగ్ సరీ ్వసులతో కలిపి నిర్ణయించిన చార్జీల వివరాలు సైతం ఇలా ఉన్నాయి.

**గుంతకల్లు రైల్వే డి విజన్ పరిధిలోని రాయచూరు నుంచి :** మంత్రాలయం రో డ్‌కు చైర్ కార్ చార్జీ ధర రూ.380లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.705లు, గుంతకల్లు చైర్‌కార్ చార్జీ ధర రూ.605లు, కాగా ఎగ్జికూ ఊయటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,085లు, అనంతపురం చైర్‌కార్ చార్జీ ధర రూ.720లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,315లు, యలహంకకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,270లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,270లు, బెంగుళూరుకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,300లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,270లు, గుల్బర్గాకు చైర్‌కార్ చార్జీధర రూ.725లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,235లు.

**మంత్రాలయం రోడ్ నుంచి :** గుంతకల్లుకు చైర్‌కార్ చార్జిధర రూ.550లు ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.980లు, అనంతపురంకు చైర్‌కార్‌చార్జీ ధర రూ.665లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.1,215లు, యలహంకకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,205లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,095లు, బెంగుళూరుకు చైర్‌కార్ చార్జి ధర రూ.1,230లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,160లు, గుల్బర్గాకు చైర్‌కార్‌చార్జి ధర రూ.780లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.1,335లు, గుంతకల్లు నుంచి అనంతపురంకు చైర్‌కార్ చార్జి ధర రూ.545లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.545లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.965లు.

# రాష్ట్ర వైద్య విధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 15,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ వైద్యవిధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ కె.బాబ్జి అన్నారు.ఆచార్య నాగారు జ్జన విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో "ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటిస్ ఇన్ హెల్త్ కేర్ మెనేజ్‌మెంట్" అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది.ఈ సదస్సుకు డైరెక్టర్,విభాగాధిపతి డాక్టర్ భట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న డాక్టర్ బాబ్జి సంక్రమణ వ్యాధును వైద్యరంగం సమర్థవంతంగా ఎదుర్కొంటూనే అసంక్రమణ వ్యాధుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఆస్పత్రి నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆరు మెడికల్ కాలేజీలను నూతనంగా అందుబాటులోనికి తీసుకురానుందని పేర్కొన్నారు.ఏఎన్‌యు విసి ఆచార్య పి.రాజశేఖర్ మాటా ్లడుతూ హెల్త్‌కేర్ వ్యాపారం రానున్న కాలంలో బహుముఖంగా విస్తరించి ఉందని పేర్కొన్నారు.వైద్యం,ఔషధాలు ఆస్పత్రుల ప్రమేయం అవసరం లేని ఒక వ్యక్తి కూడా ఈ భూమిపై లేరని వివరించారు.ఆరోగ్య విఫణిలో ఉన ్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్‌లు సిద్ధంగా ఉండాలని సూచించారు.

అలాగే కృత్రిమ మేధస్సు శరవేగంగా విస్తృతి చెందుతుందని అది వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులతోపాటు అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న శ్రీవేంకటేశ్వర హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వాడుకోని రంగమే నేడు లేదని పారిశ్రామిక వ్యాపార రంగాలు సాంకేతిక పరిజ్ఞానంతో పెనవేసుకున్నాయని పేర్కొన్నారు. గత కొద్దికాలంలో సిమ్స్‌లో జరిగిన కిడ్ని,కాలేయ,గుండె పరికరాల మార్పిడి ఆపరేషన్ అని పేర్కొనా ్నరు.

# టిడిపిలో పెత్తందారులదే పై చేయి

## - మాజీ మంత్రి, టిడిపి నేత పీతల సుజాత

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీలో పెత్తందారులదే పై చేయిగా ఉందని మాజీ మంత్రి పీతల సుజాత తీవ్ర ఆరోపణ చేసారు. ఇంత కాలం పార్టీని నమ్ముకున్నందుకు చంద్రబాబు ప్రతిఫలంగా తీరని రీతిలో అవమానపరిచారన్నారు. ఆ మేరకు పీతల సుజాత మీడియాకు వీడియోను విడుదల చేసారు. డబ్బులేదనే సాకుతో సీట్లు ఇవ్వరా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల వారికి, ఎన్ఆర్ ఐలకు సీట్లు ఇస్తున్నారన్నారు. చంద్రబాబును కలవ డానికి కుడా అవకాశం ఇవ్వడం లేదంటూ మండిపడ్డారు. టీడీపీలోని కొందరు పెత్తందార్లు దళితులను అవమానిస్తున్నారన్నారు. టీడీపీలో పరిణామాలు తనను తీవ్రంగా కలిచివేసాయని ఆవేదన వ్యక్తం చేసారు. తాను 20 ఏళ్ళగా టీడీపీలో సీటు ఇవ్వలేదన్నారు. పశ్చిమ గోదావరిలో ఒక్క మాల వ్యక్తికి సీటు ఇవ్వక పోవడం అన్యాయమన్నారు. మా కుటుంబం 1982 నుండి టీడీపీలోనే ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము పనిచేస్తే సీట్లేమో ఎన్ఆర్ఐలకు ఇస్తున్నారు.

# తిరుమల సమాచారం

## వేసవిలో గోవిందుని ఆలయంపై పొగమంచు



**తిరుమల,మార్చి 15ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగా శీతాకాలంలో తిరుమలకొండపై చలి వాతావరణంలో పొంగమంచు కమ్మేయడం కనిపిస్తుంది. భారీ వర్షాలు కురిసిన రోజుల్లో ఈ పొగమంచు కొండంతా వ్యాపిస్తుంది. అయితే అందుకు భిన్నంగా వేసవికాలంలో ...మండుతున్న ఎండలతో అల్లాడిపోతున్న భక్తులకు శుక్రవారం ఉదయం 6గంటల సమయంలో తిరుమల ఆలయంపై, పరిసరాల్లో పొగమంచు కమ్మేసింది. ఈ కమనీయ దృశ్యాన్ని భక్తులు తమతమ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించారు.

# అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం!

## - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,మార్చి 15ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కేంద్ర వ్యవసాయమంత్రి కైలాస్‌చౌదరి, తెలంగాణా మాజీ ఎమ్మెల్యే రఘునందనరావు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చక్రవర్తి, బిగ్‌బాస్ అశ్వినిశ్రీ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనంచేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

NOTICE INVITING TENDER (NIT) - REQUEST FOR PROPOSAL (RFP)

GVMC desires to invite RFP for "Proposal for Selection of Agency to setup a Project Management Unit (PMU) for AMRUT 2.0 and other projects of water supply and waste water sectors of GVMC". The details can be downloaded from website of www.tender.apeprocurement.gov.in.

1. Tender Notice No:49/2023-24/CE(GVMC)/SE(P-II,WSM)/EE(PD-I&IV)/Dt:15-03-2024
2. Download starting date: 16/03/2024@5:00 PM
3. Download ending date: 12/04/2024 @ 3:00 PM
4. Last date of submission of bids:12/04/2024@ 4:00 PM

For more details contact: E-mail:eepd3gvmc2014@gmail.com, Mobile No. 9848308824.

Sd/- Commissioner, GVMC



వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

-వివేకానందుడు

# పార్టీలకు చెంపపెట్టు!

ఏ దేశంలో అయినా సరే రాజకీయ పార్టీలు అందులోనూ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు సమాజంలోని వివిధ ప్రముఖులు, సంస్థలు, పారిశ్రామిక సంస్థలనుంచి విరాళాలు అందుతుంటాయన్నది జగమెరిగిన సత్యం. అయితే ఎవరికి ఎంతమొత్తం విరాళాలు అందించారన్నది ఇప్పటి వరకూ గోప్యంగానే సాగింది. ఎన్నికల సంఘానికి ఈ పార్టీలు అందించే అఫిడవిట్లలో కూడా కేవలం ఆడిట్ రిపోర్టులు మాత్రమే ఉంటాయి. అందువల్ల ఏ రాజకీయ పార్టీకి ఎంతమేర విరాళాలు ఏరూపంలో అందుతున్నాయి? ఎలాంటి వ్యక్తులనుంచి అందుతున్నాయి? పారిశ్రామికవేత్తలు ఉన్నారా? కార్పొరేట్ దిగ్గజాలనుంచి ఎంతమేర ఏ రాజకీయ పార్టీకి అందుతున్నది అన్న వివరాలు ఇప్పటివరకూ అత్యంత గోప్యంగానే సాగాయి. సుప్రీం కోర్టు జారీచేసిన ఉత్తర్వులతో ఇప్పుడు ఎలక్టోరల్ బాండ్ల వ్యవస్థలో కొంతమేర పారదర్శకత వచ్చిందని అంగీకరించాలి. అసలు ఈ వ్యవస్థనే రద్దుచేయాలని అందువల్ల ఎన్నికల బాండ్ల వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని పరస్పర స్వార్థప్రయోజనాలకోసం ఈ విరాళాలు అందుతాయని, వీటిని రాజకీయ పార్టీలకు ఇవ్వడంద్వారా ఆ సంస్థలు, వ్యక్తులు అనుచిత లబ్ధిపొందడానికేనని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ వంటి సమాజాభ్యుదయ సంస్థలు, వ్యక్తులు దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంతోనే ఈమొత్తం వ్యవహారం ఇప్పుడు బాహ్యప్రపంచానికి తెలిసింది. ఎన్నికల బాండ్లజారీ వ్యవస్థ అమలుకు వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకూ 11,671 కోట్లు విరాళాలుగా రాజకీయ పార్టీలు అందుకున్నాయి. ఒక లాటరీ కింగ్ ఒక్కడే 1358 కోట్ల మేర బాండ్లుకొనుగోలు చేసారంటే ఈ వ్యవస్థ ఎంతగా వేళ్లూనుకుపోయిందో అర్థంచేసుకోవచ్చు. తెలుగురాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థగా వెలుగొందుతున్న దిగ్గజం కూడా 966 కోట్లరూపాయలమేర బాండ్లు కొనుగోలు చేసింది. జాతీయ పార్టీలతోపాటు ప్రాంతీయ పార్టీలకు సైతం ఈనిధులు అందుతున్నాయి. ఎందుకోసం అంటే అనుచిత లబ్ధికోసమేనని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించిన పారిశ్రామిక దిగ్గజాలు సైతం ఈ బాండ్లను కొనుగోలుచేసాయి. ఒక్క బిజెపికే ఈ మొత్తంలో 6061 కోట్లు అందడటం, ఆ తర్వాత టిఎంసికి 1610 కోట్లు, కాంగ్రెస్ పార్టీకి 1422 కోట్లు మొత్తంగా అందాయంటే ఏస్థాయిలో రాజకీయ పార్టీల విరాళాలకు డిమాండ్‌పెరిగిందో అర్థం అవుతుంది. ఇక ప్రాంతీయపార్టీలుగా బిజెడికి 776 కోట్లు, డిఎంకె 639కోట్లు, శివసేనకు 158 కోట్లు తెలంగాణ లోని బిఆర్ఎస్‌కు 1215 కోట్లు, వైఎస్ఆర్‌సికి 337 కోట్లు, టిడిపి 219 కోట్లు, ఇటీవలి కాలంలోప్రజల్లోకి చొచ్చుకునిపోతున్న జనసేనకు 21కోట్లవరకూ వచ్చాయంటే ఈపార్టీలకు ఉన్న పలుకుబడి అవగతం అవుతున్నది. ఇప్పటివరకూ పారదర్శకత లేని ఈ వ్యవస్థకు సుప్రీం హుకుంతో ఒక్కసారిగా వ్యవస్థ ఉలిక్కిపడింది. సుదీర్ఘ కాలంపాటు విచారణసాగిన ఈకేసులో అసలు ఈ బాండ్ల వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని చెల్లనేరదని అంతేకాకుండా తీసుకున్న విరాళాల వివరాలను ప్రజలకు తెలుసుకునే హక్కుసైతం ఉందని సుప్రీంచేసిన వ్యాఖ్యలు దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత శక్తివంతం చేసినట్లుగా ఉన్నాయి. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఏర్పడిన రాజకీయ పార్టీల్లో అత్యధికంగా కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలు, సోషలిస్టు పార్టీలు మాత్రమే ఉన్నాయి. వాటికి విరాళాలు సేకరించడం అనేది ఒక సిద్ధాంతంగా ఉండేదికాదు. రాను రాను వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్న రాజకీయ పార్టీలకు నిధులు, విరాళాలు కూడాఅత్యధికంగా అందుతున్నాయి. తద్వారా అధికారంలోకి వచ్చిన తర్వాత తమపై ఎలాంటి కేసులు, విచారణలు, దర్యాప్తులు ఉండకుండా జాగ్రత్తపడేందుకు కొంత అయితే, ప్రభుత్వపరంగా తమకు అందే సదుపాయాలన్నింటిలోను ఎలాంటి అడ్డంకులు లేకుండా నిరాఘాటంగా కొనసాగించుకునేందుకు మరికొందరు ఈ విరాళాలను ఇస్తున్నారు. విరాళాల రూపంలో ఇస్తున్న ఈవ్యవస్థను మరింత గోప్యంగా ఉంచేందుకుగాను ఎన్డీయేలోనే బీజం పడింది. అప్పటి కేంద్ర ఆర్థికమంత్రిగా ఉన్న అరుణ్‌జైట్లీ ఆధ్వర్యంలో రూపకల్పన చేసిన ఎలక్టోరల్ బాండ్లు పారిశ్రామికవేత్తలు, ప్రముఖుల పేర్లను రహస్యంగా ఉంచేందుకు దోహదపడింది. సమాచార హక్కుచట్టం కింద దరఖాస్తు చేసినా కూడా సమాధానాలు వచ్చేవిధంగా లేని ఈ బాండ్ల వ్యవస్థ ఇకపై చెల్లనేరదన్న తీర్పు రాజకీయ పార్టీలకు ఒకవిధంగా షాక్ వంటిదే. 2017లో ప్రారంభించిన ఈవ్యవస్థకు ప్రభుత్వ రంగంలో ఉన్న ఒక్కభారతీయ స్టేట్ బ్యాంకునే అధీకృత ఏజెన్సీగా ప్రభుత్వం నియమించింది. సార్వత్రికఎన్నికలకు సిద్ధంఅవుతున్న తరుణంలో సుప్రీంతీర్పుతో బాహ్యప్రపంచానికి ఈ బాండ్ల వ్యవస్థగురించి తెలిసింది. ఎన్నికలప్పుడు ప్రచారానికి చేసేవ్యయాలు, నిర్వహణ, పార్టీ సమావేశాల వ్యయాలు వంటివాటికి వీటికి ఖర్చుచేస్తామని చెపుతున్న పార్టీలు సొంతభవనాలు కూడా అత్యాధునిక వ్యవస్థలతో నిర్మించుకుంటున్నాయి. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే ఎక్కువమొత్తం విరాళాలు అందుతుంటాయి. అందులోనూ ఎన్డీయే కూటమిలో బిజెపికి గతంలో ఎన్నడూలేనంతగా విరాళాలు అందాయంటే వాటిలో పారిశ్రామికవేత్త ప్రయోజనాలే అత్యధికంగా ఉన్నాయన్నది తెలిసిందే. నిన్నమొన్నటివరకూ మీనమేషాలు లెక్కించిన ఎన్నికల సంఘం ఎట్టకేలకు తన వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో ఈ మొత్తం బయటపడింది. మొత్తం మీద ఏళ్లతరబడి గోప్యంగా కొనసాగుతున్న ఈ వ్యవస్థకు సుప్రీంకోర్టు తన తీర్పుతో చెక్‌పెట్టినట్లయింది.

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.




గురునానక్

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



దావిన్సి

## ప్రజావాక్కు



### ఉపాధ్యాయుల అక్రమ బదలీలు ఆపాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు అక్రమంగా సిఫార్సు బదలీలు చేపడుతోంది. ఉపాధ్యాయసంఘాలు, ఉపాధ్యాయులు పోరాడి సాధించుకున్న కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ అక్రమంగా ఉపాధ్యాయ బదలీలకు ప్రభుత్వం పాల్పడుతోంది. ఈ విద్యాసంవత్సరం రేషనలైజేషన్ ఫలితంగా ఉపాధ్యాయులు తమ పోస్టులు కోల్పోయారు. దాని ఫలితంగా పని సర్దుబాటు పేరుతో సూదర ప్రాంతాలకు ప్రభుత్వం ఉపాధ్యాయులను బలవంతంగా పంపించింది. పోస్టులు కోల్పోయి పనిసర్దుబాటుతో ఉన్నఉపాధ్యాయులు తమకు అనుకూలంగా ఉన్న స్కూళ్లబదలీ అవుతామా దూరంగా ఉండే స్కూళ్లకు బదలీ అవుతామా అనే ఆందోళనలో ఉన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం తమకు కావలసిన వారికి అక్రమ బదలీలు చేస్తూ కౌన్సిలింగ్ విధానానికి విఘాతం కలిగిస్తుంది. అవి కూడా పట్టణ ప్రాంతాలలో అధిక ఇంటి అద్దె అలవెన్సు లభించే ప్రాంతాలకు ఈ బదలీలను చేస్తున్నది. ఈ బదలీ సిఫార్సు ఆపాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

రోజురోజుకు వాతావరణంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటానికిఎక్కడికక్కడ పెచ్చరిల్లుతున్న ప్లాస్టిక్‌వ్యర్థాలే కారణం. ప్లాస్టిక్ వ్యర్థాల మీద ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సమరాన్ని ప్రకటించాలి. ప్లాస్టిక్ కవర్లు, పెట్టెలు, ప్యాకింగ్ వంటి వాటిని నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలి. పనికిరాని ప్లాస్టిక్‌వస్తువుల పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహనపెంచడానికి అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### వికలాంగులకు ఇందిరమ్మ ఇళ్లు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వికలాంగులకు ప్రతి వంద నియమాకాల్లోఐదుశాతం రిజర్వేషన్‌సౌకర్యం కల్పించాలి. మహిళలపేరఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వికలాంగుల భార్యల పేరును వికలాంగుల కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించాలి. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గంలో 3500ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి వికలాంగుడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.

-రాపాక రవీందర్, జనగామ

### నిధులు కేటాయించాలి

తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేకవిశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీల్లో ఇంచార్జి విసిలతో, కాంట్రాక్టు అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్రప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థి లోకం కోరుతోంది. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం, రిసెర్చ్‌గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారిపట్టాయి. అభివృద్ధి, నాణ్యతలేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగ్‌లో పడిపోతున్నాయి. ఫలితంగా క్యాంపస్ రిక్రూట్మెంట్‌లో కూడా మన ఉన్నత విద్యాసంస్థలు క్రమంగావెనుకబడిపోతుండడం దురదృష్టకరం. పేదవర్గాల విద్యార్థులను పరిశోధనలు చేయడానికి ప్రోత్సహించాలి. నేషనల్ ఫెలోషిప్స్ రానివిద్యార్థులకు నెలకు రూ.25వేల పీజీ విద్యార్థులకు నెలకు ఐదు వేలు ఫెలోషిప్ ఇవ్వాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### నీటి కొరతను అధిగమించాలి

ఎండాకాలం మొదలై అప్పుడే నీటి సమస్యలు మొదలయ్యాయి. పంటలు ఎండిపోతున్నాయి. తెలంగాణకు అపారమైన సంపద అయిన 46531 చెరువులు కాకతీయుల జల సంకల్పంతో మొదలైన ఈబృహత్తర వారసత్వాన్ని మోస్తూ ప్రారంభించిన చెరువుల పూడికతీత ద్వారా దాదాపు30వేల చెరువులు పూర్తి అయినవి. కాబట్టి వాటిని నింపండి. తెలంగాణకు ఉండే ప్రత్యేకతచెరువులు కూడా20నుండి 25టిఎంసిల సామర్థ్యంతో ఉండేవి. కాబట్టి వాటిని నింపితే వేల ఎకరాల సాగు సాధ్యం అవుతుంది. ముఖ్యంగా ఇవ్వాల దక్షిణ తెలంగాణ ఎండిపోయే పరిస్థితి ఉన్నది. నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

### అతిక్రమిస్తున్న రూల్స్

ట్రాఫిక్‌రూల్స్ బహు బాగుగా ప్రకటించారు. అందరూ చదువుకుంటేనే ఉన్నారు. మరి చాలా మంది ఎందుకు పాటించడం లేదు అంటే అది మళ్లీ సరిగ్గా పోలీసు శాఖ వారు దాన్ని కచ్చితంగా అమలు పరచలేకపోతున్నారు. ప్రతిచోట అనవసర యూటర్న్‌లు పెట్టేసిచేతులు దులుపేసుకుంటున్నారు. మాల్స్ దగ్గర పార్కింగ్ వరెస్ట్‌గా తయారైంది. ఈ అవకతవలకపై దృష్టిపెట్టి అప్పుడు ట్రాఫిక్ కంట్రోల్ చేస్తే మంచిది.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఎన్నాళ్లీ కంచి గరుడ సేవ?

**పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండా మోస్తూ పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏ కోణంలో చూసినా ధర్మంకాదు. కనీసం మార్కెట్ కమిటీలు, అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు, కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవుల ఎంపికల్లోనూ ఏళ్లతరబడి సేవలు అందిస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారసులనో అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీ పరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియంది కాదు. కార్యకర్తలులేని పార్టీ పునాదులు లేని భవనంలాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరగుకాక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతాం' అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి. ధర్నాలంటారు, రాస్తారోకోలు అంటారు. పార్టీ జిల్లా స్థాయి సమావేశాలంటారు, కార్యకర్తల మీటింగ్‌లంటారు, శిక్షణ తరగతులంటారు. పార్టీ విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలంటారు. బహిరంగ సభలకు జనాన్ని తరలించుకురావాలంటారు. ఇలా ఒక్కటేమిటి యేడాది పొడవునా ఏదో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తూనే ఉంటారు. పైకి ఏమనలేకపోయినా, జీతం భత్యంలేని ఈ కంచి గరుడ సేవ ఇంకెన్నాళ్లు అనుకునే వారిసంఖ్య ఎక్కువైపోతున్నది. ముఖ్యంగా దిగువశ్రేణి నాయకులకు ఆర్థికభారం ఎలా భరించాలన్నది సమస్యగా పరిణమిస్తున్నది. కొందరు కార్యకర్తలు ఇళ్లు ఒల్లూ గుల్లచేసుకొంటున్నారు. అయినా ఏ నాటికైనా తమ సేవలను గుర్తించలేకపోతారా? ఏదో పదవి రాకుండాపోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. గతంలో ఇలా రాజకీయ కార్యకర్తలుగా జీవనం ప్రారంభించినవారెందరో సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, ఎమ్మెల్యేలుగా, పార్లమెంటు సభ్యులుగా, కేంద్రమంత్రులుగా ముఖ్యమంత్రులుగా కూడా ఎదిగినవారెందరో ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్దపెద్ద పదవులకు ఎదిగారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో నూతన నాయకులు పుట్టుకొచ్చారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆనాడు వెనుకబడిన తరగతుల వర్గాల నుంచి ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దింది. అలా నాయకులుగా ఎదిగినవారెందరో అటు పాలనలోనూ, ఇటు ప్రజాభిమానం పొందడంలోనూ గుర్తింపు కలిగిన స్థానం పొందగలిగారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎందరో కార్యకర్తలు మంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎదిగారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఎందరో కార్యకర్తలు దశాబ్దాల తరబడి పార్టీ జెండాలు మోస్తూ నాయకత్వం ఇచ్చిన ఆదేశాలను తు.చ తప్పకుండా పాటిస్తూ అవిరామంగా కృషిచేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు తమ సేవను గుర్తించకపోతారా అనేది వారిలో ఉన్న తపన, ఆరాటం, ఆశ. కానీ పరిస్థితులు మారిపోయాయి. యువతకు ప్రాధాన్యత అంటే కుమారులనో, అల్లుళ్లనో నాయకుల ముందు పెడుతున్నారు. మహిళలు అంటే కుమార్తెలనో, భార్యల పేర్లో చెబుతున్నారు. రాజకీయ వారసులు రానురాను ఎక్కువైపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య కార్యకర్తలకు భవిష్యత్తులో కూడా కనుచూపు మేరలో అవకాశాలు కన్పించడం లేదు. పెద్ద పెద్ద పదవుల సంగతి దేవుడెరుగు గ్రామ, మండల స్థాయి పదవులకు కూడా ఈ సంప్రదాయం విస్తరిస్తున్నది. అందరికి పదవులు ఇవ్వడం అనేది సాధ్యమయ్యేపనికాదనేది వాస్తవమే కావచ్చు. అసలు ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానంతో పదవులు ఎంపికచేసే రోజులకు కాలం చెల్లిపోయింది. గెలుపు గుర్రాలకోసమే అన్వేషణ. ఆర్థిక స్తోమత ఉందా? ఖర్చు పెట్టగలిగే శక్తి ఉందా? కులబలం ఏమిటి? ఏ నాయకుడికి తోకగా, బాకాగా, బంటుగా వ్యవహరిస్తున్నారనే చూస్తున్నారు తప్పప్రజలకు, పార్టీకి అంకిత భావంతో పని చేసే వారిని పట్టించుకునే రోజులు పోయాయి. రాజకీయమే ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడులు పెట్టడం, ఎన్నికల్లో గెలవడం, తిరిగి రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారింది. ఆర్థిక, అంగబలం ఉన్నవారు మాత్రమే ఈ విషవలయంలోకి రాగలుగుతున్నారు. సామాన్యులెవరూ ఆవైపు కన్నెత్తిచూసే ధైర్యం చేయలేకపోతు

ఒక్క మాట

న్నారు. ప్రజలతో సంబంధం లేనివారునేరుగా మంత్రులైపోతున్నారు. ఇక్కడా, అక్కడా అని కాదు. దేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. వార్డు మెంబర్‌గా కూడాపోటీ చేసి గెలవలేనివారు రాజ్యసభ సభ్యులుగా ఎదిగి ఢిల్లీ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. ఇదేదో కొత్త విషయంకాదు. అందరికి తెలిసిందే. కానీ ఈ సంప్రదాయం రానురాను శృతిమించిపోతున్నది. రాత్రికిరాత్రే పార్టీలు మార్చే సంప్రదాయం పెరిగిపోతున్నది. ప్రత్యర్థిపార్టీలోఉండి విమర్శలు కురిపించి తెల్లవారేసరికి పార్టీమార్చి అధికారంవైపు మొగ్గుచూపుతున్నారు. ఈశిక్షణలు, సిద్ధాంతాలు, మేనిఫెస్టోలుఎందుకు అనే అనుమానాలు రాకతప్పదు. ఒకవేళ పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణ, ప్రజాసేవల గురించి శిక్షణ ఇవ్వాల్సి వస్తే ముందుగా పదవులు వెలగబెడుతూ, పార్టీపరువు, ప్రతిష్టను బజారున పెడుతున్న పెద్దలకు ఇవ్వాలి. పార్టీలోనే ఉంటూ గోతులు తవ్వే నాయకులకు ఇవ్వాలి. అవకాశం రాకపోతే కప్పదాట్లకు సిద్ధపడే నేతలకు ఇవ్వాలి. కానీ ఎన్ని శిక్షణలు ఇచ్చినా, ఎన్ని నిబంధనలు పెట్టుకున్నా పాటించేవారే లేకుండాపోతున్నారు. దశాబ్దాలపాటు రాజకీయాల్లో ఉండి ప్రజాభిమానం చూరగొని ఎన్నికైన సీనియర్ నేతలుకూడా కప్పదాట్లకు పాల్పడుతుండడం అత్యంత దురదృష్టకరం. కొందరు నేతలు తమవ్యాపారాల రక్షణ, విస్తరణ కోసం, మరికొందరు వారసులపై వాత్సల్యంతో వారిని ఎన్నికల్లో దింపేందుకు తమ వంతుకృషి చేస్తున్నారు. ఇలా రకరకాల కారణాలతో పార్టీలు మార్పిడికి తెగబడుతున్నారు. ఇక సభ్యత్వ కార్యక్రమం అంటూ కార్యకర్తలతో అన్ని పార్టీలు చేయిస్తున్నారు. వాస్తవంగానే ఎంత మంది ప్రజలు పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకొని మనస్ఫూర్తిగా విశ్వసించి ఆకర్షితులై సభ్యత్వం తీసుకుంటున్నారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే అర్థం అవుతుంది. ఈ సభ్యత్వరుసుము ఎవరు కడుతున్నారు? నిజంగా పార్టీలో చేరుతున్నవారే కడుతున్నారా? వారి పేర్లపై మరెవరైనా కడుతున్నారా? తదితర అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించగలిగితే ఎన్నో వాస్తవాలు తెలుస్తాయి. ఈ పార్టీ, ఆపార్టీ అని కాదు. అన్ని పార్టీల్లోనూ దాదాపు ఇదేపరిస్థితి నెలకొనిఉంది. ఇక క్రమశిక్షణఅన్నది చాలాపార్టీలు ఏనాడో మరిచిపోయాయి. అంతర్గత ప్రజాస్వామ్యానికి అది సంకేతమని సర్దిచెప్పుకుంటున్నా క్రమశిక్షణ నేతిబీరకాయలోని నీతిచందంగా మారిపోయింది. ఒక్కవిషయం పార్టీకి నష్టం తెచ్చేవారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా మనవాడే కదా అని సర్దుకుపోతే మళ్లీ మళ్లీ ఇవి జరుగుతూనే ఉంటాయి. పార్టీ ప్రజల్లో చులకన అవుతుంది. ఇంటి దీపం అని ముద్దుపెట్టుకుంటే మూతి కాలక తప్పదనే విషయం విస్మరించకూడదు. క్రమశిక్షణ విషయంలో విఫలమై ప్రజలకు దూరమైనపార్టీలు, నేతలు ఎందరో ఉన్నారు. ప్రజల్లో ఎంతోచైతన్యం వచ్చింది. ప్రతినాయకుడిపార్టీని కదలికలు ప్రవర్తన చర్యలు ప్రజలు వెయ్యికళ్లతో గమనిస్తున్నారు. ముఖ్యంగా కష్టం కలిగినప్పుడు పార్టీని వదిలివెళ్లి, ఇష్టం వచ్చినప్పుడు తిరిగి రావొచ్చనే దుస్సంప్రదాయానికి అడ్డుకట్ట వేయాలి. అధికారంలో ఉన్నప్పుడు సకల సౌకర్యాలు అనుభవించి ఆర్థికంగా స్థిరపడి అధికారం కోల్పోగానే అంతవరకు తాము విమర్శించిన, వ్యతిరేకించిన పార్టీలోకి దూకేది కార్యకర్తలుకాదు కొందరు నేతలే. తాజాగా దేశంలో జరుగబోతున్న ఎన్నికల సందర్భంగా ఈ పార్టీమార్పులు ఏ స్థాయిలో జరుగుతున్నాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పని లేదు. పేర్లురాసి ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ వారె వరో? వారి చరిత్రఏమిటో ప్రజలకు తెలియందేమీకాదు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు ఆలోచించాలి. పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండామోస్తూ పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏ కోణంలో చూసినా ధర్మంకాదు. కనీసం మార్కెట్ కమిటీలు, అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు, కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవుల ఎంపికల్లోనూ ఏళ్లతరబడి సేవలు అందిస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారసులనో అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీపరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియంది కాదు. కార్యకర్తలులేని పార్టీ పునాదులు లేని భవనంలాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరుగుకాక తప్పదు. •

# పౌరసత్వ చట్టం అమలు సబబే!


కనుమ ఎల్లారెడ్డి

ఇటీవల భారతీయ జనతాపార్టీ తీసుకువచ్చిన పౌరసత్వ చట్టం తీసుకువచ్చింది. తరతరాలుగా పాక్, బంగ్లా, అఫ్ఘానిస్థాన్ దేశాలలో మైనారిటీలు చాలా బాధలకు గురవుతున్నారు. వారి స్వేచ్ఛకు ఆటంకం కలుగుతోంది. హక్కులు అనుభవించలేకపోతున్నారు. ఈ దిశలో భారత్ వారిని అక్కున చేర్చుకోవటంలో తప్పేముంది. మానవతా దృక్పథంతోనే బిజెపి ఈచట్టం చేసింది. వాళ్లు ఆయాదేశాలలో అణచివేయబడుతున్నారు. వారి బాధలు, ఇక్కట్లు చూడలేక వాళ్లకు భారత పౌరసత్వం ఇవ్వడానికి చట్టంచేసింది. అలాగే ఈ చట్టంలో మహమ్మదీయులకు కూడా అవకాశం కల్పించి ఉంటే బాగుండేది. వాళ్లు భారత పౌరసత్వం తీసుకోవచ్చు అనిచెబుతూ ఈ చట్టంలో వాళ్లని తప్పించడం ఒకటే లోపం. ఏదో కారణాల వలన ఆయా దేశాలకు వెళ్లిన క్రైస్తవులు, బౌద్ధులు, పార్శీలు, హిందువులు తిరిగి భారత్‌లో కలవటం, భారత్‌లో ఉండే మతసహనం, స్వేచ్ఛ వారికినచ్చి భారత పౌరసత్వం పొందుతున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం గమనించే వారికి న్యాయం చేసింది. ముస్లిం వాళ్ల మత స్వేచ్ఛకు అనుగుణంగానే ఆయా దేశాలలో ఉన్నవారు వారికి వచ్చినముప్పేమీ లేదు. ముఖ్యంగా హిందువులు, క్రైస్తవులు, వివక్షకు గురవుతున్నారు. హిందూ లేదా క్రైస్తవ అమ్మాయిలను బలవంతంగా వివాహం చేసుకోవడం, ఎత్తుకుపోవడం వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాలలో చూస్తున్నదే. పాక్‌లో గతంలో ఒకే హిందువు డానిష్ కనేరియా మాత్రమే క్రికెట్‌లో ఉన్నాడు. తరువాత మరో హిందువు కాని, క్రైస్తవుడు కాని లేరు. ఆ బాటలోనే బంగ్లా, అఫ్ఘానిస్థాన్ దేశాలలో ఒక్క హిందువు కాని క్రైస్తవుడు కాని కనపడరు. పాక్‌లో ఈ మధ్యకాలంలో ఎవరూ అగుపడటం లేదు. అంటే వాళ్లలో ప్రతిభ ఉన్నా, అక్కడి ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయి. భారత్‌లో అటువంటిది ఏమీలేదు. అన్నిమతాల వారికి ప్రతిభ ఉంటే వెలుగులోకి వస్తున్నారు. వారిని ప్రోత్సహిస్తున్నారు. క్రీడలలో మనం ఇది చూస్తున్నదే. ఆటలలోనే ఈ విధంగా చిన్నచూపు ఉంటే, ఇక వారి హక్కులకు అక్కడి దేశాలు ఏ మాత్రం విలువ, గౌరవం ఇస్తున్నాయి. భారత్‌లో హిందువు కాని, ముస్లిం కాని, క్రైస్తవులు కానీ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదు. మతస్వేచ్ఛ, మత సహనం, సామరస్యం ఇక్కడ ప్రధానం. అన్ని మతాల వాళ్లు కలిసి ఉంటారు. వారి వారి ప్రార్థనా స్థలాలకు కూడా వెళతారు. అదే ఆయా దేశాలలో ఇటువంటి సహనం లేదు. కొన్ని కట్టుబాట్లతో వాళ్ల ఇష్టాయిష్టాలను హరించి వేశారు. అది తాళలేకనే చాలా మంది భారత్‌వైపు చూశారు. భారత్‌లోకి వచ్చారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం గమనించి వారి ప్రయోజనాలను కాపాడాలి. వారి హక్కులకు భంగం వాటిల్లకూడదని వారికి భారత్‌లో ఉండటానికి, ఆస్తులు కొనుగోలు చేయడానికి, స్థిరనివాసం ఏర్పరచుకోవడానికి బిజెపి ప్రభుత్వం పౌరసత్వం చట్టంతెచ్చింది. ఇందులో భయపడవలసిన విషయం ఏముంది? మన భారతీయులు ఎంతో మంది ప్రస్తుతం వివిధ దేశాలలో పౌరసత్వం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి పౌరసత్వం రావాలి అంటే కొన్ని యేళ్లుపడుతుంది. కాని మనదేశంలో నిర్దిష్టంగా కొన్ని సంవత్సరాలు నివాసం ఉంటే వారికి భారతపౌరసత్వంఇస్తున్నారు. అటువంటిదే ఈ సిటిజన్ అమ్మెండ్‌మెంట్ యాక్ట్ (సిఎఎ). ఇది ఎన్నికల స్టంట్ అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అది వాటికి మామూలే. వివిధ సంస్కరణలు చేయమంటారు. చేస్తే గగ్గోలు పెడతారు. 370 ఆర్టికల్‌పై అదే విధంగానే విమర్శ. కాని ప్రజాప్రయోజనాల దృష్ట్యా బిజెపి విమర్శలు సహించి, అమలు చేసింది. ప్రతి దానికి అడ్డు చెప్పడం కొన్నిపార్టీలకు అలవాటే. ఏదిఏమైనా పౌరసత్వ చట్టం వీగిపోదు. •

# సమాజ గతికి చోదకశక్తి పుస్తక పఠనమే!

డాక్టర్ నీలం సంపత్

కాలం వాయువేగ, మనోవేగాలను మించిన వేగంతో మారుతోంది. సమాచార సేకరణ కోసం, విజ్ఞాన సముపార్జన కోసం, వ్యక్తిత్వ వికాసం కోసం, తమ జీవిత లక్ష్యాల సాధన కోసం ఎంపిక చేసుకున్న మార్గాల్లో విజయవంతంగా పయనించడానికి అవసరమైన తోడుగా కొనసాగే పుస్తకపఠనంపై ఆధారపడే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. యాభై అరవై ఏళ్ల క్రితం కాసింత చదువరులైన వారి ప్రతి ఇంట్లో దినపత్రికలూ, ఆర్థిక వెసులుబాటును బట్టి వారపత్రికలూ, మాసపత్రికలు సైతం కనబడేవి. తెలుగు రాష్ట్రాలలో ప్రతి ఇంట్లో పెద్ద బాలశిక్షతోపాటు ఇంగ్లీష్ తెలుగు భాషలకు సంబంధించిన శబ్దకోశాలు, వ్యాకరణ పుస్తకాలు, పురాణాలు, ఇతిహాస గ్రంథాలు, నవలలతోపాటు వారు అవలంభిస్తున్న మతానికి సంబంధించిన పవిత్ర మత గ్రంథాలు సైతం బుక్ షెల్ఫ్‌లలో కనపడితమ దర్పాన్ని ప్రదర్శించేవి. చివరకు ఆ రోజుల్లో ప్రయాణాలు చేసేటప్పుడు సైతం ప్రతి చదువరి చేతిలో అనివార్యంగా దినపత్రిక లేదా మరోమ్యాగజైన్ లేదా పుస్తకం హస్త భూషణంగా కొనసాగేది. మానవజీవనం నుండి పుస్తకాలు కనుమరుగయ్యే పెనుప్రమాదం ముంచుకొస్తోంది. వాటి స్థానంలో వచ్చిన ఇంటర్‌నెట్ ఆర్టిఫీషియల్ ఇంటలీజెన్స్ ఊపిరిగా ఐదుగెగా బెట్లూ, అంతకు మించిన వేగంగా ఆండ్రాయిడ్ ఫోన్లూ, ట్యాబులూ, కంప్యూటర్లూ, ల్యాప్‌టాప్‌లోనికి చొరబడి పుస్తక పఠనం అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. మొబైల్ ఫోన్లే హస్తభూషణంగా మారి ముఖపుస్తకం మోజు పడుతున్న మెజార్టీ రీడర్ల అసలు పుస్తకాలను కాదని ఆన్‌లైన్ వలలోపడి విలవిల్లాడుతున్న వైనం ఆందోళన కలిగిస్తుంది. పిల్లల జీవితాల్లో తొలి బడిగా భావించే అమ్మబడిలోనే నాన్నతోడుగా అక్షరాభ్యాసం ప్రారంభమైన క్షణం నుండి అత్యున్నత మానవీయ, నైతిక విలువలను అందించే బొమ్మల కథలతో కూడిన చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి మ్యాగజైన్‌లను బాల్యం నుండే పిల్లలు చదివేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ముందుగా తల్లిదండ్రులదే. ఆ తర్వాత పాఠశాలల్లో ఉపాధ్యాయులదేనని చెప్పక తప్పదు. మనో విజ్ఞానశాస్త్ర నియమాల ప్రకారం పుస్తక పఠనం ఐదు జ్ఞానేంద్రియాలను ఉత్తేజపరిచి చదువరుల మేధోవికాసానికి, మనోవికాసానికి బాటలు వేస్తుంది. మానవ జీవన పరిణామ క్రమంలోతుల్లోకి తొంగి చూసి గత చరిత్రను అధ్యయనం చేయడం ద్వారా వర్తమానంలో అత్యుత్తమ మానవులుగా ఎలా జీవించాలో తెలియజేస్తూ భవిష్యత్‌లో మరింత గొప్ప ఆదర్శవంతమైన జీవితాలను గడవడానికి అవసరమైన పునాదులను వేసే శక్తి పుస్తక పఠనానిదే. వినోదం కోసం, విజ్ఞానం కోసం, మానసిక ఉల్లాసం కోసం గతంలో పుస్తక పఠనమే ఏకైక ఆధారంగా వుండేది. కాని ఇప్పుడా స్థానాన్ని ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లు పూర్తిగా తమ స్వాధీనంలోకి తీసుకున్నాయనే సత్యాన్ని అంగీకరించక తప్పదు. సోవియట్ యూనియన్లో ఓ వినూత్న మార్పుకు శ్రీకారం చుట్టిన అమ్మ నవలా రచయిత మక్సీ



మ్ గోర్కీ మాటల్లో నేను చదివిన పుస్తకాలు నా మనస్సుకూ, హృదయానికి రెక్కల నిచ్చాయి. నేను బురద నుండి బయట పడడానికి ఎంతో తోడ్పడ్డాయి. పుస్తకాలు చదవకపోతే నాచుట్టూ వున్న మౌఢ్యంలోనూ, నీచంలోనూ మునిగిపోయి వుండే వాడిని, విశాలమైన ప్రపంచ దృశ్యాలను నా ముందు పరిచాయి కాబట్టే ఆ పుస్తక పఠనం ద్వారానే నేను స్థాయికి ఎదిగానని చెప్పడం పుస్తకపఠనం సామాన్య వ్యక్తులను సైతం గొప్ప మేధావులుగా తీర్చిదిద్దుతుందనే సత్యం తేటతెల్లమౌతోంది. మానవ నాగరికత పరిణామ క్రమంలో అడుగడుగునా ఆ కాలపు మానవులు తమ మనుగడను సుస్థిరం చేసుకోవడానికి ఉపయోగించుకున్న ఆచారవ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలతో పాటు తమ వికాసానికి అవరోధంగా నిలిచిన అనేక సామాజిక బుగ్మతలపై పోరాడిన తీరు తెన్నులను, అందుకు ఎంపిక చేసుకున్న విధానాలను చరిత్ర అధ్యయనం ద్వారానే తెలుసుకునే అవకాశమున్న నేపథ్యంలో చరిత్ర గతిని తెలుసుకోవడం కోసం పుస్తక పఠనం అనివార్యంగా భావించక తప్పదు. భారతీయ వారసత్వం, సంస్కృతీ సాంప్రదాయాల ఔన్నత్యంతో పాటు శాస్త్రీయ విజ్ఞానంలో సాధించిన అద్భుత చారిత్రక విజయాలను సింహావలోకం చేసి రేపటి తరానికి వెలకట్టలేని వారసత్వ సంపదగా అందించాలంటే బుక్ రీడింగ్ ఏకైన మార్గంగా భావించ తప్పదు. బ్రిటిష్ పాలకుల సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో ఐరోపా, యూరప్ దేశాలలో జరిగిన స్వాతంత్ర్య పోరాటాలను, తద్వారా సాధించిన విజయగాథలనూ గ్రంథాలయ ఉద్యమం ద్వారా దేశ ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యవంతులుగా మార్చి స్వాతంత్ర్య సాధన కోసం సంసిద్ధులను చేసిన క్రమం బహిరంగ రహస్యమే. మానవ మేధస్సుచే ఆవిష్కరించబడిన శాస్త్రీయ విజ్ఞానాన్ని, ద్వారా సృష్టించబడిన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, దాని అద్భుత సృష్టిగా రూపుదాల్చుకున్న ఆర్టీ ఫీషియల్ ఇంటలీజెన్స్‌ని గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకోవడం ద్వారా సామాజిక నిర్మితినీ, నాగరికత పరిణామక్రమంలో భాగంగా మానవాళి తమను తాము మరింత మంచి మానవులుగా తీర్చిదిద్దుకోవడానికి అవసరమైన మేరకు విద్యా సముపార్జన కోసం, అద్భుతమైన కెరీర్‌ని ఎంపిక చేసుకొని దానిని సాధించడం కోసం, పరిశోధనల కోసం సదరు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సమాచార సేకరణ, విశ్లేషణ ద్వారా సమగ్ర ప్రణాళికల రూపకల్పన జరగాల్సిందేననే దానిపై భిన్నాభిప్రాయాలకు ఆస్కారమేలేదు. అయితే ఈ నేపథ్యంలో ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధిచెంది గదికో ప్లాస్మా టి.వి. మనిషికోఐఫోన్, అత్యంత వేగవంతమైన ఇంటర్‌నెట్ సదుపాయం అందుబాటులో వున్నప్పటికీ పుస్తక పఠనంపట్ల వారిఆసక్తి చెక్కుచెదరలేదనడానికి వారింట్లో షెల్ఫ్‌లలో కుప్పలు కుప్పలుగా కొలువు తీరిన పుస్తకాలే ఉదాహరణగా చెప్పక తప్పదు. ప్రతి విషయంలో వేలం వెర్రిలా ప్రాచ్య, పాశ్చాత్య నాగరితకలను అనుకరించే భారతీయులు పుస్తకపఠనం విషయంలో వారు చూపుతున్న శ్రద్ధాసక్తులను గమనించి ఆచరిస్తే మంచిదనే బుద్ధి జీవుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ఆధునిక ప్రపంచంలో పుస్తక పఠన ప్రయోజనాలు ఈతరం పిల్లలకు చేరాల్సిన బాధ్యతలో భాగంగా పాలకులు పుస్తక పఠనాన్ని అనివార్యంగా పాఠ్యప్రణాళికలో చేరాల్సిందే. అదే విధంగా దేవాలయాలకు మించి గ్రంథాలయాల సమగ్ర అభివృద్ధి కోసం సమృద్ధిగా నిధులను కేటాయించాలి. అన్ని విద్యా సంస్థల్లోనవిద్యార్థుల్లో బుక్ రీడింగ్‌నీ, విశ్లేషణనూ, రివ్యూ రైటింగ్‌ను ప్రోత్సహిస్తూ విజేతలకు బహుమతులుగా మంచి పుస్తకాలనే అందించాలి. •

# వివాదానికి అతీతంగా పౌరసత్వ సవరణ చట్టం

## ఒక స్వతంత్ర దృక్పథం

పౌరసత్వ (సవరణ) చట్టం డిసెంబర్ 2019లో ఆమోదించబడినప్పటి నుంచి భారతదేశంలో కీలకమైన చర్చనీయాంశమైన చట్టంగా ఉద్భవించింది. ఇది తీవ్రమైన చర్చలను రేకెత్తించింది. విస్తృతమైన నిరసనలకు దారి తీసింది. పొరుగున ఉన్న పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి హింసించబడిన మైనారిటీలకు భారత పౌరసత్వాన్ని వేగవంతం చేయడానికి రూపొందించిన ఈ చట్టం మద్దతు మరియు వ్యతిరేకతను ఎదుర్కొంది. నేషనల్ రిజిస్ట్రర్ ఆఫ్ సిటీజన్స్ నుంచి విడదీయబడిన సిఎఎ ని స్వతంత్రంగా చూడటం, దానికి వ్యతిరేకంగా నిరసనలతో ముడిపడి ఉన్న తప్పుడు సమాచారాన్ని గుర్తించడం చాలా కీలకం. సిఎఎలో ఎన్ఆర్సికి సంబంధించి ఎటువంటి నియమాలు లేనందున, ఈ చట్టం చుట్టూ ఉన్న సంక్లిష్టతలను విప్పడానికి సమాచార చర్చలను ప్రోత్సహించడం చాలా అవసరం.

పౌరసత్వ సవరణ చట్టాన్ని అర్థం చేసుకోవడంలో ప్రాథమిక అంశం ఏమిటంటే దానిని జాతీయ పౌరుల రిజిస్టర్ నుంచి విడిగా పరిగణించడం. 2019 గందరగోళ సంఘటనలతో తప్పుడు సమాచారం ముఖ్యమైన పాత్ర పోషించింది. అపోహల ఆధారంగా ప్రజలను వీధుల్లోకి నడిపించింది. సిఎఎ, ఎన్ఆర్సిలు విభిన్నమైన అంశాలు అని గుర్తించడం చాలా అవసరం. వాటిని కలపడం వాటి యొక్క సారాంశాన్ని అస్పష్టం చేయడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అవగాహనతో కూడిన చర్చల కోసం వాదించడం, అపోహలను తొలగించడం, నిరసనలు ఖచ్చితమైన అవగాహనతో ఉండేలా చూసుకోవడంలో కీలకం. భారతదేశం బలమైన హిందూ మెజారిటీ దేశంగా, పొరుగు దేశాల నుంచి హింసించడబడిన మతపరమైన మైనారిటీలకు అభయారణ్యంగా నిలించింది. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో తీవ్రమైన హింసను ఎదుర్కొంటున్న హిందువులు, సిక్కులు. బౌద్ధులు, జైనులు, పార్శీలు, క్రైస్తవులు సిఎఎ ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుంది. ముస్లింలను మినహాయించడం భారతతీయ సమాజంలో వారిని అట్టడుగున ఉంచే ప్రయత్నం కాదు. అయితే పొరుగు దేశాలలో అదేస్థాయిలో హింసను మెజారిటీ ముస్లిం జనాభా ఎదుర్కోలేదు అని గుర్తిస్తుంది. ముస్లింకు పౌరసత్వాన్ని సహజీకరణతో సహా ప్రత్యామ్నాయ మార్గాలు అందించబడ్డాయి.

పొరుగు దేశాలలో ప్రత్యేకించి పాకిస్థాన్‌లో మైనారిటీలను హింసించడం వల్ల ఉత్పన్నమయ్యే సంభావ్య సంక్షోభాల గురించిన ఆందోళన చెందవలసి ఉంది. ఈ సమస్యను మానవతా దృక్పదతో సంప్రదించడం చాలా అవసరం, మత మార్పిడి, మహిళలపై దౌర్జన్యాలు ఆ దేశాలలో ప్రబలంగా ఉన్నాయి. సిఎఎ మత మార్పిడి సంబంధిత అఘాయిత్యాలను ఎదుర్కొన్న వారికి ముఖ్యంగా మహిళలకు ఒక మార్గాన్ని అందించడానికి ప్రయత్నిస్తుంది. వారికి భారతదేశంలో ఆశ్రయం మెరుగైన జీవితానికి అవకాశం కల్పిస్తుంది.

భారతదేశం పౌరసత్వ సవరణ చట్టం సంక్లిష్టతలతో పోరాడుతున్నందున దానికి సూక్ష్మంగా సంప్రదించడం చాలాముఖ్యం. చట్టాన్ని ఎన్ఆర్సి నుంచి స్వతంత్రంగా చూడాలి. తప్పుడు సమాచారం వెదజల్లకుండా సమిష్టి ప్రయత్నాలు చేయాలి. హింసించబడుతున్న హిందూ మైనారిటీలకు స్వర్గధామంగా భారతదేశం పాత్రను గుర్తించడం, సంభావ్య సంక్షోభాల ఆందోళనలను మావనతా దృక్పథంతో పరిష్కరించడం చాలా అవసరం. సమాచార చర్చలను ప్రోత్సహించడం ద్వారా విలువలు, సానుభూతితో దేశం సిఎఎ అమలును ముందుకు జరిపించవచ్చు.

**- ఇన్షా వార్సీ**

**ఫ్రాంకోఫోన్ మరియు జర్నలిజం అధ్యయనం**

**జామియా మిలియా ఇస్లామియా**

# కొత్త ఓటర్లు,యువ జనాభాపై బిజెపి ఫోకస్




## పెహలా వోట్ మోడీకో వెబ్ సైట్‌ప్రారంభం

**న్యూఢిల్లీ, మార్చి 15:** సార్వత్రిక ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కు పొందిన యువకులు, ఇప్పటికే ఓటరుకార్డులుపొందినయువతకు బిజెపి గ్యాలం వేస్తోంది. వీరికోసం ప్రత్యేకించి లఘు విడియోలను రూపొందించి మోడీ ప్రభుత్వ కార్యాచరణలు, కొత్తకార్యాచరణలను వారికి అవగాహన పెంచేందుకు ప్రచారాస్త్రాలుగా వినియోగిస్తోంది. విద్య, ఆరోగ్యం, కమ్యూనికేషన్, స్టార్టప్స్ వంటి వాటికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు పార్టీ నాయకులు చెపుతున్నారు. అధికార పార్టీ ఇందుకోసం సోషల్‌మీడియాను విస్తృతంగా వినియోగిస్తోంది. ఇందుకోసం పార్టీ పరంగా "పెహలావోట్‌మోడీకో డాట్ బిజెపి డాట్ ఆర్గ్" అన్న వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించింది. ఎన్నికల్లో యువత మద్దతును సాధించేందుకు ఎక్కువ కృషిచేస్తోంది. దేశంలో యువజనాభాయే 44కోట్లకుపైగా ఉంది. మరీ ముఖ్యంగా 45 ఏళ్లలోపు ఉన్నవారయితే మూడొంతులవరకూ ఉన్నారు. వీరిలో ఓటు హక్కు పొందినవారు కూడా 50శాతానికిపైగా ఉన్నట్లు అంచనా. వీరి ఓట్లను కూడా రాబట్టుకోగలిగితే అబ్‌కీబార్ చార్ సౌపార్ అన్న నినాదానికి సార్థకత చేకూరుతుందని బిజెపి బలంగా విశ్వసిస్తోంది. పైగా శనివారమే ఎన్నికల షెడ్యూలు విడుదలవుతుండటంతో ఎన్నికల్లో మరింత విస్తృత ప్రచారానికి బిజెపి ఎన్డీయే కూటమి పార్టీలు శ్రీకారం చుట్టాయి. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్టార్టప్ ఇండియాను ప్రధానంగా ప్రచారంచేస్తోంది. దేశంలో ఇప్పటివరకూ లక్షకుపైగా స్టార్టప్‌లు వచ్చాయని, 100కుపైగా యూనికార్న్‌లు ఏర్పడ్డాయన్న అంశం ప్రజల్లోకి తీసుకెళుతోంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీతో మొత్తం విద్యా వ్యవస్థనుప్రక్షాళన చేసామన్న సంకేతాలు పంపిస్తోంది. అలాగే 390 కొత్త యూనివర్సిటీలు, ఏడు ఐఐఎంలు, ఏడు ఐఐటిలు, 15 ఎఐఐఎంలు గడచినపదేళ్లలోనే సాధించామన్న అంశాన్ని యువ ఓటర్లలోకి తీసుకెళుతోంది. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వీలుగా ఖేలో ఇండియాను తీసుకొచ్చామని, అలాగే టార్గెట్ ఒలింపిక్ పోడియమ్ స్కీమ్ (టాప్స్)ను ప్రవేశపెట్టామని, ఎక్స్‌ప్రెస్‌వేలు, వందేభారత్ రైళ్లు, వివిధ విదేశీ ఓడరేవులలోతో లింకులు వంటి వాటితో భారత మౌలికవనరుల రంగం పూర్తిగా ప్రక్షాళన చేసినట్లు చెపుతోంది. సౌరవిద్యుత్ కెపాసిటీలో గడచిన పదేళ్లలోనే 2300శాతం వృద్ధిని సాధించామని, జి20 సదస్సును విజయవంతంగా నిర్వహించగలిగిన అంశాన్ని ప్రచారాస్త్రంగా చెపుతోంది. చంద్రాయాన్3, మంగళ్‌యాన్, ఆదిత్య ఎల్‌వన్ స్పేస్ మిషన్లు కూడా యువతను కట్టిపడేసే విధంగా ఎన్డీయే కూటమి ప్రచారాస్త్రాలుగా మారుస్తోంది. ఆరునెలల ప్రసూతి శెలవులు, 33శాతం మహిళా రిజర్వేషన్, బేటీ బచావో, బేటీ పఢావో వంటిపథకాలను హైలెట్‌చేస్తూ ప్రచారంలోనిమగ్నమవుతోంది. వీటన్నింటితోనూ యువతను,మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకునేవారిపై బిజెపి ఫోకస్ పెంచింది.

# ఎన్నికల బాండ్ల పూర్తి డేటా ఎందుకివ్వలేదు?

## ఎస్‌బిఐపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, మార్చి 15:** ఎన్నికల బాండ్ల వ్యవహారంలో భారతీయ స్టేట్ బ్యాంక్‌పై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం బాండ్ల పూర్తి వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. దీనిపై ఆ బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18కి వాయిదా వేసింది. ఎన్నికల బాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై సిజెఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ నంబర్లను ఎస్‌బిఐ తమకు సమర్పించలదేని ఇసి న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో బ్యాంకుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. బాండ్ల నంబర్లు లేకపోవడంతో ఎవరు ఎవరికి ఎంత ఇచ్చారన్నది స్పష్టంగా తెలియడంలేదు. అన్ని వివరాలను వెల్లడించాలని మేం తీర్పులోనే పేర్కొన్నాం. మీరు ఎందుకు ఇవ్వలేదు అని కోర్టు ప్రశ్నించింది. దీనిపై బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18కి వాయిదా వేసింది. ఆలోగా తమ ఆదేశాలు ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఎస్‌బిఐని ప్రశ్నించింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను సోమవారం నాటికి ఇసికి అందచేయాలని స్పష్టం చేసింది. బాండ్ల నంబర్లతో రాజకీయ పార్టీలకు ఏ దాత ఎంత విరాళం ఇచ్చారనేది తెలుస్తుంది. ఎన్నికల బాండ్లపై మార్చి 11న ఇచ్చిన తీర్పును కొంత సవరించాలని కోరుతూ ఎన్నికల సంఘం ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. 2019 ఏప్రిల్ 12వ తేదీకి ముందు జారీ అయిన బాండ్లు, వాటిని ఎన్‌క్యాష్ చేసుకున్న రాజకీయ పార్టీల వివరాలను సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఇసి గతంలో రెండుసార్లు సీల్డ్‌కవర్‌లో సమర్పించింది. అయితే ఇటీవల ఏప్రిల్ 19 నుంచి ఫిబ్రవరి 15 వరకు గత అయిదేళ్లలో జారీ చేసిన బాండ్ల వివరాలను ఇసికి అందచేయాలని ఎస్‌బిఐని ఆదేశించిన సుప్రీం అంతకంటే ముందు నాటి బాండ్ల వివరాలను కూడా బహిర్గతం చేయాలని ఇసికి సూచించింది. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం కోర్టును ఆశ్రయించింది. గోప్యతను పాటించేందుకు నాటి బాండ్ల డాక్యుమెంట్లను మేం సీల్డ్ కవర్‌లో సమర్పించాం. వాటికి సంబంధించి ఇప్పుడు మా వద్ద ఎలాంటి కాపీలు లేవు. వాటిని తిరిగి ఇవ్వండి అని అభ్యర్థించింది. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది. గతంలో ఇసి ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని రిజిస్ట్రిని ఆదేశించింది. ఈ తర్వాత ఒరిజినల్ డాక్యుమెంట్లను ఇసికి ఇవ్వాలని సూచించింది. వాటిని శనివారం సాయంత్రం 5 గంటల్లోపు వెబ్‌సైట్‌లో బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.



# మైనర్‌పై అత్యాచారం ఆరోపణలు

## కర్ణాటక మాజీ సిఎంపై పోక్సో కేసు నమోదు

**బెంగళూరు, మార్చి 15:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నేత బిఎస్ యడ్యూరప్పపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. గత నెలలో బెంగళూరులోని తన నివాసంలో మైనర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న అభియోగాలపై అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. 81 యేళ్ల యడ్యూరప్ప తన కుమార్తెపై అత్యాచారం చేశారని, తమకు న్యాయం చేయాలని, పూర్తి విచారణ కోరుతూ సిట్‌ను ఏర్పాటు చేయాలంటూ ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యాచారం జరిగిన తర్వాత యడ్యూరప్ప క్షమాపణలు చెప్పారని, ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని కోరినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదుతో అధికారులు యడ్యూరప్పపై కేసు పెట్టారు. బెంగళూరులోని సదాశివనగర్ పోలీసులు పోక్సో చట్టంలోని సెక్షన్ 8 (లైంగిక వేధింపులకు పాల్పడటం), ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 354(ఎ) (లైంగిక వేధింపు) కింద కేసు నమోదు చేశారు. ఈ ఆరోపణలపై మాజీ సిఎం స్పందించారు. కొద్ది రోజుల క్రితం ఓ మహిళ తన కూతురిని తీసుకొని తన వద్ద వచ్చారని చెప్పారు. వారు సమస్యను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. దీంతో తాను ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ నగర పోలీసు కమిషనర్‌కు ఫోన్ చేసినట్లు తెలిపారు. ఇంత జరిగినా వారు తనకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతున్నారో ఇప్పటికీ అర్థంకావడంలేదని యడ్యూరప్ప అన్నారు. వారి ఇబ్బందులు చూడలేక కొంత డబ్బు కూడా ఇచ్చినట్లు వివరించారు.

# బెంగాల్‌లో తృణమూల్‌కు షాక్: ఇద్దరు సిట్టింగ్ ఎంపిలు బిజెపిలోకి




**కోల్‌కత్తా, మార్చి 15:** లోక్‌సభ ఎన్నికలకు వివిధ పార్టీల్లో టికెట్లు రాని అభ్యర్థులు,సిట్టింగ్‌లు వెనుకాముందూ చూడకుండా పార్టీలు మారిపోతున్నారు. ప్రస్తుతం కోల్‌కత్తాలో ఇదే కొనసాగుతోంది. తృణమూల్ కాంగ్రెస్‌కు ఒక్కసారిగా షాక్ తగులుతోంది. ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి తమ్ముడు దివ్యేందు అధికారి బిజెపిలో చేరుతున్నట్లుప్రకటించారు. సువేందు సోదరుని తోపాటు టిఎంసి బారక్‌పూర్ ఎంపి అర్జున్ సింగ్ సైతం అధికారపార్టీని వీడి బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. 2021 అసెంబ్లీఎన్నికల్లోనే సింగ్ టిఎంసిలోలో చేరారు. ఇక దివ్యేందు అయదితే ప్రస్తుతం టిఎంసి ఎంపిగా తమ్లుక్ లోక్‌సభ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నరు. అంతకుముందు టిఎంసి సీనియర్ నాయకుడు సిట్టింగ్ ఎమ్మెల్యే తపస్ రాయ్ కూడా బిజెపిగూటికి చేరిపోయారు. పార్టీలోని అన్ని పదవులకు రాజీనామాచేసి బిజెపిలో చేరుతూ తాను పార్టీ మారడానికి కారణం టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ, ఆపార్టీ అనుసరిస్తున్న విధానాలేనని విమర్శించారు. ఇడి అధికారులు తపై చేసిన దాడిలో తనను ఎంతమాత్రం టిఎంసి పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఉత్తర బెంగాల్ పర్యటనలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఈప్రాంతాలన్నింటిపైనా మంచిపట్టు ఉన్న వారు కావడం వల్లనే ఇద్దరు సోదరులను బిజెపి తనవైపు లాక్కుంటున్నది. ఉత్తర బెంగాల్ ప్రజలు నిరంతరం ప్రధాని మోడీతోనే ఉంటారని సువేందు ఈ సందర్భంగా ప్రకటించారు. మొత్తం 20 నియోజకవర్గాలకు అభ్యర్థులపేర్లను ప్రకటించిన టిఎంసి బారక్‌పూర్ స్థానానికి మాత్రం ప్రకటించలేదు. దీనితో నిరాశచెందిన సింగ్ తన సోషల్ మీడియా ఖాతా ప్రొఫైల్‌ను కూడా మార్చేసి మళ్లీ మోడీయే తథ్యం అన్న నినాదాన్ని పోస్టుచేసారు.

# దేశంలోనే తొలి అండర్ వాటర్ రివర్ మెట్రో ప్రారంభించిన ప్రధాని



**కలకత్తా, మార్చి 15:** దేశంలోనే నీటి అడుగున నడిచే తొలి మెట్రో మార్గాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. కోల్‌కత్తా లోని ఎస్ప్లానేడ్ నుంచి హౌరా మైదాన్ వరకు దేశంలోనే తొలి అండర్ రివర్ మెట్రో సర్వీసు ప్రారంభమైంది. ఈ మార్గంతో పాటు రూబీ–గారియా, తరటాలా–మజెర్ హాట్ అనే మరో రెండు మార్గాలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అండర్ వాటర్ మెట్రోలో ప్రయాణించారు. ప్రధానిని చూసేందుకు ఉదయం నుంచే ఎస్ప్లానేడ్ మెట్రో స్టేషన్ వద్ద గుమి గూడారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, ప్రతిపక్షనేత సువేందు అధికారి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత్ మంజుదార్ పాల్గొన్నారు. ఎస్ప్లానేడ్ మెట్రో స్టేషన్ నుంచి అనేక మెట్రో ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత విద్యార్థులతో హుషారుగా, ఉల్లాసంగా సంభాషించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

'ఇది కలకత్తా ప్రజలకు చాలా ప్రత్యేకమైన రోజు. నగరంలో మెట్రో బాగా అభివృద్ధి చెందింది. ఇది కమ్యూనికేషన్ వ్యవస్థను వేగవంతం చేస్తుంది.ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది' అని అన్నారు.

# పౌరసత్వ సవరణ చట్టంపై అమెరికా ప్రకటన తీవ్రంగా తప్పుబట్టిన భారత్




**న్యూఢిల్లీ, మార్చి 15:** పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) విషయంలో అగ్రరాజ్యం అమెరికా ప్రకటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ విషయం భారత అంతర్గత విషయమని స్పష్టం చేసింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ 2019కుచెందిన పౌరసత్వ సవరణ చట్టం దేశానికి సంబంధించిన అంతర్గత విషయమని, ఇది దేశసమగ్ర సంప్రదాయాలకు, మానవ హక్కుల విషయంలో తమ దీర్ఘకాల నిబద్ధతకు అనుగుణంగా రూపొందించినట్లు వెల్లడించారు. అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో హింసకు గురై 2014 వరకు భారత్‌కు వలస వచ్చిన హిందూ, సిక్కు, జైన, బౌద్ధ, పార్శీ, క్రైస్తవ వర్గాలకు చెందిన మైనారిటీలకు భారత పౌరసత్వం, భద్రతకల్పించే ఉద్దేశంతో ఈ చట్టం తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఈచట్టం ఏ పౌరుడి హక్కులను తొలగించదని అన్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. పౌరసత్వ సవరణ చట్టం పౌరసత్వం ఇవ్వడం, పౌరసత్వం తీసివేయడం గురించి కాదని అన్నారు. ఇది అందరికీ అర్థం కావాలన్నారు.

'ఇది ఏ దేశపు జాతీయత లేని వ్యక్తి సమస్యను పరిష్కరిస్తుంది. మానవ హక్కులకు మద్దతు ఇస్తుంది. మానవ గౌరవాన్ని అందిస్తుంది' అని పేర్కొన్నారు.

## జపాన్‌లో భూకంపం.. అణు ప్లాంట్ మూసివేత

**టోక్యో, మార్చి 15:** జపాన్‌లోని పుకుషిమాలో భూకంపం వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు అణుకేంద్రాన్ని మూసివేశారు. జపాన్ అణుకేంద్రం ఉన్న పుకుషిమా ప్రాంతంలో మరోసారి భూకంపం వచ్చింది. దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఫలితంగా అక్కడ ఉన్న అణు విద్యుత్తుప్లాంట్‌ను తాత్కాలికంగామూసివేశారు. 2011లో వచ్చిన సునామీ కారణంగా ఇది తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. 'ప్రస్తుతం ఏఎల్‌పీఎస్ ట్రీటెడ్ వాటర్ డిశ్చార్జ్ కేంద్రంలో ఎటువంటి సమస్య తలెత్తలేదు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్లాంట్‌ను మూసి వేశాం' అని టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో)శుక్రవారం ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఈ నిర్ణయంతో దైచీ అణు విద్యుత్తు కేంద్రం నుంచి వ్యర్థ జలాలను సముద్రంలోకి విడుదలచేసే ప్రక్రియ కూడా నిలిచిపోయింది. ఇక్కడ ఎటువంటి రేడియేషన్ లీకులను గుర్తించలేదని టెప్కో చెబుతోంది. మానిటరింగ్ పోస్టులో రీడింగ్స్ కూడాసాధారణంగా ఉన్నట్లు పేర్కొంది. గతేడాది ఆగస్టులో టెప్కో ఇక్కడినుంచి శుద్ధి చేసిన వ్యర్థజలాలను మెల్లగా పసిఫిక్‌సముద్రంలోకి విడుదలచేయడం మొదలు పెట్టింది. ఈకేంద్రంలో 540ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్‌కు సమానమైన జలాలుఉన్నాయి. 2011 ప్రమాదం తర్వాత దైచీ అణుకేంద్రం నుంచి వీటిని సేకరించారు.



# గాజాలో ఆహారం అర్థిస్తున్న వారిపై కాల్పులు: 28 మంది మృతి!

**జెరూసలెం, మార్చి 15:** గాజాపై ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో తీవ్రగడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. కనీస వసతులు లేక అనేకమంది అల్లాడుతున్నట్లు ఐరాస చెబుతోంది. వారంతా సాయం కోసం వేచి చూస్తున్నారని తెలిపింది. ఈ క్రమంలో ఆహారం కోసం ఎదురు చూస్తున్న ఓ సమూహంపైకాల్పులు జరిగినట్లు సీఎన్ఎన్ పేర్కొంది. ఈ ఘటనలో కనీసం 28 మంది మరణించారని తెలుస్తోంది. మరో 155మంది తీవ్రంగా గాయపడ్డట్టు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గాజా లోని అల్‌షిఫా ఆసుపత్రి అత్యవసర విభాగంలో పనిచేసే వైద్యుడు మొహమ్మద్ ఘ్రూబ్ వెల్లడించారు. ఆసుపత్రికి వస్తున్న క్షతగాత్రులను పర్యవేక్షించడం సాధ్యం కావడం లేదని గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. సరైన వసతులు, ఉంటారని ప్రత్యక్ష సాక్షుల అనుమానం వ్యక్తం చేసినట్లు సీఎన్ఎన్ తెలిపింది. గాజా ఉత్తరభాగంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని సివిల్ డిఫెన్స్ అధికార ప్రతినిధి తెలిపారు. అలాంటి వారి ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసు కుంటోందని ఆరోపించారు. ఫిబ్రవరి 29న సైతం గాజాలో ఇదే తరహాలోని దాడి జరిగిన విషయం తెలిసిందే. మానవతా సాయం కోసం ఎదురు చూస్తున్న వారిపై ఇజ్రాయెల్ వైమానిక దాడి జరపడం తోపాటు కాల్పులకు దిగడంతో 104మంది మరణించారు. 760 మంది గాయ పడ్డారు. తొలుత వైమానిక దాడి జరిపిన ఇజ్రా యెల్ సైన్యం ఆ తరువాత ట్రక్కుల వద్ద ఆహారపదార్థాల కోసం ఎగబడిన వారిపై కాల్పులు జరిపిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మరోవైపు దాదాపు200టన్నుల ఆహార పదార్థాలతో సిప్రస్ నుంచి ఓ భారీనౌక బయలు దేరినట్లు ఎన్‌జీఓ వరల్డ్ కిచెన్‌సెంటర్ తెలిపింది. దాదాపు 60గంటల్లో అది గాజాకు చేరుకుంటుందని పేర్కొంది. స్వయంగా తమసిబ్బందే వాటిని పంచి పెడతారని చెప్పింది. 2023 అక్టోబర్ 7దాడికి ప్రతికారంగా ఇజ్రాయెల్ చేపట్టిన పోరువల్ల గాజాలో వేలాది భవనాలు ధ్వంసమైనట్లు ఐరాస తెలిపింది. వాటి శిథిలాలను తొలగించేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది. మరోవైపు ఆయుధ ప్రయోగాలవల్ల శిథిలమైన భవనాల నుంచి ప్రమాదం పొంచి వుంటుందని ప్రజలను అప్రమత్తం చేసింది.

# ఆర్థిక సలహాదారుడికి పాలస్తీనా ప్రధాని పదవి!



**రామల్లా(వెస్ట్‌బ్యాంక్), మార్చి 15:** పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ తనకు సుదీర్ఘకాలంగా ఆర్థిక సలహాదారుగా చేసిన సన్నిహితుడిని తదుపరి ప్రధానిగా నియమించారు. అమెరికా ఇప్పటికే పాలస్తీనాలో సంస్కరణలు రావాలన్న ఒత్తిళ్లను అనుసరించి ఆర్థికరంగంలో అపారమైన అనుభవం ఉన్న మహమ్మద్ ముస్తఫాను నియమించింది. అమెరికాలో ఉన్నత చదువులు చదువుకున్న ఆర్థికవేత్త, రాజకీయ స్వతంత్ర నేత ఇపుడు ఇజ్రాయిల్ ఆక్రమించిన వెస్ట్‌బ్యాంక్ గాజాపాలనా వ్యవహారాలు చూస్తారు. రాష్ట్ర హోదా ఏర్పడేముందు పాలస్తీనా అధ్యక్షుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌లో సభ్యుడిగా ఉన్న ముస్తఫాకు ఉన్న అపారం అనుభవం కారణంగానే ఆయన్ను నియమించారని తెలుస్తోంది. ఇజ్రాయిల్‌పై దాడి అనంతరం ప్రధానిగా ఉన్న మహ్మద్ గత ఫిబ్రవరిలో తన పదవికి రాజీనామా చేసారు. మరోవైపు యుద్ధానంతరం గాజాలో ఎలాంటి పరిస్థితులు ఎంటాయోనని అమెరికా ఎప్పటి నుంచో అంచనా వేస్తోంది. అమెరికా ఒత్తిళ్లతోనే అధ్యక్షుడు ఈ నిర్ణయం తీసుకున్నారని అంచనా. అయితే కొత్తప్రధాని అధికారాలు ఇజ్రాయిల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో చాలాపరిమితంగానే ఉంటాయి. ధ్వంసం అయిన గాజాస్ట్రిప్ పునర్నిర్మాణం, పలు వ్యవస్థల్లో సంస్కరణల బాధ్యతలను ప్రధానికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. 2014లో గాజాపై ఇజ్రాయిల్ దాడి తర్వాత పునిర్నర్మాణ పనుల్లో ముస్తఫా భాగం అయ్యారు. 2007 నుంచి గాజాస్ట్రిప్ హమాస్ నియంత్రణలోకి వెళ్లింది. వెస్ట్‌బ్యాంక్ పాలస్తీనా అథారిటీ అధికారంలో ఉంది. ఇక గత అక్టోబరు ఏడున ఇజ్రాయిల్‌పై హమాస్‌జరిపిన మారణకాండలో 1200 మంది చనిపోయారు. సుమారు 250 మందిని మిలిటెంట్లు బందీలుగా చేసుకున్నారు. దీనితో గాజాపైఇజ్రాయిల్ భీకరంగా విరుచుకుపడుతోంది. ఇప్పటివరకూ ఆదేశ బలగాలు జరిపిన దాడుల్లో 31వేలమందికిపైగా పాలస్తీనా ప్రజలు మృతి చెందారు.

# ప్రధాని మోడీ కోయబంత్తూరు ర్యాలీకి అనుమతి



**చెన్నై, మార్చి 15:** కోయంబత్తూరులో ప్రధాని మోడీ ఎన్నికల రాలీకి అనుమతించని తమిళనాడు పోలీసులకు మద్రాసు హైకోర్టు ర్యాలీకి అనుమతించాలని ఆదేశించింది. ప్రధానిమోడీ సాయంత్రం నాలుగు గంటలకు కోయంబత్తూరులో సోమవారం ర్యాలీ నిర్వహించాల్సి ఉంది. శాంతిభద్రతల సమస్యలు వస్తాయని పోలీసులు శుక్రవారం ఉదయం ర్యాలీకి అనుమతిని నిరాకరించారు. అంతేకాకుండా పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయని అందువల్ల అనుమతించడం సాధ్యంకాదని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలకు కూడా అనుమతి ఇవ్వలేదని, ఎవరినీ టార్గెట్ చేసుకుని ఇలా అనుమతులు నిరాకరించడంలేదని ఎవ్వరికీ అనుమతించలేదని స్పష్టం చేసింది. అయితే ప్రధాని మోడీ నిర్వహించే ర్యాలీలకు రాష్ట్ర పోలీసులపాత్ర తక్కువే ఉంటుందని,ప్రధానికి స్పెషల్ ప్రొటెక్షన్‌గ్రూప్ భద్రత పర్యవేక్షణలో ఉంటారని కోర్టు ప్రశ్నించింది. అయితే ఎస్పీజీతోపాటే రాష్ట్ర పోలీసులకు కూడా సమాన బాధ్యత ఉంటుందని స్పష్టం చేసినప్పటికీ ర్యాలీకి అనుమతించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. 2024 లోక్‌సభ ఎన్నికలదృష్ట్యా ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలపై ఎక్కువ దృష్టిపెట్టారు. ఒక్క బిజెపి పార్టీకే 370 సీట్లు రావాలని అదే ఎన్డీయే కూటమికి 400 సీట్లకుపైగా సాధించాలన్న లక్ష్యంతో ఉన్న ప్రధాని మోడీ, బిజెపిలు రెండూ కూడా దక్షిణాది రాష్ట్రాలపై ఫోకస్ పెంచాయి.

# రష్యా అధ్యక్ష ఎన్నికల కోసం కేరళలో పోలింగ్!

**తిరువనంతపురం, మార్చి 15:** రష్యా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా కేరళలోనూ పోలింగ్ కొనసాగుతోంది. రష్యా అధ్యక్ష ఎన్నికలకు శుక్రవారం పోలింగ్ ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే ఎన్నికల కోసం మనదేశంలో కేరళలోపోలింగ్ ఏర్పాట్లు చేశారు. ఈ రాష్ట్రంలో నివసించే రష్యన్ పౌరులు ఇక్కడి నుంచి అధ్యక్ష ఎన్నికల్లో తమ ఓటు హక్కు వేసేందకు వీలుగా దీన్ని ఏర్పాటు చేశారు. తిరువంతపురంలోని రష్యన్ హౌస్ (ఆనరరీ కాన్సులేట్ ఆఫ్ రష్యన్ ఫెడరేషన్‌లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ పౌరులు ఈ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని హౌస్ డైరెక్టర్ రతీశ్ నాయర్ తెలిపారు. 'రష్యా అధ్యక్ష ఎన్నికలకు కాన్సులేట్‌లో పోలింగ్ నిర్వహించడం ఇది మూడోసారి. ఇక్కడ స్థిరపడిన రష్యన్ పౌరులు, పర్యటకుల కోసం దీన్ని ఏర్పాటు చేశాం. ఇక్కడి నుంచే కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు పౌరులు ఉత్సాహం చూపిస్తుండటం ఆనందంగా ఉంద్హి' అని ఆయన వెల్లడించారు. మార్చి 17 వరకు రష్యా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. ఈఎన్నికల్లో అధ్యక్షుడు పుతిన్‌కు ప్రత్యర్థులుగా కేవలం ముగ్గురు అభ్యర్థులనే అక్కడి కేంద్ర ఎన్నికల కమిషన్ అనుమతించింది. లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి చెందిన లియోనిడ్ స్లట్ స్కీ, న్యూ పీపుల్ పార్టీ వ్లాదిస్లవ్ దవాంకోవ్, కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన నికోలే్య్ ఖిరతోనోవ్ పోటీలో ఉన్నారు. ఈ ముగ్గురూ క్రెమ్లిన్ అనుకూలురే అని తెలుస్తోంది. వ్లాదిమిర్ పుతిన్ రెండు దశాబ్దాలకు పైగా అధికారంలో కొనసాగుతున్నారు.

# ఆందోళనకు గురిచేస్తోన్న భారత పౌరసత్వ సవరణ చట్టం

## నిశితంగా పరిశీలిస్తున్నాం: అమెరికా కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్, మార్చి 15:** పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) అమలు కోసం భారత్ ఇటీవల జారీ చేసిన నోటిఫికేషన్‌పై అగ్రరాజ్యం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ అంశం తమను ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొంది. దీన్ని ఎలా అమలు చేయనున్నారో నిశితంగా పరిశీలిస్తున్నామని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ గురువారం అన్నారు. 'మార్చి 11న వచ్చిన సిఎఎ నోటిఫికేషన్‌పై మే ఆందోళన చెందుతున్నాం. దీన్ని ఎలా అమలు చేయనున్నారో నిశితంగా గమనిస్తున్నాం. మత స్వేచ్ఛ, చట్ట ప్రకారం అన్ని వర్గాల వారిని సమానంగా చూడడం ప్రజాస్వామ్య మూలసూత్రం' అని విలేకరులుఅడిగిన ఓప్రశ్నకు మిల్లర్ సమాధానమిచ్చారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు వీలుగా కేంద్రం సిఎఎ–2019ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

దీనికి 2019లోనే పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదం కూడా లభించాయి. కానీ, విపక్షాల ఆందోళనలు, దేశ్యాప్తంగా నిరసనల కారణంతో దీన్ని వెంటనే అమల్లోకి తీసుకురాలేదు. తాజాగా సార్వత్రిక ఎన్నికలకు ముందు దీని అమలు విధివిధానాలను పేర్కొంటూ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని వల్ల ముస్లింల పౌరసత్వం పోదని కేంద్రం స్పష్టం చేసింది.

# అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారు

## పురావస్తు, మ్యూజియంశాఖ ముఖ్యకార్యదర్శి వాణీమోహన్



విజేతలకు బహుమతులు అందిస్తున్న వాణీమోహన్

**విజయవాడ, మార్చి 15, ప్రభాతవార్త :** మారుతున్న సమాజానికి అను గుణంగా పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిం చటం శుభపరిణామమని పురావస్తు, మ్యూజియంశాఖ ముఖ్యకార్యదర్శి వాణీమోహన్ అన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఏపి ఎన్జిఓ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 13, 14తేదీల్లో రాష్ట్రప్రభుత్వ మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక, క్రీడాపోటీలు నిర్వహించారు. ఈపోటీల విజేతలకు శుక్రవారం బహుమతి ప్రధానం చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన వాణీమోహన్ ప్రసంగిస్తూ గత మూడు దశాబ్దాలుగా అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ఆర్ధికంగా సామాజికంగా ఎంతో అభివృద్ధి సాధించారని కొనియాడారు. గతంలో ఉన్న లింగబేధాలు ఇప్పుడు లేవని, ప్రస్తుత తరం మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో పురుషులతో పోటీపడుతున్నారని తెలిపారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగంలో మహిళాశక్తికి తిరుగులేదని నిరూపిస్తున్నారని ప్రశంసించారు. గతంలో మహిలళకు వివాహం చేయాలంటే తల్లిదండ్రులు ఎంతో ఇబ్బంది పడేవారని ప్రస్తుతం పరిస్థితి అందుకు

పూర్తి భిన్నంగా మరిందని గుర్తుచేసారు. యువతులకు వివాహం విషయంలోనూ తల్లిదండ్రులు స్వేచ్ఛనిస్తుండటం శుభపరిణామమన్నారు. మగపిల్లలను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాల్సిన బాద్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఎన్జిఓ మహిళా విభాగం అధ్యక్షులు వి.నిర్మలకుమారి, ఏపిఎన్జిఓ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు కె.వి.శివారెడ్డి, రాష్ట్రప్రభుత్వ సలహాదారు ఎన్.చంద్రశేఖరరెడ్డి, అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు ఏ.విద్యాసాగర్, జిల్లా కార్యదర్శి యం.డి.ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# వేదోక్తంగా శ్రీ వల్లీదేవసేనసమేత సుబ్రహ్మణ్యస్వామివార్ల కళ్యాణోత్సవం



దుర్గమ్మకు శ్రీచక్రానికి కుంకుమ పూజ నిర్వహిస్తున్న పండితులు

**ఇంద్రకీలాద్రి, మార్చి 15, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీసదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవాన్ని శుక్రవారం అర్చకస్వాములు వేదోక్తంగా నిర్వహించారు. మార్గశిరమాసం శుద్ద షష్టి సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవంలో ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను నూతన వధూవరులుగా ముస్తాబు చేసిన అనంతరం అప్పటికే చక్కటి పూల అలంకరణతో చూడముచ్చటగా వున్న వేదికపై శ్రీ స్వామి అమ్మవార్లను వేంచేపు చేసి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మాంగళ్యధారణ, తలంబ్రాల వేడుక తదితర కళ్యాణ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్ద ప్రసాద వితరణ చేశారు.

**- దుర్గమ్మ సేవలో ఉపముఖ్యమంత్రి:** దుర్గమ మ్మను శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆయన దుర్గమ్మ దర్శనం చేసుకున్న తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఒ, చైర్మన్లు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మకు బంగారు కాసులపేరు కానుక:** అమ్మలగన్నయమ్మ బెజవాడ దుర్గమ్మకు విజయవాడకు చెందిన గంధం రాకేష్, ఆయన కుటుంబసభ్యులు శుక్రవారం 43 గ్రాముల బరువైన బంగారు కాసుల పేరును ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఒ కెఎస్ రామారావులకు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఒ, చైర్మన్లు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- వేదపాఠశాలలో మెరుగైన సౌకర్యాలు:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేదపాఠశాలను ఇఒ కెఎస్ రామారావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వేదపాఠశాలలో వేదవిద్య అభ్యాసం, విద్యార్థులకందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ చలువ పందిళ్ళు, తదితర మెరుగైన వసతులు కల్పించడానికి అవసరమైన పనులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వేదపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**- శుక్రవారం భక్తుల రద్దీ:** శుక్రవారం సందర్భంగా దుర్గమ్మను పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి దరి శ్ంచుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఇఒ పరిశీలించారు. నిత్య ఆర్జితసేవలైన శ్రీ స్వామివారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, తదితర సేవల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదరికం లేని మంగళగిరి నా కల: గెలిచాక పేదలకు 20 వేల ఇళ్లు

## ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పూర్తి హక్కులతో పట్టాలు

## నేను ఉండవల్లిలోనే ఉంటా.. మా ఇంటి తలుపులు ఎపుడూ తెరిచేఉంటాయి: లోకేష్

## పార్టీలోకి భారీగా చేరికలు: మంగళగిరిలో కొనసాగుతున్న వలసలు



**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరిని నెం:1గా తీర్చిదిద్దటమే లక్ష్యమని టిడిపి జాతీయ ప్రధానకార్యదరినశ నారా లోకేష్ అన్నారు.. నియోజకవర్గంలో తాజాగా వలసలు ఊపందుకున్నారు. తాజాగా మంగళటిరి పట్టణం, 16,19,20 వార్డులు చెందిన 75కుటుంబాలు, ఆత్మకూరుకుచెందిన 25 కుటుంఆలు టిడిపిలోచేరాయి.. వీరందరికీ లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళగిరికి చెందిన కొదమల సైమన్ ఆధ్వర్యంలో జొన్నాదుల శివశంకర్, సాయి ప్రసాద్, చిక్కా బాలసూర్య కుమార్, వాకా మాధవ్ ఆధ్వరనయంలో 70కుటుంబాలు, బట్టు శివానందశాస్త్రి , చెల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో దామర్ల శివశంకర్, వీరస్వామితోపాటు 25కుటుంబాలు, ఆత్మకూరు నుంచి పులివర్తి సుందరయ్య ఆధ్వర్యంలో వేమూరి మోహన్, కంభంపాటి చందు, కుపంటి ప్రేమ్కుమార్ప, వేమూరి ప్రభుదాస్తోపాటు 30కుటుంబాలు శుక్రవారం లోకేష్ సమక్షంలో పార్టీలోచేరాయి. ఈ కార్యక్రమంలో నియోజకవరనగ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ అధ్యక్షుడు తోట పార్ధసారధి, మంగళగిరి పట్టణ, రూరల్ ప్రధాన కార్యదర్శులు రియాజ్,మల్లవరపు వెంకట్, మంగళగిరి పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**ఓడినా ప్రజల్లోనే ఉండి సేవచేస్తున్నా: లోకేష్** ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో నేను 18 రోజుల ముందు మంగళగిరికి వచ్చానని, ఓడిపోయినా ప్రజల్లోనూ ఉంటూ సొంత నిధులు వెచినచంది సేవ చేస్తున్నానని అన్నారు. మంగళగిరిలో వరుసగా రెండుసార్లు వైసిపిని గెలిపించినా కనీసం మంచినీళ్ల కూడ ఇవ్వలేదన్నారు. నేను చిరు వ్యాపారులకు నాలుగేళ్లుగా తోపుడు బండ్లు ఇస్తుంటే, వారు ఎన్నికల కెసం ఇపుడు ఇస్తున్నారని అన్నారు. పాదయాత్ర చేసే సమయంలో కూడ నా మనసు మంగళగిరిలోనే ఉందన్నారు. చంద్రబాబు 'జయహో బిసి' సభలోహామీ ఇవ్వగానే ఇపుడు యు1 జోన్ను ఎత్తేశారన్నారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్లుకట్టుకున్న వారికి పట్టాలు ఇవ్వాల్సి ఉందని, రెండు నెలల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరికీ ఇళ్లపట్టాలు ఇవ్వటమే కాకుండా నియోజకవర్గవంలో ఇల్లులేని పేదలకు 20 వేల పక్కాఇళ్లనిర్మిస్తామని లోకేష్ తెలిపారు.. రెండుసార్లు ప్రజలు, ఆర్కేను గెలిపించారని, కానీ ఆయన ఇల్లు ఎక్కడుందో ఎవరికీ తెలియదు అని అన్నారు. నేను ఉండవల్లిలోనే ఉంటా అని, మా ఇంటి తలుపులు ఎపుడు తీసే ఉంటాయన్నారు.మన నాయకులు కూడ అందుబాటులోఉంటారని లోకేష్ తెలిపారు. మంగళగిరిని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే మాస్టర్ ప్లాన్ నా వద్ద ఉందన్నారు. ఈ సారి నాకు అవకాశం ఇవ్వండి , మీ రుణం తీర్చుకుంటానని లోకేష్ పేర్కొన్నారు. జగన్మోహన్రెడ్డి పాలనలో నిత్యావసర వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగిపోయానని, బులుగు బటన్ నొక్కి 10 రూపాయలు అకౌంట్లో వేసి ఎర్రబటన్తో వంద కొట్టేయటం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య అని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దేందుకే మూడు పార్టీల కలయిక

## - టిడిపి, జనసేన, బిజెపి నేతల స్పష్టీకరణ

**జగ్గయ్యపేట, మార్చి 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ యంత్రాంగంలోని అన్ని వ్యవస్థలను నాశనంచేసిన జగన్మోహనరెడ్డి పరిపాలనను సాగనంపేందుకు, రాష్ట్ర భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీలు ఈ ఎన్నికల్లో కలిసి పోటీచేస్తున్నట్లు ఆయా పార్టీల నేతలు స్పష్టంచేశారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీశేషాచల వెంకటేశ్వరస్వామి కళ్యాణ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మూడు పార్టీల సమాయత్త, సంఘీభావ సమావేశంలో ఎన్టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ, జగ్గయ్యపేట ఇన్ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), బిజెపి సీనియర్ నేతలు కీసర రాంబాబు, మన్నె శ్రీనివాసరావు, జనసేన నేతలు ఈమని కిషోర్, బాడిశ మురళీకృష్ణ, టిడిపి నేతలు మేకా వెంకటేశ్వర్లు, ముల్లంగి రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈనెల 17వ తేదీన పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో జరుగనున్న ఉమ్మడి సభకు భారీ ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని విజ్ఞప్తిచేశారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమికి ప్రజలు పట్టం కట్టనున్నట్లు జాతీయ మీడియా సంస్థలు అంచనా వేస్తుండటంతో తాడేపల్లి ప్యాలెస్లోవున్న వారి వెన్నులో వణుకు మొదలైందన్నారు. జగన్మోహనరెడ్డి అక్రమ, అవినీతిపాలన ముగింపు దశకు చేరిందన్నారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు కట్టా వెంకటనరసింహారావు, వడ్లమూడి రాంబాబు, అమ్మనబోయిన రాణి, నాయని రజిని, టిడిపి కౌన్సిలర్లు, నాయకులు, జనసేన, బిజెపి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో డ్రాగన్ సాగుకు రూ.2.50 లక్షలు

## రైతులకు కేంద్ర ప్రోత్సాహం

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** తెలంగాణలో డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహకాన్ని కేంద్రం అమలు చేస్తోంది. ఔషధ గుణాలు ఉన్న డ్రాగన్ పంట సాగును ప్రోత్సహించడంపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. ఇందుకు గాను డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహం అందించనుంది. ఉపాధి హామీ పథకం ద్వారా మూడేళ్ల పాటు 2.50 లక్షల రూపాయల చొప్పున రైతులకు ప్రోత్సాహం ఇస్తోంది. అంతేకాకుండా ఈ పథకంపై రైతులకు అన్ని విధాలుగాను అవగాహన కల్పించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. కాగా దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ఇటీవల విడుదల చేసింది.

# అండగా ఉండాల్సిన అన్నే హంతకులకు రక్షణగా ఉన్నాడు

## చెల్లెళ్ల మీద ఎన్ని అభాండాలు వేసినా తట్టుకున్నాం

## సునీత చేస్తున్న న్యాయ, ధర్మ పోరాటానికి నేను అండగా ఉంటా

## ఆస్తి కోసం, అంతస్తు కోసం కాదు న్యాయం కోసం జరుగుతున్న పోరాటం : పిసిసి చీఫ్ షర్మిల



**కడప, ప్రభాతవార్తబ్యూరో, మార్చి 15:** చెల్లెళ్లకు అండగా ఉండాల్సిన అన్ననే హంతకులకు రక్షణగా ఉన్నాడని, కానీ సునీత చేస్తున్న న్యాయ ధర్మ పోరాటానికి నేను అండగా ఉంటానని వైఎస్ షర్మిల అన్నారు.కడప కేంద్రంలోని జయరాజ్ గార్డెన్ నందు మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా జరిగిన స్మారకోత్సవ, జ్ఞాపకార్థ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హాజరు అయ్యారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, తేదేపా, భాజాపా నాయకులు, వివేక అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ వివేకా ఒక మంచి మనిషి అని వివేకాది అద్భుతమైన వ్యక్తిత్వం అని అందరికీ సహాయపడే గుణం వున్న వారని, సునీత నేను కలిసే పెరిగామని, సహాయం అని అడిగితే వెంట పెట్టుకుని మరి తీసుకొని సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా ఉండేవారని అన్నారు. చిన్నాన్న నన్ను ఆఖరిగా కలిసినప్పుడు ఎంపీగా పోటీ చేయాలని అడిగాడని, నేను వద్దు అన్నా వినకుండా నన్ను ఒప్పించుకొని మరి వెళ్ళాడనీ షర్మిల అన్నారు. చిన్నాన్న చనిపోయి ఐదేళ్ళు గడిచిందనీ ఇప్పటికీ చిన్నాన్న మరణం నమ్మలేని నిజం అని రాజకీయ విష సర్పాల కోరల్లో చిక్కుకున్నారని అన్నారు. క్రూరాతి క్రూరంగా హత్య చేశారని, దారుణం నరికి చంపారని, వివేకా సమాజంలో పెద్ద మనిషి, వైఎస్ఆర్కి ప్రియమైన తమ్ముడు, అలాంటి వ్యక్తి హత్య విషయంలో ఇప్పటికీ న్యాయం జరగలేదనీ, ఈనాటికీ శిక్ష పడలేదని, అంతటి వ్యక్తికే న్యాయం జరగలేదు అంటే సమాజంలో మిగతా వారి పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు దోషులను గుర్తించలేదని, చిన్నాన్న హార్ట్ ఎటాక్తో చనిపోయారు అని చెప్పారని, సాక్షి కూడా ఇదే విధంగా కవరేజ్ ఇచ్చింది అని ఇక్కడకు వస్తేగాని అసలు విషయం తెలియలేదు అన్నారు. హత్య ఎవరు చేశారో అప్పుడు తెలియదు, కానీ ఇప్పుడు అన్ని విషయాలు తెలుసు, బంధువులే హత్య చేశారు అని అందరికీ తెలుసు, అందరూ వేలు ఎత్తి వీళ్ళే అని చూపుతున్నా చర్యలు లేకపోగా కేసు ముందడుగు పడలేదన్నారు.

అన్న అని పిలిపించుకున్న వాడే హంతకులకు రక్షణగా ఉన్నాడనీ, అందుకే ఇవ్వాల్టి వరకు చిన్నాన్న విషయంలో న్యాయం జరగలేదన్నారు. వివేకా హత్యతో సునీత, సౌభాగ్యమ్మ ఇద్దరికీ నష్టం జరిగిందని వారికి న్యాయం చేయాల్సింది పోయి సునీత హత్య చేసింది అని చెప్పున్నారన్నారు. మీరు ఒకసారి అద్దం ముందు నిలబడండి మీ మనస్సాక్షి ఏం చెప్తుంది చూడండి అన్నారు.



# ప్రచార రథంపై సొమ్మసిల్లిన పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, మార్చి 15 ప్రభాతవార్త** పుట్టపర్తి టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి శుక్రవారం మండల కేంద్రమైన కొత్తచెరువులో మధ్యాహ్నం ప్రచార రథంపై ఎండ తీవ్రతకు సొమ్మసిల్లి పడిపోయింది.మొదటి రోజు ప్రచారంలో భాగంగా కేశాపురం సరిహద్దులో నుండి ప్రచార రథం పై కొత్తచెరువు చేరుకున్న ఆమె సొమ్మసిల్లి పడిపోవడంతో పక్కనే ఉన్న మామ పల్లె రఘునాథ్రెడ్డి సూచన మేరకు భర్త వెంకట కృష్ణకిషోర్ రెడ్డి తన చేతుల మీదకు తీసుకున్నారు. విద్యాసంస్థలు,ఇంటికే పరిమితమైన ఆమె ఒక్కసారిగా ఎన్నికల ప్రచారం చేసి ఎంత తీవ్రతను తట్టుకోలేని స్థితిలో నిరసించి సొమ్మసిల్లినట్లు తెలుస్తున్నది. సొమ్మసిల్లి పడిపోయిన ఆమె కొంతసేపు విశ్రాంతి తీసేకొన్న వెంటనే ప్రచార రథం ఎక్కి బుక్కపట్నం, జానకంపల్లి, కర్ణాటకనాగేపల్లి. పుట్టపర్తి, బ్రాహ్మణపల్లి మీదుగా సూపర్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి సమీపంలో ఉన్న స్వగృహానికి చేరుకున్నారు. సోమ్మసిల్లిన సింధూరరెడ్డి పరిస్థితిని చూపి అక్కడున్న నాయకులు కార్యకర్తలు కొంత అందోనలకు గురైయ్యరు.

# బైరెడ్డి రాజశేఖరరెడ్డి కుమార్తె శబరి టిడిపిలో చేరిక

## - సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు



బైరెడ్డి శబరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబునాయుడు

**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లాకు చెందిన పలువురు నేతలు టిడిపిలో చేరారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సమక్షంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కుమార్తె బైరెడ్డి శబరితోపాటు పలువురు టిడిపిలో చేరారు.. వీరికి పసుపు కండువా కప్పి చంద్రబాబు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. కార్యక్రమంలో బైరెడ్డితోపాటు నంద్యాల జిల్లా టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అధికారమే.. ప్రజా అధికార పార్టీ లక్ష్యం

## : పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మూలింటి సుదర్శనమ్

**విజయవాడ, మార్చి 15, ప్రభాత'వార్త' :** ప్రజల చేతికి అధికారమిచ్చి వారి అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తూ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలు చేయడమే తమ లక్ష్యంగా ప్రజా అధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మూలింటి సుదర్శనమ్ తెలిపారు. పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని శుక్రవారం విజయవాడ ప్రెస్క్లబ్లో నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేటి రాజకీయపార్టీల వైఫల్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రజా అధికార పార్టీని స్థాపించామని, ఉత్తర ప్రదేశ్లోని బహుజన సమాజ్ పార్టీని నిర్మించి అక్కడ బహుజనులకు రాజ్యాధికారం చేతుల్లో పెట్టిన కాన్షీరాం స్ఫూర్తితో ఆయన జయంతి రోజున పార్టీని ఆవిర్భవిస్తున్నా మన్నారు. రాష్ట్రాన్ని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి రెండేరెండు వర్గాలు, రెండు సామాజిక కులాలు మాత్రమే పరిపాలిస్తున్నాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం పుటలకు పరిమితం చేసి, బడుగు, బలహీనవర్గాలవారికి తాయిలాల పేరు చెప్పి మోసగిస్తు రాజకీయాన్ని వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. ఎల్కెజి నుండి పిజి వరకు ఉచిత విద్య, ఉచిత వైద్యం కల్పిస్తామన్నారు. నిరుద్యోగసమస్యకు శాశ్వత పరిష్కారం చేపడతామన్నారు. మహిళా సాధికారత, వ్యవసాయ రంగం ఆధునీకరణ, వంటి ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి చూపుతామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి లామ్ జైబాబు, ముప్పసాని సుధాకర్, రత్నప్రదీప్, ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ జయరాం, డా కెఎస్ఎంవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మూలింటి సుదర్శనమ్

# గెజిటెడ్ హోదా కోసం ఎదురుచూపులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపి ఎళ్లు గడుస్తున్న పశువైద్య పశు సంవర్ధక శాఖ లో పనిచేస్తున్న వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించక పోవడంపై మనోవేదన చెందుతున్నారు. నూతనంగా 2020 పిఆర్సిలో 146 జిఓ ద్వారా మల్టిజోన్ పోస్టుగా ఆమోదం పొంది నటువంటి వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, వీరు అర్హులేనని పశువైద్య, పశుసంవర్ధశాఖ డైరెక్టర్, పశువైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరికి, మంత్రి వర్యులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే లేక అందజేశారు.

ప్రభుత్వంపై ఎలాంటి భారం పడని సమానవేతన ఫేస్కె ల్లో జీతభత్యాలు పోందినప్పటికి వేరే శాఖలలో గెజిటెడ్ స్థాయి ఉండి ఈ శాఖలో లేక పోవడం వలన ఈ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 211 మంది వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులు పశుశైద్య పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్నారు.

# రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓటు నిర్ణయం తీసుకోండి

## ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్నెన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు జరిగాయని, విప్లవాత్మక-చారిత్రాత్మక పనులు చేపట్టి వాటిని పూర్తిచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని తిరిగి సిఎంను చేయాలని, జగ్గయ్యపేట నియోజకవర్గంలో సైతం జరిగిన అభివృద్ధిని చూసిన తర్వాతనే ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఊరచెరు వ్వను దాదాపు రూ.5 కోట్ల నిధులతో ఆధునీకరించి, ట్యాంక్బండ్ మాదిరిగా సుందరీకరణచేస్తూ చేపట్టిన పనులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఉదయభాను ప్రారంభించారు. అలాగే మండలంలోని తిరుమలగిరి, రావిరాల, బూదవాడ గ్రామాల్లో జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల హక్కుపత్రాలను ఉదయభాను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామసీమల్లో పట్టాల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుగుతోందని సంతోషం వ్యక్తంచేశారు. జగ్గయ్యపేట ఊరచెరువును ఆధునీకరించిన అనంతరం దానికి "గౌతమ సరోవరం" అని నామకరణ చేయటం అభినందనీయమని మున్సిపల్ కౌన్సిల్ను అభినందించారు. మండలంలోని తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో రూ.33 లక్షలతో షెడ్లు, రూ.24 లక్షలతో కళ్యాణ మండపం, రూ.10 లక్షలతో ఫూట్రోడ్మ ముఖద్వార నిర్మాణం ఆలయ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతాయంటూ ఆయా పనులకు శుక్రవారం శంకుస్థాపనచేశారు. కాగా మునేటి ముంపుతో పంటలు నష్టపోయిన తెలంగాణా రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు తాను చేసిన కృషి ఫలించిందని, పోలంపల్లి డ్యామ్ వద్ద వర్షాల, వరదల వల్ల నష్టాలు రాకుండా రూ.1.82 కోట్లతో చేపట్టిన పనులకు తెలంగాణా రైతులు అడ్డుపడుతుంటే గత టిడిపి ప్రభుత్వం పట్టించుకోలేదని వివరించారు. పెద్దమండవ గ్రామానికి చెందిన 51 మంది తెలంగాణా రైతులకు రూ.55 లక్షల పరిహారం చెక్కును సిఎం జగన్మోహనరెడ్డి తోడ్పాటుతో బ్యాంక్లో జమచేయటం జరిగిందన్నారు. రూ.3.50 కోట్లతో చేపట్టిన టిటిడి కళ్యాణ మండపం పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని ఇది జగ్గయ్యపేట పట్టణవాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.



తిరుమలగిరిలో జగనన్న ఇండ్ల పట్టాలు పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

**రాంకో సిమెంట్స్ మంచినీటి ప్లాంట్ ప్రారంభోత్సవం :** జగ్గయ్యపేట మండలం రావిరాల గ్రామ ఎస్సి కాలనీలో రాంకో సిమెంట్స్ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన మంచినీటి ప్లాంట్, మూడు కిలోమీటర్ల డొంకరోడ్డును ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, యువనేత వెంకటకృష్ణప్రసాదు ప్రారంభించారు. కార్యక్రమంలో రాంకో యాజమాన్య ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

కాగా మండలంలోని రామచంద్రునిపేట గ్రామంలో రూ.75 లక్షలతో షేర్మహ్మద్పేట గ్రామం నుండి నిర్మించిన రోడ్డు, రూ.3.60 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ, పంచాయితీ భవనాలను ఉదయభాను ప్రారంభించారు.


11లో

## యలమంచిలి శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ వీరభద్రస్వామి ఆలయ పునర్నిర్మాణం

సిజిఎఫ్ ఫండ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఎంప్లాయిస్ ఎడ్యుకేషన్ హెల్త్ -మెడికల్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా రూ.20లక్షలు ఫండ్ విడుదల -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

## ఉత్తరాంధ్ర జనసేనకు వెలమ గండం

బీసీ వెలమలను కాదని ఓసీ కాపులకు పెద్దపీట -ఉత్తరాంధ్రాలో మెజారిటీ కులమైన వెలమలకు ఒక్కసీటు ఇవ్వని జనసేన -జనసేన పొత్తు కారణంగా ఇద్దరు టీడీపీ వెలమలకు సీట్లు రాకపోవడంతో ఆగ్రహం -జనసేన పోటీ చేసిన దగ్గర ఓటు వేయవద్దంటున్న వెలమ పెద్దలు

విశాఖసిటీ, మార్చి 15 ప్రభాతవార్త

కుల సమీకరణల్లో జనసేన పై ఉత్తరాంధ్రాలో మెజారిటీ కులస్థులైన కొప్పుల వెలమలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనసేన టికెట్లులో మార్పుల చేసి వెలమలకు అవకాశం ఇవ్వకపోతే ఆపార్టీ అభ్యర్థులకు ఓటేసిదేలేదని జనసేన అభ్యర్థులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉత్తరాంధ్రా జిల్లాలో విజయనగరం పరిధి నెల్లిమర్ల, విశాఖ పరిధిలోని విశాఖ దక్షిణ, అనకాపల్లి పరిధిలోని పెందుర్తి,అనకాపల్లి, యలమంచలి స్ధానాలు పొత్తులో భాగంగా జనసేనకు దక్కాయి. ఆ సీట్లు అభ్యర్థుల ఎంపికలో జనసేన వెలమలకు ఎక్కడా అవకాశం కల్పించలేదు. దాని వలన కంటే జనసేనకు సీట్లు కేటాయించడం వల్ల వెలమసామాజిక వర్గానికి చెందిన ఇద్దరు ప్రముఖులకు సీట్లు గల్లంతు అయ్యాయి. అదే ఇప్పుడు ఉత్తరాంధ్రలో జనసేనకు పెద్దసమస్యలగా మారింది.

**ఐదుగురిలో ముగ్గురు ఓసీకాపులే ....**

ఉత్తరాంధ్రా నుంచి జనసేన సీట్లు పొందిన ఐదుగురిలో ముగ్గురు ఓసీ తెలగకాపులు కావడం సమస్యగా మరింది. ఉత్తరాంధ్రలో వుండే బీసీ లైన తూర్పు కాపులను దూరంగా పెట్టి మిగతా 8లో

## నేడు కాంగ్రెస్ సభ

### హాజరుకానున్న సీఎం రేవంత్



విశాఖసిటీ, మార్చి 15 ప్రభాతవార్త

ఏపీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్‌లో జరుగుతున్న నాయసాధన సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. బహిరంగ సభలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్‌ను ప్రకటిస్తారు. ఆయనతోపాటు ఏపీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మాణిక్కం ఠాగూర్, ఏపీసీసీ చీఫ్ షర్మిల ఈ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. రేవంత్ ముఖ్యమంత్రి అయ్యాక ఏపీకి వెళ్లడం ఇదే తొలిసారి. రేవంత్ వైసీపీ, టీడీపీ. బీజేపీలను లక్ష్యంగా చేసుకుని ప్రసంగిస్తారని తెలిసింది. ఈ బహిరంగ సభలో జాతీయ కాంగ్రెస్ నేతలతో పాటు ఏపీ,తెలంగాణ, నేతలు కూడా పాల్గొనున్నారు. ఈ సందర్భంగానే కాంగ్రెస్ ఏపీ మ్యానిఫెస్టోను విడుదల చేసే అవకాశముంది. పీసీసీ మాజీ అధ్యక్షుడు మిగతా 8లో

## నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలంలో పూర్తిగా తుడిచి పెట్టుకుపోతున్న వైసీపీ..



10లో

## విశాఖ పోలీస్ శాఖలో అవినీతి కంపు


10లో

## తారురోడ్డు నిర్మాణానికి డిప్యూటీ సీఎం శంకుస్థాపన

అభివృద్ధి నాడు రాజశేఖర్‌రెడ్డితో.. నేడు సీఎం జగన్మోహన్‌రెడ్డితో మాత్రమే సాధ్యం..


8లో


8లో

## అవంతి కృషితో నెరవేరుతున్న ఎన్నో ఏళ్ళ నగర -నాగవంశ సామాజిక భవన నిర్మాణం



దేవరాపల్లి పంచాయితీ పార్క్ నందు విఎంఆర్‌డిప నిధులు రూ.72లక్షలు వ్యయంతో లైబ్రరీ యోగా గదులు నిర్మాణం, నడక దారి పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, విఎంఆర్‌డిప చైర్‌పర్సన్ సనపల చంద్రమౌళి అధ్యక్షతన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్ కార్యనిర్వాహక ఇంజనీర్లు రవిశంకర్ రమణారావు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## రైల్వే స్టేషన్‌లో కానరాని భద్రత!

భద్రతా లోపాలతో విశాఖ రైల్వేస్టేషన్... కానరాని సీసీ కెమెరాలు.. అక్కడక్కడ ఉన్నవి మొరాయింపు


8లో

## ఉపమాక వెంకన్న వార్షిక కళ్యాణోత్సవాలకు చురుకుగా సాగుతున్న ఏర్పాట్లు


11లో

## విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



8లో

## 17న జరిగే గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

8లో




విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో 56వ వార్డు గవర కంచరపాలెం నందు వార్డు అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం వచ్చే ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సికి ఒక ఓటు ఆడారి ఆనంద్‌కుమార్‌కి ఒక ఓటు అని ఇంటింటా ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్ -విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఎస్ఎన్ పేటలో అనితకు అపూర్వ స్వాగతం


10లో

## 47వ వార్డులో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేసిన కెకె రాజు


8లో

## జనసేనలో ముసలం

పార్టీకి పరుచూరి రాజీనామా - అయోమయంలో కేడర్ -14రోజులుగా విజయవాడలో వేచి ఉన్న అపాయింట్ ఇవ్వని పవన్


8లో

## సమగ్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం...

మరల ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించండి.. -19వ వార్డులో 61వ రోజుకు చేరుకున్న పాదయాత్ర -ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి


8లో

## పదో తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు


8లో

## ఎయిర్ ఏషియా-థాయ్‌లాండ్ విమానం ఏప్రిల్ 9 నుంచి ప్రారంభం


8లో

## సమగ్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం...

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

అర్హులకు సంక్షేమపథకాలను అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా చేద్దామని పార్లమెంట్ సభ్యులు వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రను ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈమేరకు 61వ రోజు శుక్రవారం లాసన్స్ బే కోలనీలో వార్డు వైసీపీ ఇంచార్జి సూరాడ లక్ష్మిదాస్‌తో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్ర నిర్వహించి ప్రజలను సమస్యలను అడిగితెలుసుకుంటున్నామని విశాఖ తూర్పు నియోజకవర్గంలో గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన వెలగపూడి రామకృష్ణబాబు నియోజకవర్గంలో అభివృద్ధి ఏమీ చేయలేదని అన్నారు. అదేవిధంగా విశాఖ పార్లమెంటరీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సిని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గెలిపించి పార్లమెంటరీ అభ్యర్థినిగా గెలిపించి విశాఖ అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఈకార్యక్రమంలో వార్డు వైసీపీ ఇన్చార్జి సూరాడ వెంకటలక్ష్మి దాస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

విశాఖ లాసన్స్ బే కాలనీ బీచ్ రోడ్డులో హోటల్ కామత్ పక్క నూతనంగా ఏర్పడిన విశాఖపట్నం పార్లమెంటు పార్టీ క్రియాశీల కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్న విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి తదుపరి వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ బొత్స ఝాన్సికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణ నియోజకవర్గం నుంచి వైస్సార్సీపీ తరుపున 30వేలు మెజారిటీ తెప్పించటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మహత్తర కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ డా.వై.వి.సబ్బారెడ్డి రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ పార్లమెంట్ సమన్వయకర్త బొత్స ఝాన్సి విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర, పార్లమెంట్ పరిశీలకులు శాసన మండలి సభ్యులు శాసనసభ్యులు సమన్వయకర్తలు మాజీ శాసనసభ్యులు పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గం పరిశీలకులు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు జిల్లా స్థాయిలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు డిప్యూటీ మేయర్లు, జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ జిల్లా ఉపాధ్యక్షులు జివిఎంసీ కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు, మండల క్లస్టర్ పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, జివిఎంసీ వార్డు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## తారురోడ్డు నిర్మాణానికి డిప్యూటీ సీఎం శంఖుస్థాపన

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

అభివృద్ధి చేయాలంటే నాడు రాజశేఖర్‌రెడ్డికి నేడు జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే సాధ్యమైందని డిప్యూటీ సీఎం పంచాయితి మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని వరాహాపురం విఆర్‌ఆర్ పేట ఆర్‌బి రోడ్డు నుంచి దిబ్బలపాలెం వరకు తారురోడ్డును 78లక్షల రూపాయల నిధులతో 1.70కి మీటర్ల పొడవుగల రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2007లో దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి హాయాంలో ఈ రోడ్డు మంజూరు కాగా నాటి పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ప్రారంభించారని మరలా ప్రస్తుతం సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో మరోసారి ఇదే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరై పనులు ప్రారంభం కావటం పట్ల హర్షం వెలిబుచ్చారు. చేసిన అభివృద్ధిని కొనసాగించాలేని పాలకులు ఆ మద్య కాలంలో ఎన్నడూ రోడ్డు బాగోగులు చూసిన వారే లేరని వారు అలా వచ్చి ఇలా పోయారని ఎద్దేవా చేశారు. రోడ్డు నిర్మాణం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కూరచ నారాయణమూర్తి పలువురు ప్రజాప్రతినిధులు ఆధికారులు నాయకులు గ్రామస్తులు అధిక సంఖ్యలోలో పాల్గొన్నారు.

## అవంతి కృషితో నెరవేరుతున్న ఎన్నో ఏళ్ళ నగర-నాగవంశ సామాజిక భవన నిర్మాణాలు

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలోమధ్యతరగతి వారిగా ఆర్థికంగా అధిక శాతం నగరాలు, నాగవంశీయులు, ఉండటంతో వారు శుభకార్యాలు గాని ఏవైనా సామాజిక వర్గ సమావేశాలు గాని ఏవైనా కార్యాలు కార్యక్రమాలు నిర్వహించెందుకు సరైన సామాజిక భవనం లేకపోవడంతో ఎన్నొ ఏళ్ల నుంచి గత ప్రభుత్వాలులో ఉన్న ప్రజా ప్రతినిధులుకి నిర్మాణం కై వినతులు సమర్పించిన వారి కల నెరవేరక పోవడంతో భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు నగరాల, నాగవంశీయులు సమస్యను (చెరికొక 50సెంట్లు అనువైన స్థలం కేటాయించాలని) రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టిలో పెట్టడంతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి నగరాలకు మధురవాడలో 50సెంట్లు భూమి నాగవంశీయులకు పద్మనాభంలో 50సెంట్లు భూమిని త్వరితగతిన మంజూరు చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావుకి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఎన్నొ ఏళ్ళ తమ కలను నిజం చేస్తున్నందుకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పట్ల సంతోషం హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపిన నాగవంశ నగరాల నాయకులు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## 47వ వార్డులో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేసిన కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డుకు సంబంధించిన 358మంది లబ్దిదారులకు 47వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో ఇళ్లు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పాల్గొని ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా కె కె రాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి మహిళకు సొంత ఇంటికల నెరవేరుస్తాననన్న మాటకు కట్టుబడి వున్నానని అన్నారు. సాంకేతిక సమస్యలను అధిగమించి ఈరోజున ఇంటిపట్టాలు అందజేశారన్నారు. ఆయా ఇంటిపై భూ హక్కు కల్పించే విధంగా రిజిస్ట్రేషన్ రిజిటేషన్ సైతం చేసి ధృవపత్రాలను వాలంటీయర్ ద్వారా లబ్దిదారుల ఇంటిముంగిట అందజేసే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో 47వ వార్డు నాయకులు వసంతలక్ష్మిప్రారావు, సుకుమార్ కె విజయ్, రాములు గురుమోజీ కృష్ణ, జాయ్ లక్ష్మణ్, నరసింగ్, సురేష్, చందు బోగ్గి, జై కుమార్ రమేష్, నాగేశ్వరరావు,గంగరాజు, భరత్ వల్లి కె సాయి, తారాకేష్, రవి, అల్లజర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదిపరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

ఈనెల 18వ తేదీ నుంచి పది పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈనేపధ్యంలో భద్రతా చర్యలపై విద్యాశాఖ ఫోకస్ పెట్టింది. అక్రమాలను అరికట్టే చర్యలలో భాగంగా ఈసారి ప్రశ్నపత్రంపై క్యూఆర్ కోడ్ ముద్రించనుంది. పరీక్షా కేంద్రాలనుంచి మొబైల్ జోన్‌గా ప్రకటించింది అధికారులు సైతం ఫోన్లు తీసుకురాకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్టు రుజువైతే మూడేళ్ల జైలు పడుతుందని హెచ్చరించారు.

## నేడు కాంగ్రెస్ సభ..

7వ పేజీ తరువాయి..

గిరిదు రుద్రరాజు నేతృత్వం లో ఏపీ కాంగ్రెస్ సీనియర్ నేతలు మైదానాన్ని పరిశీలించారు. ఈ సమావేశానికి 70 వేల మంది హాజరవుతారని ఆశిస్తున్నామని ఈ ప్రాంతానికి కీలమైన వీఎస్పీ ప్రైవేటీకరణను వ్యతిరేకించడమే దీని ప్రధాన ఉద్దేశమని చెప్పారు. విశాఖ సమావేశం తర్వాత కాంగ్రెస్ తన తదుపరి సమావేశాన్ని గుంటూరులో నిర్వహించబోతోంది. అప్పుడు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ముఖ్య అతిథిగా పాల్గొంటారు.ఏపీ రాజధానిగా అమరావతిపై కాంగ్రెస్ తన వైఖరిని వెల్లడించనుంది.

## ముఖ్యమంత్రి సహాయ నిధితో బాధితులకు ఆర్థిక భరోసా...

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

ప్రమాద బాధితులకు ఎల్లప్పుడూ ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అన్నారు. ఈమేరకు శుక్రవారం 11, 22, 23 వార్డులలో ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎంవివి సత్యనారాయణ విశాఖ లాసన్స్ బే కాలనీలో అందజేశారు. 23వ వార్డుకు సంబంధించిన స్థానిక జీవీఎంసీ 23వ వార్డు పీఅండ్ టి కాలనీ మద్దిలపాలెం ప్రాంతంలో పాలెం కౌశిక్ (11) అనారోగ్యరీత్యా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపధ్యంలో 10వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందజేశారు. 11వ వార్డులో ఆరిలోవ బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన గేది భానుశ్రీ (22) అనారోగ్య రీత్యా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపధ్యంలో 38వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందజేశారు. 22వ వార్డులో శివాజీపాలెం ప్రాంతానికి చెందిన పి మహేశ్వరి(13) ఆసుపత్రిలో చికిత్స పొందిన నేపధ్యంలో 40వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. 22వ వార్డులో మంగాపురం కాలనీ ప్రాంతానికి చెందిన నీలాపు మురళి (45) ఆసుపత్రిలో చికిత్స పొందిన నేపధ్యంలో 65వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ పేదవారులకు ఆర్థిక భరోసా కల్పించేలా ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పాటు అందిస్తోందని అన్నారు. ఆరోగ్యశ్రీ జాబితాలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈసందర్భంగా కృతజ్ఞతగా కుటుంబ సభ్యులు యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఆద్యంతపడవద్దని ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.పార్టీ శ్రేణులు మహిళలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిర్ ఏషియా-థాయ్‌లాండ్ విమానం..

జగదాంబ, మార్చి 15, ప్రభాతవార్త

ఎయిర్ ఏషియా-థాయిలాండ్ ఏప్రిల్ 9 నుండి ప్రారంభం అవుతుందని, ఇది ప్రతి మంగళవారం, గురువారం, శనివారం పనిచేస్తుందని ఎయిర్‌పోర్ట్ వర్గాలు తెలిపాయి. ఎఫ్‌డి116-బ్యాంకాక్ 22.05గంటలకు బయల్దేరి 23.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందని విమాన సమయం 2.45 గంటలు, ఎఫ్‌డి 117-విశాఖపటం 23.50 గంటలకే బయల్దేరి 0415 గంటలకు బ్యాంకాక్ చేరుకుంటుంది. (ఐఎస్‌టీ 2.45) విమాన సమయం 2.45 గంటలు, విమానంలో తీసుకెళ్ళే సామాను 7 కేజీలు ఉచితం, 20కేజీల సామాను దాదాపు రూ.2000 అవుతుంది. ఈ విమానం కంబోడియా, చైనా, హాంకాంగ్, ఇండోనేషియా, జపాన్,లావోస్, మకావు, ఫిలిప్పీన్స్, సింగపూర్, తైవాన్, వియత్నం లను కలుపుతుందని తెలిపారు.

## రైల్వే స్టేషన్‌లో కానరాని భద్రత...

జ్ఞానాపురం ,మార్చి 15, ప్రభాతవార్త

పేరుకే విశాఖపట్టణము రైల్వేస్టేషన్ ... ఈ స్టేషన్ అసౌఖర్యాల నిలయంగా మారింది. ఆదాయం వస్తున్న వాటిపై పెడుతున్న శ్రద్ధ సౌఖర్యాలు, భద్రతపై పెట్టడం లేదని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వేజోన్ పరిదిలో ఉన్న వాల్తేరు డివిజన్‌లో ఇబ్బడి ముబ్బడిగా ఆదాయం సమకూరుతుంది. ఆదాయ మార్గాలపై వాల్తేరు రైల్వే డివిజనల్ అదికారులు చూపిస్తున్న శ్రద్ధ రైల్వే ప్రయాణికులు భద్రతపై కల్పించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. విశాఖ రైలే ్వ స్టేషన్‌లో 8 ఫ్లాట్ ఫారాలు ఉన్నాయి. వాటిలో ఒకటి, ఎనిమిద ఫ్లాట్‌ఫారాలపై అవసరమైన మేరకు సిసి కెమేరాలు అందుబాటులో ఉన్నట్టు ప్రయాణికులు చెబుతున్నారు. మిగిలిన ఫ్లాట్‌ఫారాలపై సిసి కెమోరాలు అంతగా ఏర్పాటు చేయలేదని, అక్కడక్కడ ఏర్పాటు చేసిన వాటి ద్వారా భద్రత కల్పించే అవకాశాలు లేవని ప్రయాణికులు చెబుతున్నారు. విశాఖ రైల్వే స్టేషన్‌లో తరుచు దొంగతనాలు జరుగుతునే ఉన్నాయి. వాటిని ఆర్‌పిఎఫ్ ఛేందిడంలో విఫలమవుతున్నారు. దొంగలు చాకచక్యంగా ప్రయాణికుల వస్తువులు, మహిళల మెడలో బంగారపు చైన్‌లు ఇలా అందినకాడికి దొంగలు లాక్కెలుతున్నట్టు ప్రయాణికులు చెబుతున్నారు. దొంగల కదిలికలపై నిఘా వేయాల్సిన పోలీసులకు దొంగలను నిలువరించడం తలకు మించిన భారంగా మారినట్టు పోలీసులు చెబుతున్నారు. రైలు స్టేషన్‌లో నిలిచిందంటే వందలాది మంది ప్రయాణికులు రైలు దిగడం, రైలు ఎక్కడంతో పాటు బందుమిత్రులతో స్టేషన్ గందరగోళంగా ఉంటాది. దీనిని అవకాశంగా తీసుకుంటున్న దొంగలు చేతికి పని చెబుతున్నట్టు తెలుస్తుంది. మహిళలు, వృద్ధులు, పిల్లల మెడలో ఉన్న బంగారాన్ని తస్కరించుకుపోతున్నట్టు ప్రయాణికులు చెబుతున్నారు. ఈ దొంగతనాలపై బాదితులు రైల్వే పోలీసులకు అనేక మంది పిర్యాదు చేయడం లేదు. పోలీసుల చుట్టు తిరగలేకనే పిర్యాదులు ఇవ్వడం లేదని బాదితులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా స్టేషన్‌లో దొంగలపై నియంత్రణ కోసం ఏర్పాటు చేయాల్సిన సిసి కెమేరాలు అనేక ఫ్లాట్‌పారాలపై లేవని ప్రయాణికులు చెబుతున్నారు. కొన్ని ఫ్లాట్‌పారాలపై ఉన్న కెమోరాలు కూడా పని చేయడం లేదని తెలుస్తుంది. అన్ని ఫ్లాట్‌ఫారాల ఎంట్రన్స్, ఎగ్జిట్ వద్ద కొన్ని కెమెరాలు ఏర్పాటు చేయడం కూడా దొంగతనాల నియంత్రణకు సరిపోయే అవకాశాలు లేవు. రైలు మొత్తం వ్యూ అయ్యేలా సిసి కెమోరాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా రైల్వే ఉన్నతాదికారులు ఆదిశగా పనులు చేపట్టడం లేదని తెలుస్తుంది. ప్రతి రైలు నిలిచే ట్రాక్ పూర్తిగా పరిశీలించేందుకు వీలుగా రైలుకు రెండు వైపులా కనిపించేలా కెమోరాలు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ అనేక ఏళ్ళుగా ప్రయాణికులు చేస్తున్నా కెమోరాల ఏర్పాటుకు రైల్వే అదికారులు మొగ్గ చూపించడం లేదని తెలుస్తుంది. రాత్రి వేళ వచ్చే రైళ్లతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు చెబుతున్నారు. ఇటు రైల్వే పోలీసులు, అటు ఆర్‌పిఎఫ్ పోలీసులు పహారా కాసినా దొంగలను కట్టడి చేయలేకపోతున్నట్టు తెలుస్తుంది. అలాగే రైళ్లలో వచ్చే గంజాయి, ఇతర మాదకద్రవ్వాల నిల్వలను కూడా పోలీసులు అదుపు చేయలేకపోతున్నట్టు తెలుస్తుంది. ఒరిసా నుంచి వచ్చే రైళ్లలో ఒరిసా వైన్, గుట్కాలు కూడా విరివిగా విశాఖ చేరుతున్నట్టు తెలుస్తుంది. దొంగతనంగా విశాఖ చేరుతున్న వాటిపై నిఘా ఏర్పాటు కొరవడినట్టు ప్రయాణికులు చెబుతున్నారు. విశాఖ రైల్వే స్టేషన్‌లో అన్ని ఫాట్‌ఫారాలపై ఎక్కువస్థాయిలో సిసి కెమోరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. వీటి ద్వారా ప్రాయాణికులు దొంగలబారిన పడితే క్షణాల్లో దొంగలను పట్టుకునే అవకాశాలుంటాయని ప్రయాణికులు కోరుతున్నారు. నగరంలోని మాదకద్రవ్యాలు చేరకుండా నిరోదించే అవకాశాలు ఉంటాయని పలువురు సూచిస్తున్నారు. రైల్వే డిఆర్‌ఎం స్పందించి స్టేషన్‌లో సిసి కెమోరాలు పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయాలన్న డిమాండ్ పెరుగుతుంది.

## ఉత్తరాంధ్ర జనసేనకు వెలమ గండం

7వ పేజీ తరువాయి..

ఓసీ కాపులకే జనసేన సీట్లు కేటాయించింది. విజయనగరం జిల్లా నెల్లిమర్ల సీట్నుఉ పశ్చిమ గోదావరి జిల్లా నుంచి లోకం ప్రసాద్ భార్య మాధవికి కేటాయించారు. అనకాపల్లి జిల్లా పెందుర్తి సీటును కృష్ణాజిల్లా నుంచి వచ్చి విశాఖలో సెటిల్ అయిన పంచకర్ల రమేష్ బాబకుకు ఇచ్చారు. యలమంచలి సీటును సుందరపు విజయకుమార్ కు కేటాయించారు. వీరితో పాటు యాదవ కులానికి చెందిన వంశీకృష్ణ శ్రీనివాస్ కు విశాఖ దక్షిణ, గవరకులానికి చెందిన కొణతాల రామకృష్ణకు అనకాపల్లి సీటు దక్కాయి. ఉత్తరాంధ్రా జిల్లాలలో రాజకీయంగా క్రీయాశీలంగా వ్యవహరించే కొప్పుల వెలమలకు, తూర్పు కాపులకు ఒక్కసీటు కూడా దక్కపోవడంతో ఆయా సామాజిక వర్గాల వారు రగిలిపోతున్నారు.

### జనసేన కారణంగా సీట్లు కోల్పోయిన గండిబాబ్జీ, బండారు....

జనసేన కారణంగా ఉత్తరాంధ్రా కొప్పుల వెలమలలో గుర్తింపు పొందిన నేతలుగా పేరొందిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, మాజీ శాసనసభ్యులు గండి బాబ్జీ సీట్లను కోల్పోయారు. గండి బాబ్జీ విశాఖ దక్షిణ, బండారు సత్యనారాయణ మూర్తి పెందుర్తి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జులుగా ఉన్నారు. జనసేన కారణంగా వీరిద్దరి అవకాశాలు దెబ్బతినడాన్ని కొప్పుల వెలమలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్‌టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుటి నుంచి రాజకీయంగా ఉత్తరాంధ్రాలో కొప్పుల వెలమలకు పెద్దపీట వేశారు. కింజరపు ఎర్రంనాయుడు, అచ్చంనాయుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు,బండారు సత్యనారాయణమూర్తి తదితరులు మంత్రులయ్యారు. తెలుగుదేశం ఇప్పటికే వారికే పెద్ద పీట వేస్తుండగా మిత్రపక్షమైన జనసేన నిర్లక్ష్యం చేయడం కొత్త సమస్యలు తెలిచ్చపెడుతుంది. కొప్పుల వెలమలు తెలుగుదేశం తోనే ఉన్నప్పటికీ జనసేన పోటీ చేసిన దగ్గర ఓటు వేయకూడదనే అభిప్రాయానికి ఆ కులస్థులు వస్తున్నారు. వరుసగా తాము కుల సంఘ సమావేశాలు ఏర్పాటు చేసే తమకు ఫలానా ఫలానా సీట్లలో అవకాశం ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదని వారు జనసేన పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తామని తప్ప జనసేనకు వేసేది లేదని ఉత్తరాంధ్రా వెలమసెంట్రల్ ఆర్గనైజేషన్ పెద్దలు బహిరంగంగానే చెబుతున్నారు. జనసేన తప్పు తెలుసుకొని విశాఖ దక్షిణ లేదా పెందుర్తి సీట్‌లలో ఏదో ఒక దానిని కొప్పుల వెలమలకు వదిలేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## 17న జరిగే గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా వ్యాప్తంగా 35కేంద్రాల్లో పరీక్ష హాజరుకానున్న 19,664 మంది-ఏర్పాట్లపై సమీక్షించిన జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్-ప్రతి కేంద్రంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త



ఈనెల 17వ తేదీన (ఆదివారం) జిల్లాలో జరిగే గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని విజయవంతంగా నిర్వహించేందుకు సమష్టి కృషి చేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ ఆదేశించారు. పరీక్ష నిర్వహణ ఇతర ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్ వీసీ హాలులో చీఫ్ సూరింటెండెంట్లు లైజనింగ్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్ధేశకాలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 17వ తేదీన జిల్లా వ్యాప్తంగా 35కేంద్రాల్లో పరీక్ష జరుగుతుందని 19,664మంది అభ్యర్థులు హాజరవుతున్నారని సంబంధిత ఏర్పాట్లు పక్కాగా చేయాలని పేర్కొన్నారు. పేపర్ -1 పరీక్ష ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు, పేపర్-2 మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు రెండు దఫాలుగా జరుగుతుందని వెల్లడించారు. ఉదయం 9గంటల నుంచి 9.30గంటల మధ్యలో గ్రేస్ పరియడ్ 15నిమిషాలతో కలిపి 9.45గంటల వరకు మధ్యాహ్నం 1గంట నుంచి 1.30గంటల మధ్యలో గ్రేస్ పరియడ్ 15నిమిషాలతో కలిపి 1.45గంటల వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని జేసీ స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్లు లైజనింగ్ అధికారులు అభ్యర్థుల సౌకర్యం దృష్ట్యా విశాఖ జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. 0891-2590100, 0891-2590102 నంబర్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు లైజనింగ్ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఆయా పరీక్షా కేంద్రాలను ముందుగానే చూసుకోవాలని ఇన్విజలేటర్లతో ముందుస్తు సమావేశం నిర్వహించి మార్గనిర్ధేశకాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. పరీక్ష జరిగే రోజు ఉదయం 7గంటలకు కలెక్టరేట్ స్ట్రాంగడ్ రూంకు వచ్చి రెండు పూటలకు సంబంధించిన పరీక్షా పత్రాలను తీసువెళ్లాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాలు, సిట్టింగ్ అరే ంజ్మెంట్సు ముందుగానే సరిచూసుకోవాలని పరీక్ష నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించాలని వైద్యాధికారులు శిబిరాలు పెట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రాలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు చెప్పారు. తాగునీటి సదుపాయం ల్పించాలని పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు.అభ్యర్థులు కేంద్రాలకు సులువుగా చేరుకునేలా ఫైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని నూతన అభ్యర్థులు కూడా పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఓ ఎం ఆర్ షీటు వినియోగంపై అవగాహన కల్పించేలా ఇన్విజలేటర్లకు చెప్పాలన్నారు. అభ్యర్థులేవ్వరూ ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకొచ్చేందుకు వీలు లేదని అనుమతించరాదని జేసీ స్పష్టం చేశారు. ఏపీపీఎస్సీ నిబంధనల మేరకు పరీక్షను సజావుగా విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులందరూ సమిష్టి కృషి చేయాలని జేసీ ఈసందర్భంగా సూచించారు. పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారికి అప్పగించిన బాద్యతలను విధిగా నిర్వర్తించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఏయే అధికారులు ఏయే చర్యలు చేపట్టాలో ఏపీపీఎస్సీ అందజేసిన బుక్లెట్ చదివి వినిపించారు. కేంద్రాల వద్ద కేటాయిస్తున్నారో అందుబాటులో ఉంటే పోలీసు వైద్య సిబ్బంది వివరాలను నివేదించాలని ఆయా శాఖల అధికారులను కోరారు.

## జనసేనలో ముసలం

### పార్టీకి పరుచూరి రాజీనామా -అయోమయంలో కేడర్ -14 రోజులుగా విజయవాడలో వేచి ఉన్న అపాయింట్‌మెంట్ ఇవ్వని పవన్

అనకాపల్లి, మార్చి 15, ప్రభాతవార్త

అనకాపల్లి జనసేనలో ముసలం మొదలైంది. ఇన్నాళ్లు పార్టీకి పెదకాపుగా ఉన్న నియోజకవర్గ ఇన్చార్జి పరుచూరి భాస్కరరావు శుక్రవారం పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పరుచూరి తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఐదేళ్ల పాటు పార్టీ కార్యక్రమాలు చేపడుతూ సొంత నిధులు వెచ్చించి మరీ పార్టీని బలోపేతం చేశాను. సామాజిక సమీకరణలు నేపథ్యంలో తనకి సీటు ఇవ్వలేదని బాధ పడలేదు. కాని పవన్ ఒక్క మాట కూడా తనతో చెప్పకుండా కొణతాలకు టిక్కెట్ ఇచ్చారు. తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు పీలాకు ఎందుకు టిక్కెట్ ఇవ్వలేకపోయారో చెప్పేం దుకు రెండు సార్లు పీలాను రప్పించుకుని పరిస్థితి వివరించి బుజ్జగించారు. అదే విధానం అధికార పార్టీ లో ఉంది. ఎందుకు టిక్కెట్ ఇవ్వలేకపోతున్నామో ఇన్చార్జిలకు చెప్పాలి. రాజకీయ పార్టీ కేడర్‌ను కుటుంబ సభ్యుల్లా చూడాలి. అంతేకాని నియంతలా వాడుకుని విసిరేయకూడదు. జనవరి 18న అధికా రికంగా నీకు సీటు ప్రకటిస్తానని డిసెంబర్‌లో చెప్పారు. పవన్ నాకు ఏ కబురు చేయలేదు. మాట మాత్రంగా చెప్పకుండా అభ్యర్థి ప్రకటన చేశారు. నేను ఆయనను కలవడానికి వెడితే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు 14 రోజులుగా విజయవాడలో అపాయింట్‌మెంట్ కోసం ఎదురు చూశా. అవమానభారంతో వెనుదిరిగి వచ్చేశా. ఈ పరిస్థితుల్లో ఇంకా పార్టీలో కొనసాగలేనని అర్థమై రాజీనామా చేస్తున్నా. కార్య కర్తలు దయ చేసి అర్థం చేసుకోండి ఆవేదనతో పరుచూరి మాటలు విని కార్యకర్తలు పవన్ తీరుపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు మీ వెంట ఉన్నాం.. ఇపుడు సడెన్‌గా మీరు పార్టీని వీడితే మా పరిస్థితి ఏంటని కొంత మంది కార్యకర్తలు ప్రశ్నించారు. టిక్కెట్ రాకపోయినా పార్టీ గెలుపుకు పని చేద్దామని అనుకున్నా. కాని ఒక నియోజకవర్గ ఇన్చార్జికి గౌరవం లేకపోతే నేను ఉండి మీకేం చేయగలనని పరుచూరి బదులిచ్చారు. కొంతమంది కార్యకర్తలు ఆవేశంతో పార్టీ ఫ్లెక్సీలు, కటౌట్లు తొలగించారు. పార్టీ మారిపోతామని కొందరు, తటస్థంగా ఉండాలని కొందరు నిర్ణయాలు తీసుకున్నారు. జనసేనకు టిక్కెట్ కేటాయించడంతో ఇంతవరకూ టీడీపీ వారు నిరశనలు చేపట్టారు. తాజాగా జనసేనలో కూడా ముసలం పుట్టడం విశేషం. ముందు ముందు జనసేనలో ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి.

### మండలంలోని జలజీవన్ మిషన్ ద్వారా

## ఇంటింటికి మంచినీటి పథకాన్ని ప్రారంభించిన ఎంపీపీ బోదుపు గోవిందు

యలమంచిలి, మార్చి 15, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం, రుక్మిణిపురం గ్రామాలలో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కులాయి ద్వారా మంచినీళ్ళను సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన పైపులైన్లు పనులు పూర్తి అవడంతో శుక్రవారం ఎంపీపీ గోవింద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ మంచినీళ్లు కోసం ఉదయం పూట మహిళలు ప్రతి జంక్షన్ వద్ద కుళాయిల ద్వారా నీటిని పట్టుకుంటున్నారని అలాంటిది కాకుండా జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కులాయి ద్వారా మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజల అవసరాలను తగ్గట్టే పనులను చేపడుతున్నారని అభివృద్ధి సంక్షేమమే ప్రధాన కర్తవ్యం అని గడిచిన ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. అనంతరం సిసి రోడ్డును పనులను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శేషు సర్పంచులు పండు సన్యాసినాయుడు రాజాన శీను, కళా సీతారాం, కొల్లి త్రినాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్య కళాశాలలో పాస్ వర్డ్ టు హ్యాపీనెస్ అంశంపై సెమినార్



మాధవధార, మార్చి 15, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు బ్రహ్మ కుమారీస్, విజయనగరం సంస్థ నుంచి బ్రహ్మ కుమారి వైష్ణవి సిస్టర్ విద్యార్థులకు పాస్ వర్డ్ టు హ్యాపీనెస్ అనే అంశంపై అవగాహన కల్పించారు. మనకు సంతోషం ఎలా కలుగుతుందో అనేది వివరిస్తూ, మనకు కావలసిన వస్తువులు, కార్లు, బంగళాలు, సంపద మొదలయిన వాటి వలన అసలయిన సంతోషం కలుగదని, మన మంచి ఆలోచనలు వలన మనకు సంతోషం కలుగుతుందని, మనం మన చుట్టూ ఉన్న పరిస్థితులకు స్పందిస్తూ వుంటే పరిస్థితులు అనుకూలంగా ఉంటే మనకు ఆనందంగా వుంటుంది అనుకూలంగా లేకపోతే ఆనందంగా వుండదు. అదే మనం మన బాధ్యతను తెలుసుకొని మన చుట్టూ మంచి వాతావరణం కల్పించుకొని నిరంతరం సంతోషంగా వుండగలిగెలా చూసుకోవాలి. లేకపోతే పరిస్థితులను బట్టి ఆలోచించి, ప్రవర్తిస్తే అది తాత్కాలికమే అవుతుంది. కావున మనం భాధ్యతగా ప్రవర్తించి మంచి ఆలోచనలు చేస్తే తప్పకుండా మనకు ఎప్పుడు సంతోషమే కలుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి సాయిదేవమణి, కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపు నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తు విధులు నిర్వహించాలి



### జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనకాపల్లి , మార్చి15, ప్రభాతవార్త

ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ కైలాసగిరి నందు శుక్రవారం స్టాఫ్ పరేడ్‌కు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ విచ్చేసిన సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వర రావు సారథ్యంలో పరేడ్ కమాండర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మన్మధరావు ఆధ్వర్యంలో సిబ్బందితో ఎస్పీకి గౌరవ వందనం చేశారు. పరేడ్‌ను సమీక్షించి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే కోడ్ అమల్లోకి వస్తుందని, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది ఎన్నికల నియమావళిని అనుసరించి క్రమశిక్షణతో పటిష్ట బందోబస్తు విధులు నిర్వహించాలన్నారు. ఎటువంటి ఘటనలు తావు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉమ్మడి జిల్లాలో పోలీస్ సిబ్బందికి కోపరేటివ్ సొసైటీ ద్వారా లోన్ సౌకర్యం పటిష్టంగా పనిచేస్తుందని అభినందించారు. పోలీస్ సిబ్బంది అత్యవసర సమయాల్లో విద్య, వైద్యం, గృహ నిర్మాణం, వివాహాది అవసరాల కోసం 4 నుండి 5 లక్షల వరకు లోన్ ఇవ్వడం జరుగు తుందని సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా త్వరలో హోంగార్డుల సంక్షేమలో భాగంగా కో-ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది గ్రీవెన్స్ విని సానుకూలంగా స్పందించి తగు చర్యలు నిమిత్తం ఆర్మ్‌డ్ రిజర్వ్ డీఎస్పీ పి.నాగేశ్వరరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్, మన్మధరావు, సంజీవరావు, నరసింహమూర్తి, అరవింద్ కిషోర్, ఆర్ఎస్సైలు ఆదినారాయణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపునకు సహకరించాలని కోరుతూ జనసేన నేతలను కలిసిన పల్లా

గాజువాక మార్చి16,ప్రభాతవార్త



గాజువాక నియోజవర్గ జనసేన ఇన్చార్జ్ కోన తాతారావు, నాయకులు గడసల అప్పారావు అప్పారావు, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవిందా, తిప్పల రమణారెడ్డిలను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి తన గెలుపునకు సహకరించాలని గాజువాక నియోజక వర్గం తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు కోరారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి అయిన తనను గెలిపించి ఈ రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు కోరారు. జనసేన పార్టీ కార్యాలయంలో కోన తాతారావు, మిగతా నాయకుల్ని వారి స్వగ్రామంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి పార్టీ లక్ష్యం, జగన్నాథం, ఏపీ బచావో అని అన్నారు. ఈ కార్యక్రమంలో 76వ వార్డు జనసేన ఇన్‌చార్జ్ ముమ్మన మురళి, 73వ జనసేన ఇన్‌చార్జ్ రౌతు గోవిందు,నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 75వ వార్డ్ ఇన్‌చార్జ్ పులి వెంకటరమణారెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి గోమాడ వాసు, గాజువాక నియోజవర్గం తెలుగు యువత అధ్యక్షులు బలగ బాలు నాయుడు, 75వ వార్డ్ అధ్యక్షులు నమ్మి అప్పారావు, టిడిపి సీనియర్ నాయకులు మొలకపల్లి పెంటయ్య, బుల్లెట్ శీను, దొమ్మేటి పెరిమాలు, వడ్లమాని పూర్ణచంద్రరావు, అఖిల లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాల అందజేత సర్పంచ్ నూకరాజు

మునగపాక, మార్చి 15, ప్రభాతవార్త



మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో జగనన్న కాలనీ నివాసులకు ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను సచివాలయంలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అందజేశారు. పేదలకు సొంత గూడు కల్పించడమే కాకుండా ఇంటిపై సర్వ హక్కులను కల్పిస్తూ ఉచిత రిజిస్ట్రేషన్ చేయడం గొప్ప విషయమని అన్నారు. పేదల అవసరాన్ని గుర్తించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శ్రీలక్ష్మి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం సమక్షంలో వైసీపీలో చేరిన టీడిపి

### మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు



విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

చీడికాడ మండలంలోని దిబ్బపాలెం గ్రామానికి చెందిన టిడిపి మాజీ ఉపసర్పంచ్ దారపు అచ్చం నాయుడు మాజీ వార్డు సభ్యులు వెంకటరమణ, వైసీపీలో చేరారు. వీరికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు వైసీపీ కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు రాజాబాబు, మండల నాయకులు కూరచ నారాయణమూర్తి పిఎసిఎస్ అధ్యక్షులు రాజాబాబు మండల నాయకులు, కూరచ నారాయణమూర్తి పిఎసిఎస్ అధ యక్షులు నందారపు రమణబాబు మదుమాంతి లక్ష్మణరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ దక్షిణ నియోజకవర్గంలో రెల్లికులస్తులకు కాంగ్రెస్ పార్టీ సీటు కేటాయించాలి



జగదాంబ, మార్చి 15, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న రెల్లికులస్తులకు కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్‌ను కేటాయించాలని దక్షిణ నియోజకవర్గంలో ఉన్న రెండు లక్షల20కి పైగా ఓటర్లున్నారన్నారు. 45 వేల ఓటర్లకు పైగా దళిత సామాజి ఓటర్లు ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,నగర కాంగ్రెస్ ఎస్సీసెల్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఎస్సీసెల్ వైస్‌ప్రెసిడెంట్ కస్తూరి వెంకటరావు విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే విజయవాడలో షర్మిలారెడ్డిని కలిసి రెల్లికులస్తుడనైన నాకు విశాఖ దక్షిణ నియోజకవర్గం సీటు కేటాయించాలని వినతిపత్రంను అందచేసినట్టు తెలిపారు.ఇప్పటి వరకు దక్షిణ నియోజకవర్గంలో బ్రాహ్మణులు, కాపులు, ముసి ఒలు, కాపు కులస్తులు తదితర అన్ని కులాలకు చెందిన వారికి ఎమ్మెల్యే సీట్లు కేటాయించారని, ఈసారైనా అధిక సంఖ్యలో ఓటర్లున్న రెల్లికులస్తులకు దక్షిణ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టును రెల్లికులస్తులకు కేటాయించాలని, వన్‌టౌన్ ఎవిఎన్ కళాశాల సమీపంలో గల ఐదు రెల్లివీధుల రెల్లికులస్తులలో ఒకరైన తనకు ఎన్నికల్లో సీటు కేటాయించాలని కస్తూరి వెంకటరావు కోరారు. ఇతర కులాలవారికి, స్థానికులు కానివారికి ఇక్కడ సీటు కేటాయిస్తే 'కాంగ్రెస్‌పార్టీ ఓడిపోతే మాకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. దళిత రెల్లికులానికి సీటు ఇస్తే మాత్రం రెల్లి ప్రజలంతా కాంగ్రెస్‌పార్టీ వైపు పయనించే అవకాశం ఉందన్నారు.ఈ విషయమై ఇప్పటికే ఏపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి, సిడబ్ల్యుసి డిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, దక్షిణం ఇన్‌చార్జి ముల్లా మాధవరావులకు కూడా టిక్కెట్ విషయమై విన్నవించినట్టు కస్తూరి వెంకటరావు తెలిపారు.

## 24వ వార్డులో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేసిన కెకె రాజు

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డుకు సంబంధించిన 815 మంది లబ్ధిదారులకు 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ఇళ్లు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. రేసపువానిపాలెం కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు పాల్గొని ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా కె కె రాజు ప్రతీ పేదవాడి సొంత ఇంటికల నెరవేరాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కల నేడు సాకారం అయిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జీవీ రమణి, 24వ వార్డు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో సామాజిక న్యాయం కోసం పోటీ

### సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు


విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కోసం ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేస్తాము అని సమాజ్‌వాదీపార్టీ రాష్ట్ర అధ యక్షుడు పాశం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తమ పార్టీ సమర శంఖం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చాను అని అన్నారు. తీరప్రాంతము ఎక్కువగా వున్న ఉత్తరాంధ్ర వెనుక బడి వుంది స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ప్రకటించారు.తమ పార్టీ జాతీయ గుర్తు సైకిల్, రాష్ట్రంలో సైకిల్‌పంపు తమ పార్టీ గుర్తు గా వుంది విశాఖలో రుషికొండ బోడి గుండు చేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుంది సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తామని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో హిజ్రా ఏళ్లజీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారు అసెంబ్లీ కొన్ని కులాలకే పరిమితం అయ్యింది అన్నారు. జాతీయ నేత బొట్టా మధు యాదవ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అజెండా గా ముందుకు వెళ్తున్నాం అన్నారు. రాష్ట్రంలో అన్ని స్థానాలకు పోటీ చేస్తాం విశాఖలో రైల్వే జోన్ ఇవ్వలేదు స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణ చేస్తున్నారు. అని మండిపడ్డారు. విశాఖకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. త్వరలోనే మేనిఫెస్టో విడుదల చేస్తాము అని తెలిపారు. ఉత్తరాంధ్ర ఇంచార్జి మహిళా అధ్యక్షురాలు జాలాది విజయ మాట్లాడుతూ సమ సమజ స్థాపన బడుగు బలహీన వర్గాల మైనార్టీ ప్రజల అభ్యున్నతి కోసం ఏపీలో తొలిసారిగా పోటీ చేస్తున్నాము అని అన్నారు. తమ పార్టీ దివంగత నేత ములాయం సింగ్ యాదవ్ 1996లో విశాఖ లోక్‌సభ కు పోటీ చేసారు. తెలుగు రాష్ట్రాల ఇంచార్జి జగదీష్ సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శులు రామకృష్ణ సింహాచలం జిల్లా ఉపాధ్యక్షురాలు రాధ, పలు జిల్లాల నేతలు చిరంజీవి కృష్ణ కరుణాకర్ శేషుకుమార్, సిహెచ్‌రాజు, మురళిమోహన్ ఏళ్ళజి కె విజయలక్ష్మి , శరత్‌బాబు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సమర శంఖం సభ జరిగింది.

## ఏప్రిల్ 7న కృత్రిమ అవయవాల పంపిణీ శిబిరం

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త



రాజస్థాన్ ఉదయపూర్ కు చెందిన ప్రముఖ సంస్థ నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 7వ తేదీన పోర్టు కళావాణి ఆడిటోరియంలో కృత్రిమ అవయవాల కొలతల శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థాన్ ట్రస్టీ డైరెక్టర్ దేవేంద్ర చౌబీసా తెలిపారు. శుక్రవారం ఉదయం దసపల్లా హోటల్ లో కార్యక్రమానికి సంబంధిం చిన పోస్టర్ను ఆవిష్కరించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఏపీ లో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ శిబిరంలో దాదాపు వేయి మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కృత్రిమ చేతులు కాళ్ళు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు గత 39సంవత్సరాలుగా వివిధ రాష్ట్రాలలో ఈ రకమైన శిబిరాలను నిర్వహించి దాదాపు నాలుగు లక్షల మందికి సర్జరీలు చేశామని తెలిపారు.ఇందులో విశాఖకు చెందిన పలు సేవా సంస్కృతిక సంస్థలు భాగస్వాములు అవుతున్నాయని తమతోపాటు సహకరించాలనుకునే ప్రతినిధులు కూడా సంప్రదించాలని కోరారు. ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఫోన్ రెంబర్ 7230012630కు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఏడవ తేదీ ఉదయం 8గంటల నుంచి నిష్ణాతులైన వైద్యులు వైద్య బృందం ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అర్హులైన వారందరికీ కృత్రిమ అవయవాలను నెలరోజులు వ్యవధి తర్వాత తీసుకున్న కొలతల ఆధారంగా వారికి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జి జగదీష్ ఎన్ వి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఎం వి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 17న 'రావిదళముల'తో భువనేశ్వరి అమ్మవారికి అధివాసమహోత్సవం

జగదాంబ, మార్చి 15, ప్రభాతవార్త



జనచైతన్య శక్తిస్వరూపిణి, జగద్ధాత్రి జగదీశ్వరీ,ఆదిపరాశక్తి స్వరూపిణి,శాకంబరదేవి త్రిశక్తి స్వరూపిణి శ్రీభువనేశ్వరీదేవి ఆరాధనా పీఠంలో అమ్మవారి శిలాప్రతిమ విగ్రహానికి ఈనెల 17న 'రావిదళముల'తో అధివాస మహోత్సవంను మణిపురం, చెల్లయ్యమ్మ తోట,యాతపాలెంలో ఘనంగా నిర్వహించను న్నట్టు 'ఓం భువనేశ్వరీ సంస్థాన్ ట్రస్టు' నిర్వాహకులు మురళీకృష్ణ తెలిపారు.ఆరోజు యధావిధిగా అమ్మవారికి మంగళస్నానము, దివ్య పంచామృతములతో,పాలు తదితర కర్పూరాది సుగంధి, గంధాదాదులతో చేయించి, శుద్ధిచేసి, అలంకరణ చేసి అర్చనాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగా చేయించి, అమ్మవారి ఆశీస్సులు పొందడానికి భక్తులందరు హాజరుకావాలని మురళీకృష్ణ విజ్ఞప్తి చేసారు.

## ప్రజల సమస్యలు పరిష్కారించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కెకె రాజు

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు శుక్రవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కారించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపే ధైర్యం కెఎపాల్‌కి ఉంది

జగదాంబ, మార్చి 15, ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకునే దమ్ము ధైర్యం ప్రజాశాంతిపార్టీ వ్యవస్థాపకుడు కెఎపాల్‌కు మాత్రమే ఉందని, ఆపార్టీ జాతీయ అధికార రపతినిధి జిలకర రవికుమార్, జాతీయ కోఆర్డినేటర్ బాబు జీరావు అన్నారు. రల్వేన్యూకాలనీలో శుక్రవారం సాయం త్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు విశాఖకే హక్కు, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో కేంద్రంతో పోరాడి ప్రస్తుతం ప్రైవేటీకరణ కాకుండా ఆపడంలో ఘన విజయంసాధించారని ఆనందం చేసారు. బిజెపి, కాంగ్రెస్, వైసిపి, టిడిపి ప్రభుత్వాలు స్టీల్‌ప్లాంట్ భూములను ప్రభుత్వ భూములను రపైవేటు వ్యక్తులకు ధారాదత్తంచేస్తున్నారని ఆరోపించారు.విశాఖ ఎంపి అబ్యర్థిగా కెఎపాల్‌ని గెలిపించుకుంటే విశాఖకే కాకుండా ఆంధ్రప్రదేశ్‌కే అండగా నిలుస్తారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వాలతో విశాఖస్టీల్ ప్లాంట్‌ని రక్షించడానికి న్యాయస్థానాలు ద్వారా పోరాడిన ఒకే ఒక్క నాయకుడు కెపాల్ అని జాతీయ అధికార ప్రతినిధి జిలకర రవికుమార్ ,జాతీయ కోఆర్డినేటర్ బాబుజరావు తెలిపారు.

## జగన్‌ను ఎందుకు నమ్మాలి?-ఎందుకు ఓటెయ్యాలి?



జగదాంబ, మార్చి 15, ప్రభాతవార్త

జగన్‌ను ఎందుకు నమ్మాలి-ఎందుకు ఓటెయ్యాలని టిడిపి విశాఖజిల్లా పార్లమెంట్ అధ్యక్షురాలు సర్వసిద్ది అనంతలక్ష్మి ప్రశ్నించారు.శుక్రవారం తెలుగుదేశంపార్టీ కార్యాలయం లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసినందుకా? ఆర్టీసి చార్జీలు, నిత్యావసర సరుకులు పెంచినందుకా, భూకబ్జాలు,ఇసుక మాఫియాలను పెంచి పోషించినందుకా, భూమిరేట్లు పెంచి రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచినందుకా? అని ఆమె ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ గ్లకోమా అవగాహన వారోత్సవాలు

విశాఖసిటీ, మార్చి 15 ప్రభాతవార్త



ప్రపంచ గ్లకోమా అవగాహన వారోత్స వాలు ఈ నెల 10 నుండి 16 వరకు జిల్లా అందత్వ నివారణ సంస్థ తోపాటు ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఆధ్వర యంలో శుక్రవారం 9 గంటల నుండి 10 గంటల వరకు ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల నుండి సత్యం కూడలి మీదుగా రామాటాకీస్ వరకు గ్లకోమా వ్యాధి పట్ల అవగాహన ర్యాలీ ని నిర్వహించారు. ఈ ర్యాలీ ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు ప్రారంభించారు. ర్యాలీ ప్రారంభానికి ముందు వైద్య విద్యార్థులు కంటి ఆసుపత్రి ఆవర ణలో కన్ను ఆకృతిలో ఒక్కొక్కరు ప్రక్క ప్రక్కన కూర్చొని కన్ను ఆకృతిని ప్రదర్శించారు. ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఇంఛార్జీ సూపరిటింటెండ్ డాక్టర్ టీ జ్యోతిర్మయి మాట్లాడుతూ గ్లకోమావ్యాధి అవగాహన పై స్లోగన్స్ చెప్పుతూ కరపత్రాలను పంచారు ఇంకా ఈ కార్యక్రమం లో డాక్టర్ రమణ, డాక్టర్ ప్రేమలత, డాక్టర్ పద్మావతి డాక్టర్ వాణిశ్రీ సౌజన్య డాక్టర్ శ్రీ లక్ష్మి. ఇతర వైద్యులు ,పీఎంఓఓలు ఉమా శ్రీనివాస్, సురేష్ సుబ్బలక్ష్మి, సుజాత,జూనియర్ వైద్య విద్యార్ధులు,హాస్పిటల్ సిబ్బంది పాల్గోన్నారు.

## ఈనెల 18 నుండి జరుగనున్న 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### కూనవరం మండలంలోని రెండు సెంటర్లలో పరీక్షలు వ్రాయనున్న 364 మంది విద్యార్థులు

కూనవరం, మార్చి 15, ప్రభాతవార్త




ఈ నెల 18 నుండి 27 వరకు జరుగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు కూనవరం మండలంలోని రెండు సెంటర్లు కూనవరం జిల్లా పరిషత్ హైస్కూల్, నర్సింగపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల సెంటర్ల నుండి 364 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో బాలికలు 284 మంది కాగా, బాలురు 80 మంది. కూనవరం హైస్కూల్‌లో పరీక్ష కేంద్రంలో స్థానిక హైస్కూల్ నుండి 32 మంది , విక్టోరియా మాంటిస్సోరి హైస్కూల్ నుండి 17 మంది, కెజిబివి కూనవరం నుండి 38 మంది, ఎహెచ్ఎస్ రేపాక నుండి 21 మంది, విజయ సాధన హైస్కూల్ నుండి 25, ఎపిటిఆర్ఎస్ కూనవరం నుండి 90 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. అలాగే నర్సింగపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల సెంటర్‌లో నర్సింగపేట విద్యార్థినిలు 101 మంది, మర్రిగూడెం హైస్కూల్ నుండి 24 మంది విద్యార్థినిలు విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖాధికారి నీలి బాలరాజు సెంటర్లను సందర్శించి విద్యార్థులతో శ్రద్దగా చదువుకోవాలని కోరారు. అలాగే పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధితో బాధితులకు ఆర్థిక భరోసా..

### క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందజేత ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త



ప్రమాద బాధితులకు ఎల్లప్పు డూ ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని పార్ల మెం ట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసపీ సమన్వ యకర్త ఎంవివి సత్య నారాయణ అన్నారు. ఈమేరకు శుక్రవారం 11, 22, 23 వార్డులలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎంవివి సత్యనారాయణ విశాఖ లైసన్స్ బే కాలనీలో అందజేశారు. 23వ వార్డుకు సంబందించి స్థానిక జీవీఎంసీ 23వ వార్డు పిఅండ్ టి కాలనీ మద్దిలపాలెం ప్రాంతంలో పాలెం కౌశిక్ (11) అనారోగ్యరీత్యా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో 10వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందజేశారు. 11వ వార్డులో ఆరిలోవ బాలాజీ నగర్ ప్రాంతానికి చెందిన గేది భానుశ్రీ (22) అనారోగ్య రీత్యా అసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో 38వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందజేశారు. 22వ వార్డు లో శివాజీపాలెం ప్రాంతానికి చెందిన పి మనీత్‌తేజ్(13) ఆసుపత్రిలో చికిత్స పొందిన నేపథ్యంలో 40వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. 22వ వార్డులో మంగాపురం కాలనీ ప్రాంతానికి చెందిన నీలాపు మురళీ (45) ఆసుపత్రిలో చికితస పొందిన నేపథ్యంలో 65వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ పేదవర్గాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పటు అందిస్తోందనీ అన్నారు. ఆరోగ్యశ్రీ జాబితాలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈసందర్భంగా క్షతగాత్రుల కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకొని అధైర్యపడవద్దని ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో పార్టీ శ్రేణులు మహిళలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన, బీజేపీతో కలసి పనిచేయ్యాలి..

### టీడీపీ నాయకులు శ్రీభరత్



విశాఖసిటీ, మార్చి 15 ప్రభాతవార్త

జనసేన ,బీజేపీ,టీడీపీ పార్టీలు కలసి పనిచేయ్యాలని టీడీపీ నాయకులు విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జ్ శ్రీభరత్ అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో దక్షిణనియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థితో కలసి సమావేశం నిర్వహించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు ఏళ్ళగా రాష్ట్రంలో రాక్షసపాలన జరుగుతుందని దానిని రాష్ట్రం నుండి ప్రాలదోలడానికే మూడుపార్టీలు ఒకే తాటిపై రావలసి వచ్చిందని చెప్పారు. రాష్ట్రం కష్టాలలో ఉందని రాష్ట్రాన్ని ఆధుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలో కూటమి బలపరిచిన ప్రతీ ఎమ్మెల్యే క్యాండిట్‌ను గెలిపించాలని ఆయన కోరారు. దక్షిణ నియోజవర్గం పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారని వారు వంశీకృష్ణశ్రీనివాస్‌కు సీటు కేటాయించారని ప్రతీ ఒక్కరూ మూడు పార్టీల వారితోపాటు దక్షిణ నియోజవర్గం ప్రజలు గ్లాస్‌గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.జనసేన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్ధి వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గోన్నారు.

## యలమంచిలి శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ వీరభద్రస్వామి ఆలయ పునర్‌నిర్మాణం

### సిజిఎఫ్‌ఫండ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఎంప్లాయిస్ ఎడ్యుకేషన్ హెల్త్ మెడికల్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా 20లక్షలు ఫండ్ విడుదల పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్




విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలమంచిలిలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి గుడికి, 10లక్షల రూపాయలు చెప్పున మొత్తం 20లక్షల రూపాయలు సిజిఎఫ్ ఫండ్ మిల్క్ ప్రొడ్యూషర్స్ ఎంప్లాయిస్ ఎడ్యు కేషన్ హెల్త్ అండ్ మెడికల్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి ఇవ్వడం జరిగింది. శుక్రవారం నా మున్సిపల్ వార్డు కౌనల్సిలర్ కోరిబిల్లి లక్ష్మి, కొక్కెరపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మల్ల కొండబాబు భక్తులచే భూమి పూజ చేయడం జరిగింది.




## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

### ప్రైవేట్ స్థలాలలో పార్కింగ్ ఏర్పాటుకు కృషి చేయాలి -జిల్లాలో రోడ్డు ప్రమాదాల శాతం తగ్గుదల -జిల్లా రోడ్డు భద్రతా సమావేశంలో పేర్కొన్న కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

జిల్లాలో రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా అవసరమైన పటిష్టమైన రవాణా భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గురువారం సాయంత్రం జిల్లా రోడ్డు భద్రతా సమావేశం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించి రవాణా, జీవీఎంసీ, పోలీస్, జాతీయ రహదారి, ఆర్అండ్‌బి, పంచాయితీ రాజ్ తదితర శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వలన ప్రమాదాల శాతం తగ్గు ముఖం పట్టినట్లు తెలిపారు. జిల్లాలో 26శాతం ప్రమాదాలు, 32శాతం మరణాలు తగ్గుముఖం పట్టాయని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మనం తీసుకొనే చర్యలు ప్రయోజనం కలిగించే విధంగా ఉండాలన్నారు. జాయింట్ ఇన్స్‌పెక్షన్‌లో గుర్తించిన లోపాలకు సంబంధించిన పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. తెలుగుతల్లి ఫ్లైఓవర్‌పై వాహనాల రాక పోకలు అధిక వేగంతో ఉన్నాయని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని జీవీఎంసీ, ఆర్టీఏ, పోలీస్ అధికారులు జాయింట్ తనిఖీ చేసి ఫ్లై ఓవర్ డిజైన్ లోపాలు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ రద్దీ ప్రాంతాల్లో ప్రైవేట్ స్థలాల్లో వాహనాల పార్కింగ్ కొరకు స్థల యాజమాన్యాలతో అంగీకారం చేసుకొని పార్కింగ్ ఏర్పాటుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ జీవీఎంసీ కమిషనర్‌కు సూచించారు. దీనివలన రోడ్లపై కార్లు, బైకులు నిలుపుదల చేయకుండా నిరోధించవచ్చని అన్నారు.పలు రద్దీ కూడళ్లు వెడల్పు పనులు త్వరిత గతిన ప్రారంభించి పూర్తి చేయాలని జీవీఎంసీ అధికా రులకు తెలిపారు. సింహాచలం వద్ద బీఆర్టీఎస్ పనుల పురోగతి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై మొక్కల ట్రిమ్మింగ్ పనులు ఎప్పటికప్పుడు చేయాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ సింకర్నైజేషన్ పనులు పూర్తి చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. రోడ్డు భద్రతా సంకేతాలు, పేవ్‌మెంట్ గుర్తులు, ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా పెద్ద సైజులో సూచిక బోర్డులను, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్స్, రంబుల్ స్ట్రిప్పులు ఏర్పాటుచేయాలని ఎన్ హెచ్ అధికారులకు ఆదేశించారు. అదేవిదంగా ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్, వినియోగంలో లేని సిగ్నల్ లైట్లు, వైర్లు తొలగించాలని జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. మానవ తప్పిదాలతోనే అత్యధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా, సెల్‌ఫోన్ వినియోగిస్తూ ఆయా వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద ఎత్తున డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా ముమ్మరంగా చేపట్టాలన్నారు . జిల్లాలో గత సంవత్సరం డ్రంక్ అండ్ డ్రైవ్ క్రింద 11, 190 కేసులు నమోదు జరిగిందని, వీరిలో 107 మందికి జైలు శిక్షలు పడినట్లు పేర్కొన్నారు. 657 మంది కమ్యూనిటీ సేవ విధులు చేసారని తెలిపారు. సుమారు రూ.4 కోట్లు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. మొత్తం 1140 మంది డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేసినట్లు ఆయన చెప్పారు. ఇన్సూరెన్స్ లేకపోయినా హిట్ అండ్ రన్ ప్రమాదాలలో చనిపోయిన వారికి రూ.2లక్షలు, క్షతగాత్రులకు యాభై వేల రూపాయలు సంబంధిత ఆర్డీవోలు ద్వారా అందించాలని ఆయన అన్నారు. సీత కొండ మలుపు ప్రాంతంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వారం రోజుల్లో తగు చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి, ఆర్టీఏ, పోలీస్, విఎంఆర్డీఏ అధికారులను ఆదేశించారు. స్కూలు, కళాశాల యాజమాన్యాలు ప్రమాదాల నివారణకు కమిటీలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు జిల్లా రోడ్డు భద్రత కమిటీకి తెలిపారు. ఐరాడ్ యాప్‌లో వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్, ఆర్టీఏ సిబ్బంది ప్రతి ప్రమాదాన్ని వివరాలను ఈ యాప్‌లో తప్పకుండా నమోదు చేయాలని అన్నారు. కూర్మన్నపాలెం నుంచి లంకెలపాలెం వరకు రోడ్డు మధ్యలో గ్రిల్ సరిగా లేనందున ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే గ్రిల్ ఏర్పాట్లు చేయాలని జీవీఎంసీ అధికారులు ఆదేశించారు. జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ రోడ్డుపై ట్రాఫిక్ సైన్ బోర్డ్స్ హాస్పిటల్స్, స్కూల్‌జోన్ ప్రాంతాల్లో ఏర్పాట్లకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై జాయింట్ ఇన్స్‌పెక్షన్ నిర్వహించే చర్యలు తీసుకుంటామని అన్నారు. పలు ప్రాంతాలలో అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ అన్ని చోట్ల పునరుద్ధరిస్తున్నామని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ సింకర్నీజేషన్ కొరకు పలు సంస్థలతో అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. ఉప రవాణా కమిషనర్ జి.సి.రాజారత్నం గత సమావేశం నుండి ఇప్పటి వరకు చేసిన పనులని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో పోలీస్, జీవీఎంసీ, ఆర్అండ్‌బి, పంచాయితీరాజ్, ఎపిఇపిడిసిఎల్, డిటిసి కార్యాలయం సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ, పలువురు ఎన్‌హెచ్, పోలీస్, ఆర్‌టిసి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యోగా గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన

మాధవధార, మార్చి 15, ప్రభాతవార్త



దేవరపల్లి పంచాయితీ పార్క్ నందు విఎంఆర్‌డిఎ నిధులు రూ.72 లక్షల వ్యయంతో లైబ్రరీ, యోగా గదుల నిర్మాణం, నడక దారి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు విఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ సనపల చంద్రమౌళి అధ్యక్షతన శంకుస్థాపన గావించిరి. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వాహక ఇంజినీర్ సింగ్ ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు రవిశంకర్ రమణారావు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ప్రయోజనాలకి దోహదం పడుతున్న రైతు భరోసా కేంద్రాలు

### రైతు భరోసా కేంద్రాలు.. పల్లె ప్రగతికి సోపానాలు -రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

మునగపాక, మార్చి 15, ప్రభాతవార్త



రైతు ప్రయోజనాలకు దోహదం పడుతున్న రైతు భరోసా కేంద్రాలు నిలుస్తున్నాయని యల మంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి.రమణమూర్తి రాజు (కన్న బాబురాజు) అన్నారు. మండలం లో చూచుకొండ గ్రామంలో శుక్రవారం రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడిన రైతు కుటుంబాలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసా అందిస్తుందని అన్నారు. విత్తనాలు సరఫరా మొదలు పంటలు అమ్ముకునే వరకు రైతన్నలకు రైతు భరోసా కేంద్రాలు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నాయని అన్నారు. కల్తీ లేని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను రైతు భరోసా కేంద్రంలో కొనుగోలు చేసుకోవచ్చని ఆయన అన్నారు. రైతులకు సలహాలు సూచనలు కూడా రైతు భరోసా కేంద్రం ద్వారా అందిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటిసి పెంకేటి స్వామి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్యి నాయుడు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, అంగన్వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం



రంపచోడవరం, మార్చి 15, ప్రభాతవార్త

ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన నాకు రంపచోడవరం నియోజకవర్గం టిడిపి సీటు కేటాయించిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడుకు, నారా లోకేష్‌కు, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చం నాయుడుకి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు, బిజెపి నాయకులకు మిరియాల శిరీష దేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం రంపచోడవరంలోని స్థానిక భాను కళ్యాణ మండ పంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రంపచోడవరం నియోజక వర్గం నూతన అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ ఉమ్మడి టిడిపి అభ్యర్థి శిరీష దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ తాను అంగన్వాడి వర్కర్‌గా సుమారు 8సం.ల పాటు పని చేశానని ఆ సమయంలో తన భర్త మఠం భాస్కర్ రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేసే వారిని అతనిపై ఉన్న కోపంతో ఎమ్మెల్సీ అనంతబాబు అంగన్వాడీ వర్కర్‌గా పనిచేస్తున్న తనపై వేధింపులకు పాల్పడే వారిని వాళ్ళ వేధింపులు భరించలేక ఉద్యోగాన్ని వదిలేసి తన భర్తతో పాటు పార్టీలో జరిగే కార్యక్రమాల్లో తిరిగే దానిని ఇటీవల వాళ్ళ కుటుంబ సభ్యులు ఇచ్చిన ప్రోత్సాహంతో రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు తెలుగుదేశం పార్టీలో దరఖాస్తు చేయడం జరిగిందని తన దరఖాస్తు పరిశీలించిన అధిష్టానం బిజెపి, టిడిపి, జనసేన కూటమి ఉమ్మడి అభ్యర్థిగా తనను ప్రకటించారని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో అనంత బాబు అక్రమాలు అరికట్టాలంటే టిడిపి జెండా రంపచోడవరం నియోజకవర్గంలో ఎగరాలని దానికి కూటమిలోని ప్రతి నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీ విజయానికి సహకరించాలని కోరారు. అనంతబాబు రంపచోడవరం నియోజకవర్గంలో నామమాత్రంగా ఎమ్మెల్యేను గెలిపించి వారిని అడ్డుపెట్టుకుని ఇక్కడ అభివృద్ధికి వచ్చిన కోట్ల రూపాయల నిధులను కాజేస్తున్నారని త్వరలోనే నియోజక వర్గ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. అనంతరం రంపచోడవరం నియోజకవర్గం నూతన అబ్జర్వర్ చెల్లు బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ రంపచోడవరం టిడిపి సీటు శిరీష దేవికి ప్రకటించడంతో అక్కడక్కడ కొద్దిపాటి అసంతృప్తులు ఉన్నాయని వారు తమతో మాట్లాడి వాటిని సరిచేసుకోవాలని అలాగే అధిష్టానం ఇచ్చిన ఆదేశాలనుసారం వారు ప్రకటించిన అభ్యర్థిని గెలిపించడమే ధ్యేయంగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం టిడిపి మండల అధ్యక్షులు బుజ్జి, గంగవరం మండల అధ్యక్షులు అర్జున్, టిడిపి రంపచోడవరం మాజీ అధ్యక్షులు అడబాల బాపిరాజు, జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు కాకి స్వామి, రంపచోడవరం టిడిపి జనసేన పార్టీల సమన్వయకర్త కుర్ల రాజశేఖర్, రంపచోడవరం మండల జనసేన అధ్యక్షులు శ్రీనివాస్, 11 మండలాల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ పోలీస్ శాఖలో అవినీతి కంపు

### ఏసీబీకి చిక్కిన ఆరిలోవ ఎస్సై అవినీతే నిదర్శనం -అక్రమాలు, దందాలు, లంచాలతో మాయని మచ్చ -స్పా, మసాజ్ సెంటర్ల నుండి మామూళ్లు..! -మిగిలిన అవినీతి ఖాకీల వ్యవహారం బయటపడేదెప్పుడో..?

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

జవాబుదారితనం, పారదర్శకంగా వ్యవహరించాల్సిన పోలీసు శాఖ కొందరు అధికారులు, సిబ్బంది తీరుతో అప్రతిష్టపాలవుతోంది. కొందరు ఖాకీలు సస్పెండ్‌కు గురవ్వడం, తాజాగా ఆరిలోవ ఎస్సై లంచం తీసుకొంటూ ఏసీబీకి చిక్కిన వ్యవహారం వంటివి విశాఖ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత దిగ జార్చే విధంగా ఉన్నాయి. ఒకపక్క వినూత్న కార్యక్రమాలతో పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ నగర పోలీసులకు మంచిపేరు తెస్తుంటే మరోపక్క కొందరు అధికారులు, సిబ్బంది మాత్రం అవినీతికి పాల్పడుతూ చెడ్డపేరు తెస్తున్నారు. పలువురు అధికారులు, సిబ్బందిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై సీపీ రవిశంకర్ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నా మేము అంతే మారం అంటున్నారు. అందుకు తార్కాణం ఆరిలోవ పోలీస్ స్టేషన్లో ఎస్సై హరికృష్ణ.. ఓ కేసు సెటిల్ చేసినందుకు తనకు రూ.30 వేలు ఇవ్వాలని విజయనగరం జిల్లా బొండపల్లికి చెందిన వ్యక్తిని ఎస్ఐ హరికృష్ణ డిమాండ్ చేశారు. తన వద్ద డబ్బుల్లేవని, ఇప్పటికే అప్పుల పాలైపోయానని బాధితుడు చెప్పారు. అయినప్పటికీ రూ.పది వేలు అయినా ఇవ్వాల్సిందేనని ఎస్ఐ హరికృష్ణ స్పష్టంచేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఎసిబి అధికారులు లంచగొండి ఎస్సై హరికృష్ణ అవినీతి బాగోతాన్ని బయటపెట్టారు. ఇదే రకంగా విశాఖ నగరంలోని పలు పోలీసు స్టేషన్లలో అవినీతి షరామామూలైంది.

### విచ్చలవిడిగా వసూళ్లు...

విశాఖ నగర పోలీస్ శాఖలో వసూల్ రాజాలు ఇటీవల కాలంలో రెచ్చిపోతున్నారు. అవకాశం దొరకడమే తరువాయి అన్నట్టు విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నారు. గతంలో పద్మనాభం పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ సస్పెండ్‌కు గురైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత నగరంలో పలు పోలీస్ స్టేషన్లలో ఖాకీల వసూళ్లపై ఫిర్యాదులు రావడంతో ఇప్పటి సీపీ రవిశంకర్ దృష్టి సారించి చర్యలు కూడా చేపట్టారు. రోడ్డుపక్కన తోపుడుబండ్లపై విక్రయాలు చేసుకునే చిరువ్యాపారుల నుంచి హోటళ్ల, లాడ్జిలు, స్క్రాప్, సిమెంట్, హార్డ్‌వేర్ దుకాణాలు, బార్‌లతోపాటు ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు, ఇంకా గుట్కా, ఆయిల్, ఇసుక, గ్రావెల్ మాఫియా నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉండనే ఉన్నాయి. మరి కొందరు రాత్రి రోడ్డుపై లోడుతో వచ్చిపోయే వాహనాలను ఆపి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు విమర్శ లు వినిపిస్తున్నాయి. మరికొందరు నగరంలో అనధికారికంగా నడుస్తున్న మసాజ్ సెంటర్లు, పేకాట డెన్‌ల నిర్వాహకులతో కుమ్మక్కై నెలవారీ భారీగా మామూళ్లు తీసుకుంటున్నట్టు ప్రచారం జరుగుతుంది.

### స్పా, మసాజ్ సెంటర్ల నుండి మామూళ్లు...

నగరంలోని మసాజ్ సెంటర్ల నుంచి కొంతమంది పోలీస్ అధికారులకు నెలవారీ మామ్మూళ్లు అందుతు న్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆకస్మిక తనిఖీలు పేరుతో నిర్వాహకులను బెదిరించి దారికి తెచ్చుకున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. సాధారణ మసాజ్ సేవలందించే సెంటర్ల నుంచి కొంతమొత్తం.. క్రాస్ మసాజ్, ఆ ముసుగులో వ్యభిచారం నిర్వహించే సెంటర్‌ల నుంచి రెట్టింపు మొత్తాన్ని గుంజుతున్నట్టు పోలీస్ వర్గాల్లోనే ప్రచారం జరుగుతోంది. నెలవారీ వసూళ్ల పర్వంలో కొన్ని మసాజ్‌సెంటర్ల నిర్వాహకులే మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. నగరంలోని మసాజ్ సెంటర్ల నుంచి కొంతమంది పోలీసులకు ప్రతినెలా రూ.15లక్షలు మామూళ్లుగా అందుతున్నట్టు చెబు తున్నారు. నగరంలోని కొన్ని మసాజ్ సెంటర్ల నుంచి నెలకు రూ.పది వేలు, మరికొన్ని సెంటర్ల నుంచి రూ.ఐదు వేలు చొప్పున మామ్మూళ్లను పోలీస్ అధికారులకు అందుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నా యి. ఈ నేపథ్యంలో తాజాగా పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి నగర వ్యాప్తంగా స్పా కేంద్రాలపై దాడులు నిర్వహించారు. అయితే స్పా కేంద్రాల నుండి మామూళ్లు వసూలు చేస్తున్న అవినీతి ఖాకీలను గుర్తించి చర్యలు చేపట్టలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

### అవినీతి ఖాకీపై చర్యలేవి..

పిఎంపాలెం పోలీస్ స్టేషన్లో కలెక్షన్ కింగ్‌గా చెప్పుకొనే అవినీతి బ్లూకోట్ ఖాకి పిఎంపాలెం పోలీస్ స్టేషన్ కు ఉన్న పేరును చెడగొడుతున్నాడు. స్టేషన్ హౌస్ అధికారికి తెలియకుండా సదరు కలెక్షన్ కింగ్ ఖాకి అనేక వ్యవహారాలను నడిపిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేరస్తులతో చెట్టాపట్టాల్ వేసు కొంటూ పోలీసుశాఖకు కళంకంగాపాలను ప్రోత్సహిస్తున్నట్టు ఆరోపణలు కూడా ఉన్నాయి. విజిలెన్స్ పోలీ సింగ్ పేరిట ప్రతీ గల్లీ గల్లీ సంచరిస్తూ అక్రమార్కులను గుర్తించి డబ్బులు దండుకోవడం అవినీతి ఖాకీకి మామూలు విషయమని విమర్శలు ఉండనే ఉన్నాయి. పిఎంపాలెం స్టేషన్ హౌస్ అధికారికి తెలియకుం డా ఎంతో జాగ్రత్తగా వ్యవహారాలు నడిపిస్తున్న అవినీతి ఖాకీపై చర్యలు తీసుకోవాలని మిగిలిన పోలీసుల కు కూడా అవినీతి మరకలు అంటుకుంటాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలంలో పూర్తిగా తుడిచి పెట్టుకుపోతున్న వైసిపి

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

గొలుగొండ మండలం పాత మల్లంపేట పంచాయితీలో వార్డు మెంబరు మరియు మాజీ ఎంపీటీసీతో సహా సుమారుగా 50 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరిక ఇప్పటికే గొలుగొండ మండలం నుంచి పలు పంచాయితీల నుంచి వైసీపీ ఖాళీ అయిపోయింది ఇప్పుడు పాతమల్లంపేటలో భారీ ఎత్తున వైసీపీ గుడిసెం పార్టీకార్డ్ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం కండువా కప్పుకున్నారు.

## ఎస్ఎన్ పేటలో అనితకు అపూర్వ స్వాగతం..

నర్సీపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి జనసేన బిజెపి పార్టీల పాయకరావుపేట నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత కోటవురట్ల మండలం ఎస్ఎన్‌పేట గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామంలో అడుగు పెట్టిన వెంటనే మహిళలు ఎదురుపడి ఘన స్వాగతం పలికారు. నుదుటిన తిలకం దిద్ది హారతులు ఇచ్చి అమ్మ నీకు మంచి రోజులు వస్తాయి నువ్వు మా ఎమ్మెల్యేగా మా ముందుకు వస్తా ఉంటావు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని కలిసి టిడిపి మేనిఫెస్టోను తెలియజేస్తూ గతంలో 1500 కోట్లతో చేపట్టిన ఉన్నప్పుడు పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం కల్పిస్తే 37 అంశాలను మీ ముందు ఉంచుతున్నానని వాటి పరిష్కారానికి ఏర్పడే ప్రభుత్వం ఆధ్వర్యంలో సాధించి తీరుతానని హామీ ఇచ్చారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను జగన్ మీరు తీరును తెలియజేసి ప్రస్తుత పరిస్థితులలో చిన్నకుర్రోలు కూడా స్థితిలో ఉన్న ఈ రాష్ట్రాన్ని ఒక చంద్రబాబు నాయుడు కాపాడగలరని 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చూసేలాగు ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. ఆమె వెంట జనసేన టిడిపి నాయకులు ఉన్నారు.

## యానాద్రి కాలువ పూడికతీత పనులు ప్రారంభం..



యలమంచిలి, మార్చి 15, ప్రభాతవార్త

యలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు చొరవతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో 30వ్రేన్ వైన్ మౌంటెడ్ జెసిబి యలమంచిలి పురపాలక సంఘానికి అందజేయడం జరిగింది. శుక్రవారం మున్సి పల్ వైస్‌చైర్మన్ రమణకుమార్ వైస్ చైర్మన్ ఆరేపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ కేవీ కొండలరావు చేతుల మీదుగా కొత్త 30వ్రేన్ వైన్ మౌంటెడ్ జెసిబిని ప్రారంభించారు. ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి గుర్రప్ప కళ్యాణమండపం ప్రక్కన ఆనుకొని ఉన్న యానాద్రి కాలువ సెంట్ జ్యూస్ కరస్పాండెంట్ రెడ్డి మాస్టారు ఇంటి వరకు మెయిన్ రోడ్‌లో ఉన్న పెద్ద కాలువలో ఉన్న పూడికను తొలగిస్తామని కమిషనర్ కొండలరావు తెలిపారు. యల మంచిలి పట్టణానికి ప్రధాన సమస్యగా ఉన్నటువంటి యానాద్రి కాలువ పూడిక సమస్య సంవత్సరాల నుండి తీరని లేదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు జెసిబి మున్సిపల్ కార్యాలయానికి ఇవ్వడంతో ఈ సమస్య తొలగిపోతుందని తెలిపారు. కౌన్సిలర్లు, వెంకట్, కో-ఆప్షన్ మెంబర్ దూది నరసింహమూర్తి, మున్సిపల్ ఏ.ఈ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు త్రినాథ్, సెక్రటరీలు పాల్గొన్నారు.

## మూత్రపిండాలకు ముందస్తు జాగ్రత్తలు మేలు : డా.కుప్పిలి సురేష్ బాబు



పీఎం పాలెం, మార్చి 15, ప్రభాతవార్త

వైద్యంలో ఎన్నో అత్యాధునిక పద్ధతులు వచ్చినప్పటికీ ఆందోళన కలిగించే దీర్ఘకాల వ్యాధుల్లో ఈ కిడ్నీ వ్యాధి ఒకటిగా ఉండి ప్రపంచవ్యాప్తంగా వేధిస్తుంది. మానవ శరీరంలో అతి ముఖ్యమైనవి మూత్రపిం డాలు. రక్తంలోని మలినాలను ఇతర ప్రమాదకర పదార్థాలను శుద్ధిచేసి బయటికి పంపే ప్రక్రియ చేస్తుంది. ఈ మూత్రపిండములు. దాని పనితీరు ఆధారంగా మిగతా శరీర భాగాలు సమతుల్యం చెంది సమర్థంగా పనిచేసి మనకు రక్షణ కల్పిస్తాయి. ప్రతి ఏటా కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతుంది. ప్రతి పది మందిలో ఒకరు కిడ్నీ వ్యాధి ఉంది. దీనిని సైలెంట్ కిల్లర్‌గా అనగా నిశ్శబ్ద శత్రువుగా వర్ణిస్తారు. దీనికి కారణాలు ఏమనగా జీవన విధానంలో మార్పులు, అధిక రక్తపోటు, మధుమేహం, ఇతర వ్యాధులు, అధిక బరువు, మూత్రకోశ వ్యాధులు, అనువంశిక మూత్రపిండ వ్యాధులు, మాదక ద్రవ్యాలు, విష పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన, మలేరియా, నొప్పిని తగ్గించే మందులు ఎక్కువగా వాడటం, దీని లక్షణాలు ఏమనగా 90శాతం వరకు ఏ వ్యాధి లక్షణాలు కనిపించవు, రక్తహీనత, మతి మరుపు, కిడ్నీల చుట్టుపక్కల నొప్పి, మూత్రనాళంలో వచ్చే ఇన్ఫెక్షన్స్, మూత్రపిండాల్లో ఉండే రాళ్లు, చర్మం పెళుసుగా మారి దురదగా మంటగా ఉండడం, ముఖము, మోకాళ్ళు, కీళ్ళు కళ్ళు, పాదాలు, చీల మండలు, ఉబ్బడము, శ్వాసక్రియలో హెచ్చుతగ్గులు, ఆకలి లేకపోవడం, కండరాల తిమ్మిరి, ఏకాగ్రత లేకపోవడం నిద్ర రాకపోవడం, రావలసినంత మూత్రం రాకపోవడం, తరచూ మూత్రం రావడం, మూత్రంలో మంట, నొప్పి. ఈ మూత్రపిండాల ముఖ్యమైన విధులు ఏమనగామ రక్తంలోని మలినాలను ప్రమాదకర పదార్థాలను శుద్ధిచేసి బయటకు పంపే శరీరావయవములలో కిడ్నీలు ప్రాముఖ్యత కలిగినవి. మన శరీరంలో ఏర్పడే సోడియం పొటాషియం మొదలగు వాటిని సమతుల్యం చేస్తుంది, మన శరీరంకు ఎంత నీరు అవసరము అంతే ఉంచి మిగిలిన వాటిని బయటకు పంపిస్తుంది. రక్తమును ఏర్పరచడానికి కావలసిన రీతిలో ఎరిత్రో పయోటిన్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. విటమిన్-డి కిడ్నీల ద్వారా ఏర్పడు తుంది. జాగ్రత్తలు ఏమనగా ఇంతటి ప్రాముఖ్యత కలిగిన కిడ్నీలను జాగ్రత్తగా కాపాడుకోవాలి మంచి నీళ్ళు దారాళంగా తెసుకోవాలి, రోజుకు 12 నుండి 15 గ్లాసుల వరకు తీసుకోవాలి లేదా రెండు లేదా మూడు లీటర్ల వరకు తీసుకోవాలి. ఎక్కువ అనగా కొబ్బరి నీరు, బత్తాయి రసం, నిమ్మరసం, మజ్జిక కూడా తీసుకోవాలి, నొప్పి నివారణ మందులు ఎక్కువగా వాడకూడదు. ముఖ్యంగా ఎక్కువ ద్రవపదా ర్థాలు తీసుకోవాలి. ధూమపానం మద్యపానం చేయకూడదు. గుండె, షుగర్ సమస్యలను అధిక రక్తపోటు ను అదుపులో పెట్టుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో తాజా, కాయగూరలు, పండ్లు, తృణధాన్యాలు ఉండాలి. అధికశాతం చక్కెరగాని ఉప్పుగాని ఉన్న ఆహార పదార్థాలను తీసుకోకూడదు. అలాగే ఫాస్ట్ ఫుడ్స్‌ను కూడా తీసుకోకూడదు, సమతుల ఆహారం తీసుకోవాలి ఈ కిడ్నీ వైఫల్యం మూడు దశల్లో ఉంటుంది అవి ఏమనగా ఒకటి యా క్యూట్ కిడ్నీ డిసీజ్, రెండు ఆ క్యూట్ అండ్ క్రానిక్ కిడ్నీ డిసీజ్, మూడు క్రానిక్ కిడ్నీ డిసీజ్. వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా రక్తంలోని క్రియాటినిన్, బ్లడ్ యూరియా పరీక్షలు, జి ఆఫర్ పరీక్ష, అవసరమైతే బయాప్సీ పరీక్ష, ఎంఆర్ఐ, సిటి స్కాన్ పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్, కిడ్నీ ఫంక్షన్ టెస్ట్‌లు, ముఖ్యంగా ప్రారంభంలో గుర్తించి సమతుల ఆహారం తీసుకుని వైద్యుల్ని సంప్రదిస్తే అన్ని కిడ్నీ వ్యాధులకు డయాలసిస్ చేయవలసిన అవసరం ఉండదు. ఆహారం మార్పు, జీవన శైలి మార్పు, కొన్ని మందులతో మూత్రపిండ వ్యాధిని తగ్గించవచ్చు తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే డయాలసిస్‌ను చేస్తారు. పై విధంగా ప్రపంచ మూత్రపిండ దినోత్సవం సందర్భంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ ప్రజా వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు మూత్రపిండ వ్యాధులపై అవగాహన కలిగించారు.

## ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలి : నర్సీపట్నం ఆర్డీవో జయరాం



నర్సీపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలని నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి జయరాం అన్నారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎన్నికల ప్రక్రియపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న స్క్వాడ్ బృందాలు నిఘా పెంచాలని సూచించారు. ఎన్నికల కేంద్రాల వద్ద పరిస్థితిని సమీక్షించి ఖచ్చితమైన సమాచారాన్ని సెక్టార్ అధికారుల నుంచి సేకరించాలని పేర్కొన్నారు. ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో యలమంచిలి డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రతిభ



యలమంచిలి, మార్చి 15, ప్రభాతవార్త

యలమంచిలి గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎం.శిరీష రాష్ట్ర స్థాయి హాకీ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి అనకాపల్లి జిల్లా రన్నరప్ ట్రోఫీని సాధించడంలో కీలకపాత్ర పోషించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు ప్రకాశం జిల్లా మైనంపాడులో రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్ మహిళల హాకీ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో అనకాపల్లి జిల్లా తరుపున పాల్గొన్న కళాశాల విద్యార్థిని శిరీష చక్కని ప్రతిభను ప్రదర్శించి అనకాపల్లి జిల్లా రన్నరప్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ కుమారి శిరీషను, ఆమెకు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ డా.వై.పోలిరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతులకు పంటల ధృవపత్రాలు జారీ



యలమంచిలి, మార్చి 15, ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో లైన్ కొత్తూరు రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్ రావు రబీ పంట కాలంలో మండలంలో 1306 మంది రైతులకు వివిధ పంటలు వేసిన మినిము, పెసర, జనుము వేసిన రైతుల వివరాలను నమోదు చేసి వాళ్లకు ధృవపత్రాలు అందజేశారు. రైతులు అందరు రైతు భరోసా కేంద్రాలుని సద్విని యోగం చేసుకోవాలని రైతులను కోరారు. మండల వ్యవసాయ అధికారి మోహన్‌రావు మాట్లాడుతూ పీఎం కిసాన్ అమౌంట్ జమ అవ్వని రైతులను రైతు భరోసా కేంద్రాలును వ్యవసాయ సహాయకులు ద్వారా పరిష్కారం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ సంచాలకులు వసంతకుమారి, వ్యవసాయ అధికారి సరోజినీ, రైతులు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సిహెచ్ సోమేశ్వరరావు



యలమంచిలి, మార్చి 15, ప్రభాతవార్త

స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గత 20సం.గా పనిచేస్తున్న సిహెచ్ సోమేశ్వరరావుని గురువారం గుంటూరులో జరిగిన రాష్ట్ర మహాజనసభలో జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో అనకాపల్లి జిల్లా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ నుండి రాష్ట్ర కార్యదర్శిగా ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్టు రాష్ట్ర సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని అన్నారు. పెన్షనర్ల, ఫ్యామిలీ పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి అన్ని విధాల అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన సోమేశ్వరరావుకు సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## దివ్యాంగులతో ఓటు హక్కుపై జిల్లా కలెక్టర్ అవగాహన ర్యాలీ



పాడేరు, మార్చి15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో శుక్రవారం ఓటు హక్కు అవగాహన మీద దివ్యాంగులతో ర్యాలీని జిల్లా కలక్టర్ ఎం.విజయ సునీత ఆధ్వర్యంలో జరిగింది. ఓటు విలువను తెలుపుతూ, అందరూ పాల్గొనాలని, ప్రజాస్వామ్య సౌధాన్ని నిర్మించాలని నినాదాలు చేస్తూ దివ్యాంగులు ఈ ర్యాలీలో పాల్గొ న్నారు. ధృడమైన ప్రజాస్వామ్యానికై ఆగిపోలేదు, అలిసిపోలేదు, ఓటు వేయడానికి వెళ్తున్నాం.. అనే నినాదాలుతో చేసిన ఈ ర్యాలీలో జాయింట్ కలక్టర్ కుమారి భావన వశిష్ట్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.అభిషేక్, సబ్-కలెక్టర్ దాత్రిరెడ్డి, సహాయ సంచాల కులు, వికలాంగుల సంక్షేమ శాఖ మాధవి, ఎస్ డబ్ల్యుఇపి కో-ఆర్డినేటర్ వివిఎస్ శర్మ, జిల్లా మైక్రో ఇరిగేషన్ ఆఫీసర్ రహీం, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## సిఫారసు బదిలీలను తక్షణమే రద్దు చేయాలి : యుటిఎఫ్ డిమాండ్




పాడేరు,మార్చి15,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖలో ప్రభుత్వం చేపట్టిన అక్రమ బదిలీలను తక్షణమే రద్దు చేయా లని అల్లూరి సీతారామరాజు-పాడేరు జిల్లా యుటి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు డిమాండ్ చేశారు. పాఠశాల విద్యాశాఖలో ప్రభుత్వం మే నెలలో ఉపాధ్యాయ బదిలీలను కౌన్సిలింగ్ ద్వారా చేపట్టి పూర్తి చేసింది. ఒక సంవత్సరం కూడ కాల వ్యవధి గడవకుండ కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడిస్తు దొడ్డి దారిన అక్రమ బదిలీలను ప్రభుత్వం చేపట్టడం అవినీతికి నిదర్శనం. అక్రమ బదిలీలను తక్షణమే రద్దు చేయాలి. పాఠశాల విద్యాశాఖలో రోజు వారీ రివ్యూలు నిర్వహించే ముఖ్యమంత్రి అక్రమ బదిలీల విషయంలో ధ్యానం పాటించడం సరికాదు. తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని అక్రమ బదిలీలను రద్దు చేయాలని అలా జరగని పక్షంలో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఉద్యమం ఉధృతం చేస్తాం హెచ్చరించారు. జిల్లా సహాధ్యక్షులు చీకటి నాగేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.గంగాధర్, జి.సతీష్, జి.దుక్కులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సుస్మిత ఆధ్వర్యంలో డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన



అరకులోయ, మార్చి 15, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ పరిధిలో సర్పంచ్ పెట్టెలి సుస్మిత ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం పద్మాపురం మేజర్ పంచాయతీ పరిధిలో పలుచోట్ల డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. పంచాయితీ పరిధిలోని ఎండపల్లివలస సచివాలయం వద్ద అలాగే పద్మాపురం ఉషోదయ రోడ్లో ఒక డ్రైనేజీ, భగత వీధిలో మరో డ్రైనేజీ నిర్మాణాలకు సర్పంచ్ సుస్మిత శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుస్మిత మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు జోరుగా జరుగు తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు అమలయ్యాయన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలన్న, తిరిగి కొత్త పథకాలు ఇంటి వద్దకు చేరాలన్నా ప్రజలు వైసిపికి ఓటు వేసి మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కాగా తాను 15వ ఆర్థిక సంఘం నిధులతో డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసినట్లు ఆమె తెలిపారు. వైసీపీ నాయకులు సుక్ర పాల్గొన్నారు.

## మత్స్యకార సొసైటీ ఓట్లు లిస్టు ప్రచురణ



నక్కపల్లి, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట గ్రామ సచివాల యంలో మత్స్యకార సొసైటీ ఓట్లు జాబితాను సచి వాలయంలో లిస్టు ప్రచురించారు. గురువారం మత్స్యకార సొసైటి అధ్యక్షులు పిక్కి కోదండరావు, జెడ్పిటిసి గోసలకాసులమ్మ ఆధ్వర్యంలో 607ఓట్లు లకు సంబంధించి మత్స్యకారులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని గ్రామ సచివాలయ ఫిషరీస్ అసిస్టెంట్ త్రినాథ్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో మత్స్యకార నాయకులు పిక్కి గంగరాజు, పిక్కి దేవుడు, వాసుపల్లి రాము, యజ్జల అప్పలరాజు, మైలపిల్లి బాబ్జి, పిక్కి చిన్నారి, కారే తాతాజీ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల అభ్యసనాసామర్థ్యాలు పరిశీలన : మండల విద్యాశాఖాధికారి కె.నరేష్



నక్కపల్లి, మార్చి15, ప్రభాతవార్త

స్థానిక కె.జీ.బీ.వీ పాఠశాలలో విద్యార్థుల అభ్యసనాసామ ర్థ్యాలను ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు ఆధ్వ ర్యంలో లిప్ పరిశీలనా బృందం శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించినట్లు మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ తెలి పారు. సబ్జెక్ట్ విషయనిపుణులచే చిన్నారుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధనా సాధనాపీరియడ్లు ఎలా బోధిస్తున్నారో పరిశీలించారు. దీనికి సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పరీక్షలు నిర్వహించిన అనంతరం ఇప్పటివరకూ వారు సాధించిన ప్రగతిని నేరుగా చిన్నారుల వద్దకు వెళ్ళి పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సలీమా, నాగలక్ష్మి, సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్‌లు రామకృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో శంఖారావం



నక్కపల్లి, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలోని అమలాపురం గ్రామం పాటిమీద లింగాల చెరువు వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్ద శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో శంఖారావం పేరుతో రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు తెలుగుదేశం, జనసేన, బిజెపి, పార్టీ శాసనసభ ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు టిడిపి మేనిఫెస్టోను వారికి వివరించి చంద్రబాబు ఈ రాష్ట్రానికి ఎందుకు అవసరమో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీసెల్ లక్ష్మణరావు, మండల ఉపాధ్యక్షులు అయినంపూడి అప్పలరాజు, అప్పలరాజు, శంకరావు, గబ్బర్ సింగ్, గోవింద్, వై.అప్పలరాజు, సత్తబాబు, వంకరమణ, లోవరాజు, రాజు, రావి అప్పారావు, చింతకాయల సత్యం, నానాజీ, అమలాపురం గ్రామ శాఖ అధ్యక్షులు సూరకాసుల గోవిందరావు తదితరులు కలిసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లింగాలరాయి చెరువు దగ్గర పనిచేస్తున్న కూలీలకు వివరించారు. ఈ మేరకు శంకరావం కార్యక్రమం పథకాలు కరపత్రాలను పంపిణీ చేశారు.

## స్పందన సమస్యల పరిష్కారానికి అధికారుల శ్రద్ధ : జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత



పాడేరు, మార్చి 15, ప్రభాతవార్త

స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు పరిష్కా రానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్, ఐటిడి ఏపిఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, డి.ఆర్.ఓ పద్మావతితో కలిసి వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 75 వినతులను స్వీకరించారు. స్వీరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులకు అందించి పరిష్కారానికి చొరవ చూపాలని స్పష్టం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాడేరు మండలం మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టెమ్మ మినులూరు పంచాయితీ పరిధిలోని ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు, స్థంబాలకు మరమ్మతులు చేపట్టాలని, పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని వినతిపత్రం సమర్పించారు. హుకుంపేట మండలం కొట్నాపల్లిలో నిర్వహిస్తున్న నల్లరాయి క్వారీ వలన గ్రామస్తులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని క్వారీని నిలుపుదల చేయాలని కె.చిట్టిబాబు వినతి పత్రంలో పేర్కొన్నారు. హుకుంపేట మండలం పలు పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు నిర్మించానని సంబంధిత బిల్లులు మంజూరు చేయాలని జె.వరహాలు దరఖాస్తును అందజేశారు. హుకుంపేట మండలం మజ్జివలస నుండి కొండయ్యపాడు గ్రామం వరకు ఏడు కిలోమీటర్లు రోడ్డు నిర్మించాలని బూర్జ ఎంపిటిసి మజ్జి హరి వినతిపత్రంలో సమర్పించారు. చింతపల్లి మండలం అంజలి శనివారం మాడెంబంధ గ్రామం నుండి పాల మామిడి గ్రామం వరకు మూడు కిలో మీటర్ల రోడ్డు నిర్మించాలని సి.హెచ్.రామారావు వినతి పత్రం అందజేశారు. పాడేరు మండలం వంట్ల మామిడి పంచాయితీ నందిగరువు గ్రామస్తులు నందిగరువు నుండి 12వ మైలురాయి వరకు రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ.ఇ. డి.వి.ఆర్.ఎం.రాజు, పంచాయితీ రాజ్ ఇఇ కొండయ్య పడాల్, ఐసిడిఎస్ పి.డి. సూర్యలక్ష్మి, ఎస్.డి.సి, వి.వి.ఎస్.శర్మ, పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకలు నరసింహులు, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, డివిజనల్ పంచాయితీ అధికారి పి.ఎస్.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తులపుట్టు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లాంకులు పంపిణీ

పాడేరు,మార్చి15,ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండ లం గుత్తులపుట్టు ఆశ్రమ పాఠశాల, మోదా పుట్టు బాలుర ఆశ్రమ పాఠశాలలో డా.వై. ఎస్.ఆర్.టి.ఎస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్లాంకులు, పెన్నులు పంపిణీ శుక్రవారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎటిడబ్ల్యుఓ రజని, ఉపాధ్యా యులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ లిల్లి సురేష్, అల్లూరి జిల్లా వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ సురేష్‌కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 11 మండల విద్యార్థినులు 10/10 శతశాతంతో ఉత్తీర్ణత సాధించాలనీ కోరారు.

## బీఆర్ టీ కాలనీలో దారుణం

### వివాహేతర సంబంధంకు అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చిన భార్య

అనకాపల్లి, మార్చి 15, ప్రభాతవార్త

వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నారని హతమార్చిన ఉదంతం కలకలం సృష్టించింది. మండలంలోని బీఆర్‌టీ కాలనీలో జరిగిన ఉదంతంపై గ్రామ ఉప సర్పంచ్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఆలస్యంగా విషయం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే పిసినికాడ పంచాయతీ పరిధిలో బీఆర్ టీ కాలనీలో దేవి అనే గృహిణి అప్పారావు అనే వ్యక్తితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అప్పారావు, దేవి మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. దేవికి గ్రామంలో ఒక వైసీపీ నాయకుని తో అక్రమ సంబంధం ఉందనే విషయమై భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. గొడవ జరిగినప్పుడు దేవి వెనుక వీధిలో ఉన్న తన పుట్టింటికి వెళ్లిపోయేది. అలాగే మరోసారి గొడవ జరగడం, దేవి వెళ్లిపోవడం జరిగింది. ఈ నేపథ్యంలో ఈనెల 11న మధ్యాహ్నం 3 గంటలకు పుట్టింటి నుంచి భర్తకు భోజనం కేరియర్ తీసుకువచ్చింది. భోజనం చేసిన అప్పారావు కొద్దిసేపటికి నోట్లో నురగలు కక్కుతూ ఇంటి బయటకు వచ్చి పడిపోయినట్లు తెలిసింది. వెంటనే దేవి తన ప్రియుడు, వైసీపీ నాయకునికి ఫోన్ చేసి ఇంటికి రప్పించినట్లు భోగట్టా. ఇద్దరూ కలిసి అప్పారావును ఇంట్లోకి తీసుకువెళ్లి ఉరి పోసుకున్నట్లు నాటకం ఆడారని, దీనిపై గ్రామ ఉప సర్పంచ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అనంతరం మృతదేహాన్ని స్మశానానికి తీసుకువెళ్లి క్రిస్టియన్ ఆచారం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిసింది. కాగా కాలనీలో చక్రం తిప్పుతున్న వైసీపీ నాయకుడు రౌడీ షీటర్ కూడా కావడంతో విషయం వెలుగులోకి ఆలస్యంగా వచ్చింది.

# రూ.1.20 కోట్లు ఉపాధి హామీ నిధులతో సిసిరోడ్లు

## మండల వైసిపి అధ్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ



రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల ఏడు పంచాయితీలలో రూ.1.20 కోట్లు ఉపాధిహామీ నిధులతో సిసి రోడ్లు పనుల ప్రారంభోత్సవాలు జరిగాయని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. 14 తేదీన కలెక్టర్ ఈపనులకు మంజూరు జారీ చేసారన్నారు, గతంలో ఎమ్మెల్సీ అనంత సత్యఉదయభాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పనులకు ప్రారంభపూజలను చేసారన్నారు. మిగతా పంచాయితీల్లో కూడా పనులు కూడా ప్రారంభించుట జరిగిందన్నారు. జడ్డంగి, అమీనాబాద్, దూసరపాము, తంటికొండ, లాగరాయి, లబ్బర్తి, చికిలింతల్లో పనులను సర్పంచ్, యంపిటిసీలు,పార్టీ శ్రేణులుతో కలిసి ప్రారంభించారని రామకృష్ణ అన్నారు. లాగరాయిలో సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి పూజలను చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి, బొడ్డు వెంకటరమణ, పార్టీశ్రేణులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏడుగురు గైర్హాజరు : చీఫ్ సూపరింటెండెంట్ సలోమి

రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో శుక్రవారం ఇంటర్ రెండోసంవత్సర కెమిస్ట్రీ, కామర్స్, ఒకేషనల్ పరీక్షలకు 220 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా వారిలో ఏడుగురు హాజరు కాలేదని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ సలోమి తెలిపారు. జనరల్ పరీక్షలు 211 మందిలో ఐదుగురు, ఒకేషనల్ తొమ్మిదిమందిలో ఇద్దరు హాజరు కాలేదని అన్నారు.

# పోషణ పక్వాడలో బాల్య వివాహాలను నిర్మూలిద్దామంటూ ర్యాలీ

రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి అంగన్వాడీ కేంద్రం..4 లో శుక్రవారం సూపర్‌వైజర్ అరుణలత ఆధ్వర్యంలో పోషణ పక్వాడలో బాల్యవివాహాలను నిర్మూలిద్దామంటూ ర్యాలీని అంగన్‌వాడీ వర్కర్లు నిర్వహించారు. ఈసందర్భంగా కిషోరబాలికలకు అవగాహన కార్యక్రమంలో అరుణలత మాట్లాడుతూ కిషోరబాలికలు పోషకాహారంతో పాటు చదువుపైదృష్టి సారించాలన్నారు. గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. 18సం. నిండకుండా జరిగే బాల్యవివాహాల వలన వచ్చే అనర్థాలను సూపర్‌వైజర్ అరుణలత వివరించారు. కిషోర బాలికల హక్కులను గురించి తెలిపారు. పోషణ పక్వాడలో భాగంగా ఏరోజు కార్యక్రమాన్ని ఆరోజే అప్‌లోడ్ చేయాలని అంగన్‌వాడీ వర్కర్లకు సూపర్‌వైజర్‌సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుణలత, అంగన్‌వాడీ వర్కర్లు కె.వెంకట లక్ష్మి, చిన్ని కుమారి, రమణి, సత్యవతి, పి.లక్ష్మి, కె.రాజేశ్వరి, ఎర్రయ్యమ్మ, గౌరీపార్వతి, వసంత, వరలక్ష్మి, నూకరత్నం, లక్ష్మీప్రసన్న, సిహెచ్.నూకరత్నం, లక్ష్మి, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# తంటికొండ ఫ్యామిలీ డాక్టరులో 53 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.నాగార్జున 53 మందికి వైద్యపరీక్షలు చేసి మందులను ఇచ్చారు. గర్భవతులు, బాలింతలు కలిపి 11 మంది, చిన్నారులు తొమ్మిది మందికి పరీక్షలు చేసారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, సి.హెచ్.ఓ పద్మావతి, హెచ్ వి.రమాబాయి, లక్ష్మణరావు, ఎఎన్ఎమ్ కృష్ణకుమారి, హెల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, ఆశవర్కర్లు కోనా అమ్మిరాజు, దుర్గ, చెల్లయ్యమ్మ, కుమారి, 104 పైలెట్ శివకనకరాజు పాల్గొని సేవలను అందించారు.

# చికిలింతలో ఉపాధిహామీ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామంలో శుక్రవారం సర్పంచ్ కొండ్ల సూరిబాబు అధ్యక్షతన యంపిటిసి కోసూరి చిన్నామ్మలు సిసి నిర్మాణ రోడ్డు పనులకు పూజా కార్యక్రమంను జరిగింది. ఉపాధిహామీ నిధులతో జరుగుతున్న ఈపనులు కు గతంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ప్రారంభించారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. ఈగ్రామంలో కాకర దేవుడు ఇంటి నుండి కాకర జోగిరాజు ఇంటివరకూ ఈసిసి రహదారి నిర్మించడం జరుగుతుందని యంపిటిసి చిన్నాలమ్మ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కొండ్ల సూరిబాబు, యంపిటిసి కోసూరి చిన్నాలమ్మ, మాదాను సత్యనారాయణ, దూలిపల్లి రత్నరాజు, దబ్బా రాజమోహన్, కాకర చంద్రుడు, కొవ్వా వీరాజు, నెల్లూరి మాణిక్యాలరావు పాల్గొన్నారు. జెడ్డంగి దళితవాడలో రూ.8 లక్షలు ఉపాధిహామీ నిధులతో సిసి రోడ్డు పనులకు గురువారం సర్పంచ్ కొంగర మురళీకృష్ణ పూజలను చేసి ప్రారంభించారు. బిత్తిరి వెంకయ్యమ్మ ఇంటి నుండి మసిరావు వెంకటేశ్వర్లు ఇంటి వరకూ ఈసిసి రోడ్డు నిర్మించడం జరుగుతుందని సర్పంచ్ మురళీకృష్ణ అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులుదొంగర శ్రీనివాస్, తాతపూడి నాగేశ్వరరావు, అబ్బులు, వేముగిరి ఏసుబాబు పాల్గొన్నారు.

# నేడు విశాఖలో స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్ సభను విజయవంతం చేయండి

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్‌అలీ షేక్



రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త

16 తేదీన శనివారం విశాఖలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన స్టీల్ ప్లాంట్ డిక్లరేషన్ సభను పార్టీలకు అతీతంగా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని అల్లూరి జిల్లా రాజ వొమ్మంగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ అలీషేక్ కోరుతున్నారు. విశాఖ హక్కు ఆంధ్రుల హక్కు అయినటువంటి స్టీల్ ప్లాంట్‌డిక్లరేషన్ సభకు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పాల్గొంటారని ఈసభకు రంప చోడవరం నియోజకవర్గం నుండి వేలాదిగా పాల్గొనాలని మహ్మద్ అలీ షేక్ విజ్ఞప్తి చేస్తున్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ బాధితుడు కొండబాబుకు రాజేష్ రూ.లక్ష సహాయం

మాకవరపాలెం మార్చి 15 ప్రభాతవార్త



బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా అనారోగ్యంతో మంచానికే పరిమితమైన పల్లాకొండ బాబుకు చింతకాయల రాజేష్ లక్షరూపాయలు నగదును సహాయంగా అందజేసారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని సీతన్నఅగ్రహారం గ్రామానికి చెందిన పల్లాకొండబాబు అనే వ్యక్తి గత కొంత కాలంగా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న విషయం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మం త్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు రాజేష్ దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో ఆయన బ్రెయిన్ స్ట్రోక్ వ్యాధితో బాధపడుతుండగా ఆకుటుంబానికి తన వంతు సహాకా రం అందించి,ఆదుకోవాలని భావించారు.దీనిలో భాగంగా ఈరోజు జి.గంగవరం పంచాయితీ సీతన్న పాలెం వెళ్లి పల్లాకొండబాబు కుటుంబాన్ని పరామర్శించి చింతకాయల రాజేష్ లక్షరూపాయలు తన స్వంత నిధులు కొండబాబు కుటుంబానికి అందజేసారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్య క్షులు లాలం.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు మాజీ సర్పంచ్ సబ్బవ రపు వెంకటరమణ దుబాసి వెంకట గిరి సీతన్నపాలెం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతూరులో ముగిసిన లారీ యూనియన్ రిలే నిరాహారదీక్షలు

చింతూరు డిశంబర్ 15ప్రభాతవార్త

చింతూరు కలపడిపో ఎదురుగా గత 11 రోజులుగా లారీ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ముగిసాయి. కలపడి పో అధికారుల సమక్షంలో లారీయూని యన్ నాయకులు, ఏజెంట్ల కు మధ్యజరిగిన చర్చలు ఫలప్రదం కావ టంతో దీక్షలు విరమించారు. రేంజ్ అధికారి కొండలరావు, డిఆర్‌ఓ శంకర్



,బిజెపి నాయకులు రమణారెడ్డి,కాంగ్రెస్ నాయకులు అవ్వాదాలి సమక్షంలో చర్చలు జరిగాయి.ఇకపై చింతూరు లారీ యూనియన్ ద్వారానే రవాణా చేపడుతామని హామీ ఇచ్చారు.ఈ చర్చలలో లారీ ఓనర్స్ బాలాజీ,నక్కాశ్రీను,నారాయణ,వెంకటరమణ,మహాలింగం,కొట్ల సూర్యప్రకాష్, బాజ్జి,దుర్గాప్రసాద్, రాము,అచ్చన్న,వెంకటేష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ కుటుంబానికి సి.ఎం సహాయ నిధి నుంచి రూ.5లక్షలు



మాకవరపాలెం మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని లచ్చన్నపాలెంలో గ్రామంలో ఫిబ్రవరి 1వతేదీన హత్యకు గురైన సచివాలయ వాలంటీర్ నడింపల్లి హరినాద్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ,5లక్షల అర్థికసహాయం అందజేసారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని లచ్చన్నపాలెంలో స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ నేరుగా హరినాద్ తల్లి ఈశ్వరమ్మను పరామర్శించిన అర్థిక సహాయంగా ఎమ్మెల్యే రూ,5లక్షల చెకు అందజేసారు.అదే విధంగా లచ్చన్నపాలెం గ్రామానికి చెందిన నిద్దరరమాదేవి అనారోగ్యానికి గురికావడంతో ముఖ్యమంత్రి సహాయక నిధుల నుంచి వైద్యఖర్చులు నిమిత్తం రూ,30వేలు ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేసారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ నర్సీపట్నం నియోజవర్గానికి గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగనో మ్మన్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అత్యధికంగా అర్థిక సహాయం మంజూరు చేయడం జరిగింద న్నారు.కుటుంబంలోని యజమాని అకాలంగా మృతిచెందినా,తీవ్రఅనారోగ్యంతో మంచానపడినా అకుటుంబం తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని గణేష్ తెలిపారు.నర్సీపట్నం నియోజవర్గం పరిదిలో నాలుగు మండలాల్లో ఇటువంటి పరిస్థితిలో ఉన్నవారి గూర్చి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్రంలో సి.ఎం, సహాయనిధి నుంచి అధిక మొత్తంలో నిధులు మంజూరుచేయడం జరిగిందని దీనికి ప్రతీ ఒక్క అబ్ధిదా రుడు రుణపడిఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ లచ్చన్న పాలెం మాజీ సర్పంచ్ పోతలవెంకునాయుడు స్థానిక వైసిపి సీనియర్ నాయకులు బొడ్డునాయుడు వైసిపి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు కన్నూరినాయుడు(బంకునాయుడు) వైపిపి నాయకులు కిల్లాడి సర్వేశ్వరరావు సాంబమూర్తి బొడ్డు గురునాధరావు స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోతరగతిలో ప్రవేశానికై దరఖాస్తులు ఆహ్వానం

## ఏకలవ్య మోడల్ రెసిడెన్సిల్ పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాధరావు వెల్లడి

కొయ్యూరు, మార్చి15, ప్రభాతవార్త



చింతపల్లిలో తాత్కాలికంగా కోనసాగుతున్న మండలంలోని బాలారం ఏకలవ్యమోడల్ స్కూలులో 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఆరోతరగతిలో ప్రవేశానికి ఈనెల31లోగా అర్హులైన విద్యార్థులనుండి ధరఖాస్తులు కోరుతున్నట్టు ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూలు ప్రిన్సిపాల్ జగన్నాధరావు శుక్రవారం ఒకప్రకటనలో కోరారు. ఈ ధరఖాస్తులను ఆన్‌లైన్‌లోగాని, నేరుగాగాని అందజేయవచ్చునన్నారు. అలాగే ధరఖాస్తులు చేసిన అభ్యర్థులకు ఏప్రిల్13న రాతపరీక్ష నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ జగన్నాధరావు వివరించారు.

# 'పాడేరు'ను టిడిపికి కేటాయించాల్సిందే!

## మండల టిడిపి నేతలు, కార్యకర్తల అత్యవసర సమావేశం



కొయ్యూరు, మార్చి15, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంభంధించి పొత్తులోభాగంగా బిజెపికి కేటాయించడం ఏమాత్రం సమంజసంకాదని, తప్పనిసరిగా టిడిపికే కేటాయించాలని మండలటిడిపినేతలు డిమాండ్ చేసారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని విజయపధాన నడిపించాలన్న లక్ష్యంతోనే జనసేన, బిజెపిలతో పొత్తు కుదుర్చుకోవడం జరిగిందని, అంతేతప్పా ఓడిపోవడానికికాదన్నారు. బిజెపికి ఏమాత్రం బలంలేని పాడేరును కేటాయించడం వలన ఈ సీటు ఖచ్చితంగా వైసిపికి అప్పగించినట్టవుతుందన్నారు. గత ఐదుసంవత్సరాలుగా నియోజకవర్గంలో పార్టీని బూత్‌స్థాయి నుండి బలోపేతం చేయడం జరిగిందని, ఇప్పుడు టిడిపిని కాదంటే ఈ ఐదేళ్లశ్రమ వృధా అయినట్టేనన్నారు. పొత్తుల్లోభాగంగా ఇతర పార్టీలకు కేటాయించుకుంటూ పోతే, రానురాను నియోజకవర్గంలో టిడిపి కనుమరుగవుతుందన్నారు. అధిష్టానం టిడిపిబలాన్ని పరిగణలోనికి తీసుకుని టిడిపికే కేటాయించాలని మండలటిడిపి అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ,ప్రధానకార్యదర్శి తోటదొరబాబు,నేతలు కొర్రు రామమూర్తి,పొటుకూరి సన్యాసిరావు,పుల్లయ్య,ఏలూరి రత్నం,చాపాప్రసాద్,ఉల్లివెంకటేశ్వర్లు,పొ త్తూరు దేవుడు, సుమర్లసాంబశివరావు, వై.వరహాలబాబు, స్వామినాయుడు, బంటులక్ష్మయ్య కోరుతున్నారు.

# మఠ్రివాడలో లబ్ధిదారులకు హౌసింగ్ పట్టాలు

కొయ్యూరు, మార్చి15, ప్రభాతవార్త



శుక్రవారం మండలంలోని మఠ్రివాడ పంచాయితీలో హౌసింగు లబ్ధిదారులకు సర్పంచ్ మాదలసత్యవతి చేతులమీదుగా హౌసింగు పట్టాలు పంపిణీచేసారు. పంచాయితీపరిధిలోని మఠ్రివాడ. దొడ్డవరం, తాళ్లపాలెం, గుడ్లపల్లి, పిడతమామిడి, నిమ్మలగొంది, లూసాం తదితర గ్రామాల్లోని హౌసింగులబ్దిదారులకు హౌస్‌సైట్ పట్టాలను అందించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ మాదలసత్యవతి మాట్లాడుతూ-అర్హులైన నిరుపేదలందరికీ పక్కాఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు జగనన్న ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందులోభాగంగా లబ్ధిదారులకు హౌస్‌సైట్‌లను రిజిస్ట్రేషన్ చేయించి, పట్టాలు అందించడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ మాదలచిన్నారావు, పలువురు పంచాయితీపెద్దలు, సచివాలయ కార్యదర్శి ఆగూరుఅశోక్, సిబ్బంది, వార్డుమెంబర్లు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 'పది' విద్యార్థులకు 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' ప్రోత్సాహం

## పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు ఇతర స్టేషనరీ పంపిణీ



కొయ్యూరు, మార్చి15, ప్రభాతవార్త

ఈనెల18నుండి పదోతరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులు పరీక్షలు చక్కగారాసి మంచిమార్కులు సాధించాలని ఆకాంక్షిస్తూ, తమవంతు ప్రోత్సాహంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు పరీక్షఅట్టలు, పెన్నులు తదితర సామాగ్రి అందించారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాల పదోతరగతి విద్యార్థులకు హెచ్ఎం ప్రభుదాస్, ఇతర ఉపాధ్యాయుల చేతులమీదుగా ఆర్ట్ఆఫ్‌లివింగ్ సంస్థ టీచర్ జలుమూరి వెంకటగిరిబాబు అందించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ-విద్యార్థులు పదిపరీక్షలు చక్కగారాసి, మంచిమార్కులు సాధించి, జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

### ఈనెల20నుండి కొయ్యూరులో యోగాధ్యాన శిబిరాలు ...

ఈనెల20నుండి మండలంలోని శింగవరం, పిడుగురాయి గ్రామాల్లో ఆర్ట్ఆఫ్‌లివింగ్ ఆధ్వర్యంలో యోగా ధ్యానశిబిరాలను ఏర్పాటుచేస్తున్నట్టు సంస్థ టీచర్ జలుమూరి వెంకటగిరిబాబు ఒకప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు సంస్థ ప్రతినిధుల్లో ఒకరైన పాటిగణేష్ సెల్‌నెంబరు: 7013443627ను సంప్రదించాలని ఆయన కోరారు.

# దేవాలయ నిర్మాణానికై ఎంపి గొడ్డేటి మాధవి భూమిపూజ

కొయ్యూరు, మార్చి15, ప్రభాతవార్త



మండలంలోని పరదేశిపాకలు, చుట్టుబంద, దిబ్బలూరు గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలకై అరకు పార్లమెంటు సభ్యులు గొడ్డేటి మాధవి భూమిపూజ నిర్వహించారు. ఈమేరకు శుక్రవా రం ఆయా గ్రామాల్లో పర్యటించిన ఎంపి మాధవి నూతనంగా నిర్మాణం చేయనున్న రామా లయం, వినాయక గుడిలకుగాను భూమిపూజ చేసారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-గ్రామాల్లో ఆధ్యాత్మికత పెంపొందించబడటానికి, గ్రామస్థుల మధ్య ఐక్యత, ప్రేమానురాగాలు కలగడానికి ఈ దేవాలయాలు దోహదపడతాయన్నారు. అనంతరం గ్రామస్థులు దుశ్శాలువాకప్పి సన్మానించారు. కార్యక్రమంలో టిడిపినేతలు దుచ్చరిచిట్టిబాబు, పడాలసత్యనారాయణ, మల్లిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హోలీ సేల్‌ను ప్రకటించిన సామ్‌సంగ్

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సాంసంగ్ గాలక్సీ, స్మార్ట్ ఫోన్స్ ల్యాప్ టాప్‌లు ట్యాబ్లెట్స్, ఉపకరణాలు వేరబుల్స్ సామ్‌సంగ్ టీవీలు ఇతర డిజిటల్ ఉపకరణాల వంటి వివిధ సామ్‌సంగ్ ఉత్పత్తులపై బంపర్ ఆఫర్‌లు, క్యాస్ బ్యాక్‌తో తన ప్రత్యేకమైన హోలీ సేల్ ను ప్రారంభించింది. ఈ ఆఫర్‌లు సాంసంగ్ డాట్ కామ్ సామ్‌సంగ్ షాప్ యాప్ సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లలో అందుబాటులో ఉంటాయి ప్రముఖ బ్యాంక్ డెబిట్, క్రెడిట్ కార్డులపై వినియోగదారులు గరిష్టంగా 22.5శాతం క్యాష్‌బ్యాక్ పొందుతారు హోలీ మహోత్సవం సందర్భంగా మార్చి 15నుంచి ప్రారంభమయ్యే ఆఫర్లు మార్చి 26 వరకువ పొడిగించబడుతాయి.


# ఉపమాక వెంకన్న వార్షిక కళ్యాణోత్సవాలకు చురుకుగా సాగుతున్న ఏర్పాట్లు

నక్కపల్లి, మార్చి 15, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించబడే వార్షిక కళ్యాణోత్సవాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు శుక్రవారం తెలిపారు. స్వామివారి ఉత్సవ కార్యక్రమంలో సంబంధించి ఆయన వివరాలు అందజేశారు. 19వ తేదీ మంగళవారం సాయంత్రం విశ్వక్సేన పూజ పుణ్యాహావాచనం రిత్విక్ వరుణ కంకణ ధారణ అంతరాలయ పూజ నిర్వహించిన అనంతరం శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకీలో వేంచేపు చేసి తిరువీధి సేవతో మృత్సం గ్రహణం కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అనంతరం నిత్య సేవా కాలములు ప్రసాద్ నివేదనలో తీర్థ గోష్టి అనంతరం శ్రీదేవి భూదేవి సమేత కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను అశ్వ వాహనంపై అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. తరువాత ఆలయంలో గల వార్షిక కళ్యాణ మండపంలో స్వామి వార్లను వేంచేపు చేసి అంకురార్పణ అగ్ని ప్రతిష్టాపన చతుస్థాన అర్చనలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 20వ తేదీ బుధవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున గరుడాద్రి పర్వతంపై గల మాళవిరాట్ సన్నిధిలో స్వామివారికి ప్రత్యేక అభిషేకములు నివేదనలు తీర్థ గోష్టి అనంతరం భక్తులందరికీ సర్వదర్శనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. వార్షిక కళ్యాణోత్సవాలలో భాగంగా ఉదయం భేరీపూజ తరువాత శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తులను పెద్దపల్లకిలో అదిష్ఠింప చేసి ఆలయంలోనూ మరియు స్వామివారి మాడవీధులలోనూ గల అష్టదిక్పాలకులకప ప్రత్యేక ఆహ్వానము అనంతరం ధ్వజ ఆరోహణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాత్రి 7 గం.కు కలికి వెంకటేశ్వర స్వామి వారు ఇత్తడి గరుడ వాహనంపైనా శ్రీదేవి భూదేవి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను దాతల సహాయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇత్తడి గజ వాహనము పైన ఎదురెదురుగా వేంచేపు చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా గ్రామానికి చెందిన ఉపమాక సింహాద్రి ఆచార్యులు వారి ఇంటి వద్ద పూర్వపు సాంప్రదాయాన్ని అనుసరించి కన్యా వరుణ సమాజము ఎదురు సన్నాహ మహోత్సవ కార్యక్రమాన్ని ప్రముఖ కవయిత్రి ఉపన్యాసకురాలు డాక్టర్ గొట్టుముక్కల గాయత్రీ దేవిచే నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాత్రి 11గం.కు రథోత్సవ కార్యక్రమం అనంతరం స్వామివారి ఆలయ గాలి గోపురం వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారి వార్షిక కళ్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 20వ తేదీ నుండి 25వ తేదీ వరకూ ఆలయంలోనూ గ్రామంలోనూ గల అష్టదిక్పాలకు ఉదయం సాయంత్రం శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపు చేసి బలిహరణలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 21వ తేదీ గురువారం రాత్రి హంస వాహనంపై స్వామివారి తిరువీధి సేవ జరుగుతుందని చెప్పారు. 23వ తేదీ శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 6గం.ల వరకు శ్రీ శ్రీనివాస భక్త సమాజం ఉపమాక వారిచే సామూహిక విష్ణు సహస్రనామ పారాయణలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాత్రి ఏడు గంటలకు సదస్యం (పండిత సభ) మహోత్సవం అనంతరం పుణ్యకోటి వాహనంపై స్వామివారి తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 24వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2:30గం.కు స్వామివారిని రాజాధిరాజ వాహనంపై అధిష్టింపజేసి చుక్కలవాని లక్ష్మీపురం గ్రామ సమీపానగల స్వామివారి తోటలో తోటోచు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాత్రి 8గం.కు ఇత్తడి గజవాహనముపై స్వామివారి తిరువీధి సేవ అనంతరం శేష హోమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. 25వ తేదీ సోమవారం ఉదయం గ్రామంలో గల అష్టదిక్పాలకలకు బలి విసర్జనలు ఆలయంలో మహా పూర్ణాహుతి అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు స్వామివారి ఉత్సవ మూర్తులను రాజాధిరాజ వాహనంపై అధిష్టింపజేసి రాజయ్యపేట సముద్ర తీరతీరం వద్దకు తీసుకుని వెళ్లి సుదర్శన పెరుమాళ్ వారికి అవబృద స్నానము స్వామివారి ఉత్సవమూర్తులకు తాత్కాలిక మండపంలో ప్రత్యేక తిరుమంజనములు, నూతన వస్త్ర అలంకారములు తిరువారాధనలు విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి ప్రసాద వినియోగము నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం రాత్రి 9 గంటల నుండి స్వామివారి ఆస్థాన మండపంలో డోల ఉత్సవము (అద్దపు సేవ) అనంతరం రాత్రి 11గం.కు రథోత్సవం జరుగుతుందని చెప్పారు. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులు రథముపై ఉండగా శ్రీ తిరుమంగై ఆళ్వార్‌లను పల్లకిలో వేంచేపు చేసి మూడుసార్లు గ్రామ తిరువీధి సేవ అనంతరం చోర మండపం వద్ద తిరుమంగై ఆళ్వార్ వారి చోర సంవాదం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. తరువాత ఆస్థాన మండపంలో స్వామివారిని ఆలయంలో ఉభయ దేవరులను ఉంచి లక్ష్మి సంవాదం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. తరువాత నిత్య సేవా కాలములు విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి ప్రసాద్ వినియోగం జరుగుతుందని చెప్పారు. దీంతో స్వామివారి ఉత్సవ కార్యక్రమంలో పూర్తి అవుతాయని 26వ తేదీ మంగళవారం నుండి 28వ తేదీ బుధవారం వరకు వరుసగా మూడు రోజుల పాటు రాత్రి కార్యక్రమాలు అన్నీ పూర్తి అయిన తర్వాత పుష్పయాగ ఉత్సవ కార్యక్రమాలు (పవళింపు సేవలు) నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్వామివారి ఉత్సవాలలో భాగంగా ఏప్రిల్ ఏడవ తేదీ వరకు స్వామివారి యాత్ర కొనసాగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ వెంకట కూర్మేశ్వరరావు అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు పీసపాటి వెంకట శేషాచార్యులు నల్ల చక్రవర్తుల శ్రీనివాసులు భాగవతం గోపాలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో విప్ప పువ్వుల ఘుమఘుమలు

## విప్ప పువ్వుకు మార్కెట్లో భలే గిరాకి -విప్ప సీజన్‌లో తేనె భలేరుచి



వి.ఆర్.పురం, మార్చి 15, ప్రభాతవార్త

మన్యంలో విప్ప పువ్వుల ఘుమఘుమలు మొదలయ్యాయి. విప్ప చెట్ల క్రింద పువ్వులు మల్లెలు పరిచిన చందంగా దర్శనమిస్తున్నాయి. విప్పపువ్వుల సేకరణలో గిరిపుత్రులు నిమగ్నమయ్యారు. విప్ప పువ్వులు ప్రతీ ఏటా మార్చి నెలలో పూస్తాయి. పువ్వు (మొగ్గ) రాలిన చోటనుండి, విప్పకాయ తయారవుతుంది. చెట్టు నుండి విప్ప పువ్వులు రాత్రి వేళల్లో పెద్ద మొత్తంలో రాలుతుంటాయి. విప్ప పువ్వుల సేకరణ చాలా సులువైన పనికావటంతో, పెద్దలు, వృద్ధులుసైతం పువ్వుసేకరణలో పాల్గొంటారు.

### విప్ప పువ్వుతో ఉపయోగాలు అనేకం.. మార్కెట్లో పువ్వుకు భలే గిరాకి..

విప్ప పువ్వుతో ఆనేక రకాల ఉపయోగాలు ఉన్నాయి. ఆదివాసీ గిరిజనులు విప్ప పువ్వును సారాయి తయారీకి ఉపయోగిస్తారు. గిరిజనులు విప్ప సారాయిని పండుగ వేడుకల్లో కులదేవతలకు నైవేద్యం పెట్ట దానికి ఉపయోగిస్తుంటారు. మద్యం ప్రియులు గిరిజనులు తయారుచేసే విప్ప సారాయిని సేవించటానికి ఎంతో ఇష్టపడుతుంటారు. విప్ప సారాయి కోసం ఎంత దూరమైనా వెళ్తుంటారు.

### విప్ప పువ్వు సీజన్లో తేనె భలే రుచి..

విప్ప పువ్వు సేజన్లో సేకరించిన తేనె భలే రుచిగా ఉంటుంది. తేనెను ఎక్కువగా ఇష్టపడేవారు, ప్రత్యేకంగా విప్ప పువ్వుల సీజన్లో తమకు కావల్సినంత తేనెను సేకరించుకుని ఇళ్ళల్లో కుటుంబ అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు. విప్ప పువ్వును లడ్డు ప్రసాదాల్లోను ఎనలేని ప్రాధాన్యత ఇస్తు, ఉపయోగిస్తుంటారు.

### షాంపుల తయారీ, రంగుల తయారీల్లోనూ విప్ప పువ్వు విరివిగా వినియోగం..

విప్ప పువ్వును షాంపుల తయారీ, రంగుల తయారీలోనూ విరివిగా ఉపయోగిస్తుంటారు. విప్ప పువ్వుకు మార్కెట్లో మంచి గిరాకి ఉండటంతో, గిరిజన కార్పోరేషన్ (జీసిసి) వారు గిరిజనులను ప్రోత్సహించి, వారి నుండి పెద్ద మొత్తంలో విప్ప పువ్వును కొనుగోలు చేస్తుంటారు. బహిరంగ మార్కెట్లో విప్ప పువ్వుకు మంచి గిరాకి ఉన్నందున, దూర ప్రాంతాలకు చెందిన ప్రవేటు వ్యక్తులు మన్యంలోని గ్రామాలకు వచ్చి, గిరిజన గూడెల వెంట తిరిగి విప్ప పువ్వును కొనుగోలు చేసుకొని వెళ్తుంటారు. విప్ప పువ్వుకు నిర్దిష్టమైన ధర లేకున్నప్పటికి, శ్రమకు తగ్గ ప్రతిఫలం లభిస్తుంది. దీంతో మన్యంలోని గిరిజనులు తర తరాలుగా విప్పచెట్ల పెంపకానికి ప్రాధాన్యతఇస్తూ, విప్పఉత్పత్తులను సేకరించే పనుల్లో నిమగ్నమవుతున్నారు.

# కొండకరకం గ్రామంలో విజయవంతంగా ముగిసిన సీతం

## ఎన్. ఎస్. ఎస్.యూనిట్ ప్రత్యేక శిబిరం




మాధవధార, మార్చి 15, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రత్యేక శిబిరం ఏడు రోజులపాటు కొండకరకం గ్రామంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిం చిన ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ శిబిరాలు విద్యార్థులకు పర్యావరణంపై ప్రేమ, సామూహిక అస్తిత్వం, క్రమశిక్షణతో జీవించేందుకు దోహదపడతాయన్నారు. ఇలాంటి శిబిరాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం పెరుగుతుంద న్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతేశ్వరరావు సహకారంతో కార్యక్రమాలన్నీ విజయవంతంగా నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు జాహ్నవి, భార్గవి, షర్మిల శిబిరంలో తమ అనుభవాలను పంచుకున్నారు. కిషోర్, ప్రణీత్ ఏడు రోజుల పాటు జరిగిన వివిధ కార్యక్రమాల నివేదికను అందించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులను, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్‌ను అభినందించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.సతీష్ కుమార్, ఎన్.ఎస్.ఎస్. క్యాడెట్స్, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు.



# ఎన్నికల ప్రచార ఊహ కర్తగా మునగపాక దిమ్మల శివ

మునగపాక, మార్చి 15, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్‌సీపీ సెంట్రల్ సర్వే టీమ్ ఎన్నికల ఊహాకర్తగా జిల్లా ఎన్నికల ప్రచార ఊహ కర్తగా మునగపాక గ్రామానికి దిమ్మల శివను నియమించడం జరిగిందని కేంద్ర వైసీపీ ఎన్నికల సెంట్రల్ సర్వే టీమ్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. గత 2019 ఎన్నికల్లో (ఐపిఎసి) పీకే టీమ్‌లో చేసిన అనుభవం వలన నియమించడం జరిగిందని తెలిపారు.

# రక్తపోటు అదుపు తప్పితే !

అధిక రక్తపోటుకు సైలెంట్ కిల్లర్ అని పేరు. నిశ్శబ్దంగా అంతర్గత అవయవాలను నాశనం చేసే ఈ రుగ్మతను వీలైనంత త్వరగా కనిపెట్టి, మందులతో అదుపులో పెట్టుకోవడం అవసరం. లేదంటే అధిక రక్తపోటుతో ఎన్నో ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి.

**గుండెకు చేటు..**

హైపర్ టెన్షన్‌తో గుండె మీద భారం పడుతుంది. బలంగా రక్తాన్ని సరఫరా చేయవలసి రావడం మూలంగా గుండె కండరాలు మందంగా మారతాయి. ఫలితంగా హార్ట్ ఫెయిల్యూర్ అవకాశాలు పెరుగుతాయి. నిరంతర ఒత్తిడి మూలంగా రక్తనాళాలు దెబ్బతిని, అథెరోస్కెరోసిస్ తలెత్తుతుంది. ఫలితంగా గుండెపోటుకు గురయ్యే పరిస్థితి నెలకొంటుంది.

**మెదడుకు నష్టం...**

సెరెబ్రోవ్యాస్క్యులర్ ఆరోగ్యం మీద కూడా హైపర్‌టెన్షన్ ప్రభావం చూపిస్తుంది. పెరిగిన రక్తపోటు వల్ల మెదడులోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతిని స్ట్రోక్ అవకాశాలు పెరుగుతాయి. అలాగే వ్యాస్క్యులర్ ఎడీమా తలెత్తి జ్ఞాపకశక్తి కుంటుపడుతుంది.

**మూత్రపిండాల మీద ప్రభావం..**

రక్తపోటును నియంత్రించడంలో మూత్రపిండాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే రక్తపోటు అదుపు తప్పితే,



మూత్రపిండాల పనితీరు దెబ్బతింటుంది. క్రానిక్ కిడ్నీ డిసీజ్‌కు దారి తీసి, వ్యర్థాలను వడకట్టలేని పరిస్థితి తలెత్తి, ఎలక్ట్రొలైట్ సంతులనం దెబ్బతింటుంది.

**కంటి చూపు తగ్గుతుంది..**

అధిక రక్తపోటు కళ్లలోని సూక్ష్మ రక్తనాళాలను దెబ్బ తీస్తుంది. ఫలితంగా హైపర్‌టెన్సివ్ రెటినోపతి తలెత్తి చూపు సమస్యలు మొదలవుతాయి. చికిత్స అందించకపోతే, ఆ సమస్య నరకమేపీ శాశ్వత అంధత్వానికి దారి తీస్తుంది.

**పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ :**

అధిక రక్తపోటు అథెరోస్కెరోసిస్‌కు దారి తీస్తుంది. ప్లేక్ పేరుకుపోవడం మూలంగా ధమనులు ఇరుకుగా, గట్టిగా మారిపోయే పరిస్థితి ఇది. ఈ సమస్యతో కరోనరీ ఆర్టెరీలతో పాటు చేతులు, కాళ్లలోకి ప్రయాణించే ధమనులు కూడా దెబ్బతిని పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ మొదలవుతుంది. అవయవాలకు రక్తసరఫరా తగ్గడం వల్ల నొప్పి మొదలవుతుంది. అలాగే గాయాలు మానే వేగం నెమ్మదిస్తుంది. ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశాలు పెరుగుతాయి. □

# స్త్రీ సాధికారత కోసం బాలికల విద్య



**మద్యానికి బానిసై తండ్రి చనిపోయాడు. కష్టాల మధ్య పెరిగిన ప్రవీణ పశువుల కాపరిగా పనిచేసింది. కూలిపనులు చేసింది. చదువు ఆమెకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఆ ఆత్మవిశ్వాసమే ప్రవీణను 23 సంవత్సరాల వయసులో సర్పంచ్‌ని చేసింది. బాలికల విద్య నుంచి స్త్రీ సాధికారత వరకు ఎన్నో విషయాలపై స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేస్తోంది ప్రవీణ.**

రాజస్థాన్‌లోని పలి జిల్లా సగ్దార గ్రామానికి చెందిన ప్రవీణ తన గ్రామంలోనే కాదు చుట్టుపక్కల ఎన్నో నగ్రామాల ప్రజలకు స్ఫూర్తిదాయక మహిళగా మారింది. మూడోక్లాసులో ఉన్నప్పుడు ప్రవీణను చదువు మానిపించారు. దీంతో తనకు ఇష్టమైన చదువుకు దూరం అయింది.

చదువుకు దూరం అయిన ప్రవీణ పశువులను మేపడం నుంచి కూలిపనుల వరకు ఎన్నో చేసింది. రెండు సంవత్సరాల తరువాత ఆమె జీవితాన్ని మార్చే సంఘటన జరిగింది.

తమ ఊరికి నలభై కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోని రెసిడెన్షియల్ స్కూల్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ (కెజిబివి)లో చదువుకునే అవకాశం వెదుక్కుంటూ వచ్చింది. అయితే మొదట్లో కుటుంబ సభ్యులు ససేమీరా అన్నారు. 'ఎద్యుకేట్ గర్ల్స్' అనే స్వచ్ఛంద సంస్థకు చెందిన ఒక ఫీల్డ్ వర్కర్ కృషి వల్ల ఎట్టకేలకు బడిలో ప్రవీణను చేర్పించడానికి ఒప్పుకున్నారు. స్కూల్ చదువు వల్ల ఆత్మవిశ్వాసం పెరగడం మాత్రమే కాదు, ఆడపిల్లలు చదువుకోవడం వల్ల ఎంత మేలు జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకోగలిగింది ప్రవీణ. చదువు పూర్తయిన తరువాత ఒక కన్‌స్ట్రక్షన్ వర్కర్‌తో ప్రవీణ పెళ్లి జరిగింది. చదువుఉన్న అమ్మాయిగా అత్తగారి ఇంట్లో ప్రవీణకు గౌరవ మర్యాదలు ఇచ్చేవారు. తాను తీసుకునే నిర్ణయాలకు అండగా నిలబడేవారు. సర్పంచ్ ఎలక్షన్‌లో పోటీ చేయాలనుకుంటున్నాను అన్నప్పుడు అందరూ అండగా నిలబడ్డారు. కొంతమంది మాత్రం వెనక్కిలగే ప్రయత్నం చేశారు. అయితే అవేమీ పట్టించు కోకుండా ముందుకు వెళ్లింది. సర్పంచ్‌గా విజయం సాధించింది చదువు విలువ తెలిసిన ప్రవీణ సర్పంచ్ అయిన రోజు నుంచి బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇంటింటికి వెళ్లి చదువుకోవడం వల్ల ఆడపిల్లలకు కలిగే ఉపయోగాల గురించి ప్రచారం చేసేది. బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకునేది. అప్పుడెప్పుడో మా అమ్మాయిని చదువు మానిపించాం. ఇప్పుడు తిరిగి బడిలో చేర్చాలనుకుంటున్నాం అంటూ ఎంతోమంది తల్లిదండ్రులు ప్రవీణ సలహా కోసం వచ్చేవారు. సర్పంచ్‌గా ఆడపిల్లలకు ప్రత్యేకంగా స్కూలు కట్టించింది ప్రవీణ. బాలికల విద్య కోసం పనిచేస్తున్న సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ప్రవీణ ఏదైనా గ్రామానికి వెళ్లినప్పుడు ఉపాధ్యాయులు తమ స్కూలుకు తీసుకువెళ్ళి ఆడపిల్లలకు పరిచయం చేసేవారు. చదువుకోకపోతే ప్రవీణ కూలిపనులు చేస్తూ ఉండిపోయేది. చదువుకోవడం వల్ల ఆమెలో ఆత్మవిశ్వాసం వచ్చింది. ఆ ఆత్మవిశ్వాసమే ప్రవీణను సర్పంచ్‌ను చేసి పదిమందికి ఉపయోగపడే మంచి పనులు చేసేలా చేసింది. మీరు బాగా చదువుకుంటే సర్పంచ్ మాత్రమే కాదు కలెక్టర్ కూడా కావచ్చు ఇలాంటి మాటలు ఎన్నో చెప్పేవారు. ఆడపిల్లల చదువు కోసం పనిచేసునతను ఎడ్యుకేట్ గర్ల్స్ అనే స్వచ్ఛంద సంస్థ తమ ప్రచార చిత్రాలలో ప్రవీణ ఫొటోలను ఉపయోగించుకుంటుంది. దీంతో ఎన్నో గ్రామాలకు ఆమె సుపరిచితం అయింది. ఏదైనా గ్రామానికి వెళ్లినప్పుడు స్కూల్లో చదివే అమ్మాయిలతో మాట్లాడుతుంటాను. మీ గురించి ఫీల్డ్ వర్కర్స్ మా పేరెంట్స్‌కు చెప్పి స్కూల్‌కు పంపించేలా ఒప్పించారు. అని ఎంతోమంది అమ్మాయిలు అన్నప్పుడు గర్వంగా అనిపించేది. ఆడపిల్లల విద్యకు సంబంధించి భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలనుకుంటున్నాను అంటుంది ప్రవీణ. □

# ఫ్లోర్ డిజైనర్ వేర్



ఈవెనింగ్ పార్టీలతో బ్రైట్‌గా వెలిగిపోతుంది. గెటు టు గెదర్ కాన్సెప్ట్లు గెట్ రెడీ అంటుంటాయి. ఇలాంటప్పుడు నలుగురు కలిసే చోట న్యూ లుక్‌తో కనిపించాలని కోరుకుంటుంది నవతరం.

# ఫేస్ మసాజ్ మంచిదే !



ముఖం మీద స్క్రబ్ రాసుకోవటం మంచిదే. దీనివల్ల మృత కణాలు తొలగిపోతాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి కారణంగా ముఖం మీద అట్టకట్టినట్లుంది. దీనివల్ల సిబం ఉత్పత్తి అయి చర్మం జిడ్డుగా మారి రకరకాల సమస్యలు వస్తాయి. అందుకే స్క్రబర్స్‌తో ముఖాం రుద్దుకోవాలి.

□ స్క్రబ్ చేసే ముందు కచ్చితంగా ముఖాన్ని గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తని టవల్‌తో తుడుచుకోవాలి. ఇలా స్మూత్‌గా ఉన్నప్పుడే స్క్రబ్ చేసుకోవాల్సి ఉంటుంది.

□ బొబ్బాయి స్క్రబ్, గ్రీన్ టీ స్క్రబ్, కోకనట్-నిమ్మ స్క్రబ్, కుకుంబర్ మింట్ స్క్రబ్. లాంటి చల్లని స్క్రబ్స్ మాత్రమే ముఖం మీద అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల చర్మం చల్లగా ఉంటుంది.

□ స్క్రబర్స్‌తో మరీ గట్టిగా చర్మాన్ని రుద్దుకూడదు. దీనివల్ల చర్మం ఎర్రగా కందిపోతుంది. మరిన్ని చర్మ సమస్యలు వస్తాయి.

□ మొత్తానికి ముఖ చర్మం బట్టి స్క్రబర్స్ ఎంపిక చేసుకోవాలి. ముఖ చర్మం మీద మసాజ్‌లా మెలగా రుద్దాలి. దీని వల్ల రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. ముఖం కాంతివంతంగా మెరుస్తుంది.

**చెలి చిట్కా**

కొబ్బరి కాయను ఖచ్చితంగా మధ్యకు పగులకొట్టాలంటే కాయను కాసేపు నీళ్ళలో వుంచి ఆ తర్వాత కొట్టి చూడండి. □

# పిల్లల్లో దురలవాట్లు -3

**ఆరోగ్య భాగ్యం**



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**ఆరంట్రిఫిల్లం** : ముక్కు బాధగా ఉన్న వ్రేలు పెట్టి త్రిపృతారు ముక్కు రంధ్రాలను త్రిప్పుతారు. ముక్కురంధ్రాలు నుండి మంట దుర్వాసన గల స్రావం రావడం ముక్కు నుండి రక్తం వచ్చేవరకు బాధగా ఉన్న వ్రేలు పెట్టి నత్రిప్పేవారికి ఇది ముఖ్య ఔషధం.

**సినా :** ముక్కులో దురద, తుమ్ములు రావడం. రక్తం స్రవించేవరకు వేళ్ళతో ముక్కును పొడుచుకునే వారికిది ఇవ్వాదగ్గమందు.

**సల్ఫర్ :** ముక్కు దిబ్బడ, ముక్కు పక్కులు కట్టడం, వ్రేలు పెట్టి తిప్పడం వల్ల ముక్కు వాచి ఎర్రగా, నొప్పిగా ఉండేవారికి ఇచ్చే ఆంటి సోరిక్ మందు.

**ట్యూక్రియం మారమ్ వీరమ్ :** దుర్వాసనతో ఉండు పెద్ద పక్కులు కట్టడం, స్రావం రావడం, ముక్కులో ముక్కలో వ్రేలు పెట్టి తిప్పడం వల్ల ముక్కు దిబ్బడ ఉండే వారికిది మంచి మందు.

**చిరుతిండ్లు ఎక్కువగా తినడం :** స్ట్రెస్ వల్ల, టెన్షన్ వల్ల, ఒంటరిగా ఫీలవ్వడం వల్ల భోజనం సరిగా చేయరు. ఆకలి ఉండదు. ఎప్పుడూ చిరుతిండ్లు తినడం వల్ల స్థూలకాయం వస్తుంది. పిల్లలకి అస్తమాను జంక్‌ఫుడ్ ఇవ్వకుండా, పోషకాలైన స్నాక్స్, పండ్లు మితంగా ఇవ్వడం వల్ల భోజనం చేయగలరు స్ట్రెస్ తగ్గించాలి.

**కాల్కేరియా కార్బ్ :** ఆకలి లేకున్నా ఏదో ఒకటి తినడం, పుల్లని వస్తువులు, గ్రుడ్లు తినేవారిలో గోడలు ఆనకుతునే వారిలో విరేచనాలు, నిస్త్రాణ వున్నప్పుడు ఇవ్వదగ్గమందు.

**అయోడిన్ :** పోతపాలు నత్రాగే పిల్లల్లో పోషణ లోపం వల్ల అజీర్ణం కలుగచేసే పిండి పదార్థాలు, ఆహారం తినే వారికి ఇది ఇవ్వవచ్చు. చిరుతిండ్లు ఎంత తిన్నాలా వెక్కరు. సన్నబడి బరువు తగ్గిపోతారు.

**ఆసిడ్ నైట్రికన్ :** ఆకలి ఎక్కువగా ఉండడం వల్ల క్రొవ్వు, ఉప్పటి పదార్థాల్ని మానసికోద్రేకం వల్ల, తీరని ఆతుత్ర వల్ల తినేవారికి ఇవ్వదగ్గ మందు.

**నక్స్‌వామికా:** ఎక్కువగా తినేవారిలో శారీరక పరిశ్రమ లేనప్పుడు ఇది ఇవ్వదగ్గమందు ఫ్లోరిక్ ఆసిడ్ చిప్స్, జంక్‌ఫుడ్, మసాలాలు వంటి చిరుతిండ్లు ఎక్కువగా తింటారు.

**పెదాలు కొరుక్కోవడం, పీల్చడం :** ఆందోళన, దంతాల అమరిక సరిగా లేకపోవడం వల్ల, ఒత్తిడి, పెదవులు పొడిబారి ఉన్నప్పుడు పెదవుల్ని కొరకడం, లోపలికి



పీల్చుకోవడం 5-15 సంవత్సరాల వారిలో ఉండి పెద్దైన తర్వాత కూడా కంటిన్యూ అవుతుంది. పెదవులపై లిప్‌బామ్, పెట్రోలియం జెల్లీ రాయాలి. వీరిలో అసంతృప్తి, నిరాశ, వత్తిడి తగ్గించాలి. నోటి చుట్టూ చర్మం పెదవులు వాచి రక్తం కారడం ఉంటుంది.

**ఎ. పల్సటిల్లా :** పెదవులు పగిలి అర్చుకుపోవడం వల్ల తడి చేయుటకు పెదవుల్ని లోపలికి పీల్చడం, కోరుకోవడం చేస్తే నెమ్మదిగా ఉండే వారికిది మంచి మందు.

**బెల్లడోనా :** పై పెదవి వాచి ఎర్రగా ఉండడం వల్ల నోరు బిగపెట్టి ఉండే వారికిది మంచిమందు.

**ఫైటోలక్కే:** దంతాలు వచ్చే సమయంలో చిగుళ్ళవాపు వల్ల, నోరార్చుకుపోవడం వల్ల పెదువులు ఎండిపోయి కొరుక్కోవడం ఉంటుంది. □

# ఆర్థికంగానూ అడుగేయండి..

**ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగుపెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ..కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో డబ్బుకీ చోటివ్వండి అంటున్నారు నిపుణులు. అప్పుడే మనస్పర్థలకు తావుండదట.**

◷ ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయపోయినా, పొదుపు, మదుపు, కొనుగోళ్లు వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు. మెరుగైన ప్రణాళికకీ ఆస్కారం ఉంటుంది.

◷ కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుకుంటే దూబారాకి చోటుండదు. అలాగే ఒక పుస్తకాన్ని పెట్టుకోండి. ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది దానిలో రాయాలనే నియమం పట్టుకోండి. దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచుకోవచ్చు.

◷. ఇద్దరూ సంపాదిస్తోంటే.. ఏ బాధ్యతలూ లేక పోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిస్యత్తులో సొంతిల్లు స్థలం వంటివి ప్లాన్ చేసుకున్నా డబ్బుపరగా ఇబ్బంది ఉండదు.




◷ నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసేరకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసుకున్నా చాలావరకూ ఆదా చేయొచ్చు. □

# జ్ఞానప్రదాత

**దత్తాత్రేయుని రూపం** అపురూపమైంది. అది సచ్చిదానంద రూపం. జడలు కట్టడం, పులిచర్మాన్ని ధరించటం వైరాగ్యం, తపస్సు, ధ్యానాలకు గుర్తు, భూమాతకు, ధర్మానికి ప్రతీక అయిన గోవు ఆయనను వెన్నంటే ఉంటుంది. అటే దత్తాత్రేయుడు ధర్మరక్షకుడని, గోరక్షకుడని తేటతెల్లమవుతుంది. వారి వెంట ఉండే నాలుగు శునాకాలు చతర్వేదాలకు నిదర్శనం.అలాగే స్వామి భస్మధారణ నిరాడంబరత్వానికి, అక్షమాల జప ప్రాధాన్యానికి చిహ్నాలు. అందుకే ఆ దివ్యమూర్తిని మన మహర్షులు, భక్తులు. సకల ధర్మాలూ అడుగంటిపోయి, ఏం చేయాలో తెలియని అయోమయ స్థితి ఆవరించిన కలియుగంలో దత్తాత్రేయుని ఆశ్రయించి శరణు వేడటమే కర్తవ్యమని గ్రహిస్తారు. పురాణ కథను అనుసరించి ఒకసారి చతుర్ముఖ బ్రహ్మ వేదాలను మర్చిపోతే దత్తాత్రేయుడే ఆయనకు వేదదానం చేశాడు. మరొకప్పుడు జంభాసురుడనే రాక్షసుడి బాధ నుంచి దేవతలను ఆ స్వామే రక్షించాడు. కార్త వీర్యార్జునుడు దత్తుడి కోసం తపస్సు చేసి వెయ్యి చేతులు, నిత్యయౌవనం వరాలుగా పొందాడు. అదే విధంగా ప్రహ్లాదుడికి ముని రూపంలో ప్రత్యక్షమై ఆత్మజ్ఞానాన్ని బోధించాడు. ఇలా అనంత కరుణాసముద్రడై భక్తులకు జ్ఞానం, ఆనందం ప్రసాదించిందే దత్తాత్రేయ అవతారం. అందుకే అన్నమయ్య కూడా తిరుమల కొండపై ఏడుకొండల స్వామిలో దత్తాత్రేయుని దర్శించుకుని కీర్తనలతో స్తుతించాడు. దత్తాత్రేయుని రెండో అవతారం శ్రీనరసింహ సరస్వతి. అంబ అనే భక్తురాలికి కుమారుడిగా ఆవిర్భవించిన రూపమిది. ఆ మహానుభావుడి మూడో అవతారం మాణిక్‌ప్రభు. దత్తుడి మరో రెండు అవతారాలు అక్కల్‌కోట మహారాజు, శిరిడీ సాయిబాబా. ఈ రెండు అవతారాల నుంచే దత్తావతారులు అవధూత మార్గాన్ని అనుసరించటం ఆరంభమైంది. అవధూత అంటే శరీరం మీద ఆచ్ఛాదనతో సహా లౌకిక బంధాలన్నీ వదిలిన సన్యాసి. అందుకే వీరి తల్లిదండ్రుల వివరాలు, పుట్టిన తేదీ, ప్రదేశం తదితర వివరాలు అలభ్యం. ఇది దత్తాత్రేయస్వామి అవతారలీల. □

ఆధ్యాత్మికం

# స్వీట్ పొటాటో బొబ్బట్లు



**కావలసినవి :** చిలగడదుంపలు-2 (మెత్తగా ఉడికించి, చల్లారాక, తొక్క తీసి.. కొద్దిగా పాలు కలిపి మెత్తటి గుజ్జులా చేసుకోవాలి) గోధుమ పిండి-ఒకటిన్నర కప్పులు, పసుపు-పావు టీ స్పూన్, నెయ్యి- 1 టేబుల్ స్పూన్, నీళ్లు-సరిపడా, బాదం, జీడిపప్పు-15 చొప్పున ఏలకులు-4, నెయ్యి-4 లేదా 5 టేబులన స్పూన్లు, బొంబాయి రవ్వ-పావు కప్పు, బెల్లం తురుము-అర కప్పు, ఉప్పు-చిటికెడు.

**తయారీ విధానం :** ముందుగా జీడిపప్పు, బాదం, ఏలకులు మిక్సీలో వేసుకుని మెత్తగా పొడిలా చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పెద్దబౌల్ తీసుకుని అందులో గోధుమ పిండి, ఉప్పు, పసుపు

◷ టేబుల్ స్పూన్ నెయ్యి వేసుకుని బాగా కలిపి కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ చపాతీ ముద్దలా చేసుకుని 10 నిమిసాల పాటు మూతపెట్టాలి.

ఇప్పుడు స్టవ్ ఆన్ చేసుకుని పాన్‌లో

◷ టీ స్పూన్ల నెయ్యి వేసుకుని అందులో రవ్వ వేసుకుని సుమారు 2 నుంచి

◷ నిమిషాల పాటు గరిటెతో తిప్పుతూ చిన్నమంట మీద దోరగా వేయించాలి.

అందులో చిలగడదుంప పేస్ట్ వేసుకుని గరిటెతో తిప్పుతూ.. మరో 2 నిమిసాలు ఉడకనివ్వాలి.

అనంతరం బెల్లం తురుము వేసుకుని కలుపుతూ ఉండాలి. కాస్త దగ్గర పడిన తర్వాత జీడిపప్పు మిశ్రమం వేసుకుని కలపాలి. మరో టీ స్పూన్ నెయ్యి వేసుకుని తిప్పి.. ఒక బౌల్లోకి తీసుకుని చల్లారనివ్వాలి. అనంతరం గోధుమ పిండి ముద్దను చిన్న చిన్న నిమ్మకాయ సైజ్ బాల్స్‌లా తీసుకుని గిన్నెలా ఒత్తుకుని దానిలో కొద్దికొద్దిగా చిలగడదుంప మిశ్రమాన్ని పెట్టుకుని బాల్స్‌లా చుట్టుకోవాలి. వాటిపై కొద్దికొద్దిగా పొడి గోధుమ పిండి చల్లుకుంటూ చపాతీల్లా చేసుకుని నేతిలో దోరగా వేయించుకుంటే సరిపోతుంది. □

## ఉపాధి పనులు పరిశీలన



దత్తిరాజేరు, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని టి.బూర్జవలస గ్రామంలో ఉపాధిహామీ పనులు, మధ్యాహ్నం భోజన పథకాన్ని ఎంపి డివో చంద్రకుమారి ఉపాధి పనులను శుక్రవారం పరిశీలించారు. ఉపాధి మస్తర్లను తనిఖీ చేశారు. ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలకు వెళ్ళి మధ్యాహ్నం భోజనం వంటలను పరిశీలించారు. పిల్లలకు ప్రభుత్వం ఇస్తున్న మెనూ క్రమం తప్పకుండా పెట్టాలన్నారు. వంటలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపివో వెంకటప్పలనాయుడు, ఉపాధ్యాయులు క్షేత సహాయకురాలు రామలక్ష్మి పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ అధ్యక్షురాలుగా జగన్నాథరావు

గరివిడి, మార్చి 15 ప్రభాతవార్త



ఎపిటిఎఫ్ గరివిడి మండల కమిటీ అధ్యక్షురాలుగా పి.జగన్నాథరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు డి.ఈశ్వరరావు సమక్షంలో జిల్లా కార్యదర్శులు మీసాల వెంకటరమణ ఎన్నికల అధికారిగా వ్యవహరించి న ఎపిటిఎఫ్ గరివిడి మండల కమిటీ ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి. కమిటీ ప్రదాన కార్యదర్శిగా ఎం.అచ్చెంనాయుడు ఉపాధ్యక్షులు కె.నాగేశ్వరరావు, కె.ఈశ్వరరావు, కార్యదర్శులుగా ఎం.పాపినాయుడు, ఎం.రమేష్, సన్యాసిరావు, కె.రమేష, పి.సూర్యనారాయణ, జిల్లా కౌన్సిలర్లుగా వై.సత్యం, ఎం.వి.రమణ, పి.సూర్యనారాయణ, జిల్లా కౌన్సిలర్లుగా వై.సత్యం, ఎం.వి.రమణ, ఎం.వి శ్రీను, ఒమ్మి సురేష్, జి.వి రమణ, కె.వెంకటేశ్వరరాజు, చంద్రశేఖర్, రవివర్మ, జయప్రసాద్‌లు ఎన్నికయ్యారు. కాగా కమిటీ గౌరవాధ్యక్షులుగా ఆర్.రామునాయుడు, అసోసియేట్ అధ్యక్షులుగా అప్పన్న, అదనపు కార్యదర్శి పి.వి.రమణమూర్తి ఎన్నికయ్యారు.ఎన్నికల పరిశీలికునిగా ఎ.వి.శ్రీను, ఎలక్షన్ ఆఫీసర్గా ఎం.వి.రమణ, వ్యవహరించారు. నూతన కమిటీకి పలువురు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసు చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీలు ముమ్మరం

శృంగవరపుకోట, మార్చి 15 ప్రభాతవార్త



మండలంలోని బొడ్డవర పోలీసు చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలు పోలీసులు ముమ్మరం చేశారు. బొడ్డవర ప్రాంతం అల్లూరి సీతారామరాజు (ఏజెన్సీ) జిల్లాకు ముఖ ద్వారం కావడతో అరుకు ప్రాంతం నుంచి విజయన గరం, విశాఖ జిల్లాల పరిధిలోకి వస్తున్న వాహనాలను నిలిపి వేసే పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అరుకు ఏజె న్సీ ప్రాంతం నుంచి అక్రమ గంజాయి రవాణాను అరికట్టడంతో పాటు ఇసుక, మద్యం రవాణాను అరికట్టేం దుకు వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. అంతేకాకుండా ముఖ్యంగా ఎన్నికలు సమీపిస్తుండటంతో పోలీసులు వాహనాల తనిఖీలను ఇంకా ముమ్మరం చేశారు. రాత్రి, పగలు నిత్యం చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. 2021లో అప్పటి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయితో పాటు ఇతర నిషేదిత వస్తువుల రవాణాను అరికట్టేందుకు ఏజెన్సీకు ముఖ ద్వారమైన బొడ్డవర ప్రాంతంలో పకడ్బందీగా పోలీసు చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు.

## సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షలో డీవీఎల్ స్కూల్ ప్రతిభ

శృంగవరపుకోట, మార్చి 15 ప్రభాతవార్త



సైనికస్కూల్లో అరోతరగతిలో ప్రవేశం పొందుటకు దేశవ్యాప్తంగా జరిగిన ప్రవేశ పరీక్షలో మండలంలోని భవానీ నగర్ డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. విద్యార్థులు పోటీ పరీక్షలను ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దాలని పాఠశాల వ్యవస్థాపకులు కొలపర్తి రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ వరలక్ష్మి సూచనల మేరకు పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్, రెక్టార్ ఆఫ్ ఐఐటి నీట్, సైనిక్ ఫౌండేషన్ డాక్టర్ మిత్తిరెడ్డి వెంకటరమణ ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి విద్యార్థులను పోటీ పరీక్షలకు అనుగుణంగా తీర్చిదిద్దారు. పాఠశాల నుంచి మొత్తం 11 మంది విద్యార్లుఉ పరీక్షలు రాయగా గొంప ప్రమోద్ సాయి 240 మార్కులు సాధించగా నిరుజోగి బాల శ్రీరామ్ సాకేత్ 228 మార్కులు సాధించారు. అలాగే మిగతా విద్యార్థులు కూడా రెండు వందల పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు కొలపర్తి రాజేంద్రప్రసాద్, డాక్టర్ వరలక్ష్మితో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్ ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులను, వారికి ప్రత్యేక తీర్పుదు ఇచ్చిన డాక్టర్ మిత్తిరెడ్డి వెంకటరమణను అలాగే సహాపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## నాడు-నేడు ఫేజ్ 2 పనులు వేగంగా పూర్తి చేయండి

రామభద్రపురం, మార్చి 15 ప్రభాతవార్త



రామభద్రపురం మండలంలోని మనబడి నాడు-నేడు రెండు దశ పనులు వేగంగా పూర్తి చేయాలని మండల విద్యాశాఖాధికారి తిరుమల ప్రసాద్ ప్రధానపాధ్యాయులను ఆదేశించారు. ఇటీవల నాడు-నేడు ఫేజ్2 పనుల కోసం మళ్ళీ రివాల్వింగ్ ఫండ్ అకౌంట్లలో జమ కావడం వల్ల వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సరైన సమయంలో పనులు పూర్తి చేయకపోతే మిగిలిన అమౌంట్‌ను టిఈఓ ద్వారా అవసరమునన పాఠశాలకు నగదు బదిలీ జరుపుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో డిఈ శ్రీ జగ్గారావు, ఎంఈఓ 2 పెంటయ్య పాల్గొన్నారు.

## రసాయనక ఎరువులకు స్వస్తి పలకాలి : వ్యవసాయధికారి

పాచిపెంట, మార్చి 15 ప్రభాతవార్త

రైతులు రసాయనిక ఎరువులను విచక్షణ రహితంగా వినియోగించడం వల్ల భూసారం క్షీణించి వేసిన పంటలకు చీడపీడలకు గురై పంటలు దిగుబడి రాకపోవడంతో రైతులు నష్టాలు గురవుతున్నారని మండల వ్యవసాయా ధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించా రు. తక్షణమే రైతులు రసాయనక ఎరువులకు స్వస్తి పలికి నానో ఎరువులు వినియోగించాలని ఆయన కోరారు. మండలంలో శు క్రవారం ఆజూరు గ్రామంలో వరి, చోడి పంటలను వ్యవసాయ అధికారి పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ గిరిజన రైతులు ప్రకృతి సేద్య పద్దతులలో పంటలను పండించాలని చిరుధాన్యాలను ఎక్కువగా పండించాలని తమ చుట్టూ దొరికే ప్రకృతి వనరులతోనే జీవామృతాలు కషాయాలను ఎలాంటి ఖర్చు లేకుండా పండించాలని తెలిపారు. అనంతరం వెలుగు ఏపీఎం జై కుమార్ ఏర్పాటు చేసిన మహిళ సమాఖ్యలో మాట్లాడుతూ సంప్రదాయ రసాయన ఎరువుల స్థానంలో నానో ఎరువులను వాడుకున్నట్లయితే ఖర్చు తగ్గమే కాకుండా పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా ఉంటుందని పోషణకు లోపాలు ఎక్కువగా ఉన్నప్పుడు త్వరగా సరిద్దాలంటే నానో ఎరువులు ఎంతగానో ఉపయోగప డతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సురేష్, విజయ్ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేశాం మళ్ళీ ఆశీర్వదించండి

గుర్ల, మార్చి 15 ప్రభాతవార్త



ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తుచా తప్పకుండా అమలు చేశాం మళ్ళీ రానున్న ఎన్నికల్లో మళ్ళీ ఆశీర్వదించాలని జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను కోరారు. శుక్రవారం దమరసింగి గ్రామంలో చనమల్లపేట వరు ఒక కోటి 80 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే కొండగండ్రేడు గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్న మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ సీం చేయడానికి అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల మేరకు అమలు చేసి, మాట తప్పకుండా మడమ తిప్పకుండా ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలు అమలు చేసి ఆదుకున్న ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. గత ప్రభుత్వం హామీలు తుంగలో తొక్కి కమిటీలు పేరుతో సొంత పార్టీ వారికే అమలు చేసి అర్హులకు మొండి చేయి చూపించిన పార్టీలకు నమ్మవద్దని అన్నారు. ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షమ్ర పథకాలు ప్రజలకు అమలు చేసే అర్హులకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రిదేనన్నారు. ఈ సమావేశంలో రాజాం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస పార్టీ పరిశీకులు కె.వి.సూర్యనారాయణరాజు (పులిరాజు), ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జమ్ము స్వామినాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలు ప్రచారం



పార్వతీపురం, మార్చి 15 ప్రభాతవార్త

మన దేశ ప్రధానమంత్రి ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వాలు తమ ముద్ర వేసుకోవడం తగదని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సొండి సంజీవ్ మాస్టారు అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానికంగా కేంద్ర ప్రభుత్వ పథకాలో ఒకటైన ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్, సబ్సిడీపై ప్రజలకు అవగాహన పరచి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న ఉజ్వల గ్యాస్ కనెక్షన్ యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్ ఉచితంగా ఇస్తూ గ్యాస్ సిండర్ కేవలం 827 రూపాయలకే ఇచ్చి ఈ అమౌంట్‌లోచి రూ.310 సబ్సిడీ మనిగా తిరిగి వారి వారి బ్యాంకు ఖాతాలకు పంపుతున్నారన్నారు. అలాగే అన్ని రంగాల్లో భారతదేశ ముందండాలనే లక్ష్యంతో రైల్వే స్టేషన్లు ఆధునీకరణ, విమానాశ్రయంలు నిర్మాణాలు చేపడుతున్న సంగతి తెలిసిందేనన్నారు. వ్యవసాయ రంగలో ఎరువులు జట్టుటకు డ్రోన్లు ఉపయోగించుటపై శిక్షణ మొదలగు అంశాలను మోడీ ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున లబ్ధిదారులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల తనిఖీ

పార్వతీపురం, మార్చి 15 ప్రభాతవార్త



సాధారణ ఎన్నికలకు ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ కేంద్రాలను పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి విక్రాంత్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. మౌళిక సదుపాయాలు, భద్రత ఏర్పా ట్లను పరిశీలించా రు. స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ కేంద్రాలలో కల్పించాల్సిన మౌళిక సదుపాయాలు ఈసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లను గుర్తించి స్బిందికి ఆదేశాలు జారీ చేశారు. నిరంతరం సి.సి కెమెరాలు పర్యవేక్షణ, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండాలని స్పష్టం చేశారు. బారికేడ్లు ఏర్పాటు, రాత్రి వేళల్లో వెలుగు ఉండేలా విద్యుత్ సదుపాయం, రక్షిత విద్యుత్ వైరింగ్ వేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా రెవెన్యూ అధికారి కె.కేశవనాయుడు, రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.హేమలత, పి.డి.కె రామచంద్రరావు, రోడ్లు భవనాల ఇంజనీరింగ్ అధికారి ఎస్.వేణుగోపాలరావు, డీ అప్పాజీ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆర్.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## తూర్పు కాపులు బానిసలుగానే బతకాలా?

విజయనగరం అర్బన్, మార్చి 15 ప్రభాతవార్త



తూర్పు కాపులు ఎల్లప్పుడూ కట్టు బానిసలాగానే బతకాలా? మాకంటూ ప్రత్యేకమైన ఆత్మాభిమానం లేదా? జీవితాంతం అగ్రకులా లకు అడుగులకు మడుగులొత్తేలా మేం బతకాల అంటూ తూర్పు కాపులు ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట సభలలో తూర్పు కాపులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తూర్పు కాపులు సామాజిక వేదక ఆధ్వర్యంలో తూర్పు కాపుల నిరాహార దీక్షలు చేపట్టారు. ముందుగా తూర్పు కాపు సామాజిక ప్రతినిధులు కలెక్టర్ కార్యాలయం వద్ద గల జ్యోతిరావుపూలే విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అనంతరం నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా తూర్పుకాపు సామాజిక వేదిక నాయకులు రొంగలి రామారావు, మజ్జి అప్పారావు, మంత్రి రమణమూర్తి, గంగిరెడ్డి సాంబ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 12 లక్షల మంది తూర్పు కాపులు ఉన్నారని, అయినప్పటికీ కొన్ని రాజకీయ పార్టీలు తూర్పు కాపులకు సముచిత స్థానం కల్పించకుండా అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో 12 లక్షల మంది ఉన్న తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన వారికి విజయనగరం పార్లమెంటు స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు పిళ్ళా విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు పిన్నింటి చంద్రమౌళి, కెల్ల సూరిబాబు దితరులు నిరసన దీక్ష శిబిరం వద్దకు వచ్చి తన సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సామాజిక వేదిక న్యాయ సలహాదారులు చందక చిన్ని ప్రభాకర్, తూర్పు కాపు సామాజిక వేదిక కోశాధికారి తట్టికాల వెంకటరమణ, పత్తిగిల్లి రామారావు మంత్రి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ప్రభుత్వం తోటి మహిళాభివృద్ధి

కురుపాం, మార్చి 15 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఎన్ని కలలో మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చా రని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీ వాణి అన్నారు. శుక్రవారం ఆసరా మహిళలకు చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ప్రభుత్వ ంలో మహిళకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని ఆమె అన్నారు. 2014 ఎన్నికలలో చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో మహిళలకు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చలేకపోయారని వాటిని 2019లో ముఖ్యమంత్రగా జగన్మోహన్‌రెడ్డి ఆయిన వెంటనే రుణమాఫీ చేశారని అలాగే మహిళలకు అన్ని విధాల ఆదుకున్నారని ప్రతి ఏడాది ఆసరా కింద ఇచ్చిన మాట తప్పకుండా డబ్బు బ్యాంకులలో జమ చేశారని అదే జగన్మోహన్‌రెడ్డి మాట ఇచ్చారంటే మాట తప్పరని ఆమె అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ ఒక్కరికీ రుణమాఫీ, ఆసరా,అమ్మఒడి, లాంటి పలు పథకాలను అమలు చేశారని ఆమె అన్నారు. ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలతో మీ ముందుకు వచ్చి నమ్మించే ప్రయత్నం చేస్తారని ఈ ఐదేళ్ళు కనిపించని ప్రజలు వారికి అభివృద్దిని వివరిస్తూ ఈమ ముందుకు వస్తామని మా ప్రభుత్వం ద్వారా మీరు లబ్దిపొందారు అంటేనే మాకు ఓటు వేయండి అనేది మా నినాదం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి ప్మావతి, జడ్పీటీసీ సుజాత, మాజీ జడ్పీటీసీ అందవరపు కోటేశ్వరరావు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు నిసార్,కురుపాం సర్పంచ్ సుజాత, మం డల పార్టీ కన్వీనర్ గౌరీ శంకరరావు, వైఎస్సార్ పార్టీ జిల్లా ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, మండలం లో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ద్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

కొత్తవలస, మార్చి 15 ప్రభాతవార్త



జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవం కొత్తవలస రాజా థియేటర్ వద్ద గురువారం సాయం త్రం ఘనంగా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా జనసేన జిల్లా నాయకులు గురాన అయ్యలు, ఎం.శ్రీనివాసరావు, వబ్బిన సన్యాసి నాయుడు విచ్చేశా రు. గొరపల్లి బ్రదర్స్ రవి, చినబాబు ఆధ్వర్య ంలో జరిగిన సభకు రమెళ్ళ శివాజీ అధ్యక్షత వహించారు. సభలో జనసేన ఉత్తరాంధ్ర నాయకులు, నియోజవర్గ నాయకులు మాట్లాడుతూ వైసీపీని ఎందుకు ఓడించాలని జనసేన, బిజెపి, టీడీపీ కూటమిని ఎందుకు గెలిపించాలో వివరిస్తూ జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎలాంటి అభివృద్ధి చేయకుండా సంక్షమ పేరుతో ప్రభుత్వ ఆస్తులను తాకట్టులో పెట్టి అప్పుల ఊబిలో పెట్టారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస మండల అధ్యక్షులు గొరపల్లి రవికుమార్ వేపాడ మండల అధ్యక్షుడు సుంకర అప్పారావు, ఎస్.కోట మండలాద్యఓఉడు కె.రామకోటి, ఎల్.కోట మండల నాయకులు ఆలమండ రాంబాబు, జామి మండల నాయకులు దేగల ఈశ్వరరావు పాల్గొన్నారు.

## వైసిపి నుంచి జనసేనలోకి చేరికలు

మక్కువ, మార్చి 15 ప్రభాతవార్త



మండలంలోని నంద పంచాయీ పెద ఊటగడ్డ గ్రామంలో వైసిపి ప్రభుత్వం పాలనపై విరక్తి చెంది జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పవన్‌కల్యాణ్ ఆశయ సాధన మెచ్చి మక్కువ మండల జనసేన పార్టీ ఉపాధ్యఓఉడు వెంపడాపు సుగుణేశ్వ రరావు అధ్యక్షతన సుమా రుపలు కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. ఈ క్యాక్రమానికి ముఖ్య అతిథిగా సాలూరు నియోజకవర్గం సమన్వయకర్త గేదెల రిషివర్ధన్ పాల్గొన్నారు. ఈ కుటుంబాలను ఆయన జనసేన కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరో ఉపాధ్యక్షుడు గొట్టాపు వెంకటేష్, బీసీ సెల్ కోఆర్డినేటర్ బోన్ పాపారావు యాదవ్, బిసి కోఆర్డినేటర్ నరేష్, ఎస్.సి సెల్ కోఆర్డినేటర్ బంగారాజు, ఎస్.టి సెల్ కోఆర్డినేటర్ సంజీవ్, కార్యకర్తలు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## సార్వత్రిక ఎన్నికల్లో కూటమిదే అధికారం



గరివిడి, మార్చి 15 ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బిజెపి కూటమి విజయం సాధించి రాష్ట్రలో అధికారం చేపడుతుందని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనతో ప్రజలు పూర్తిగా విసుగుపోయారని రానున్న ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి పంపించి కూటమికి అధికారాన్ని ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన దీమా వ్యక్తం చేశారు. చీపురుపల్లి టీడీపీ కార్యాలయంలో మూడు పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ ఎమోడీ అన్ని రంగాలలో దేశాన్ని అభివృదిధ చేస్తున్నారన్నారు. భారతదేశంలో కూడా అత్యంత స్పీడ్‌గా ప్రయాణించే రైలును అభివృద్ధి చేసిందని మోడీ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎస్.వి.ఎల్.ఎన్ రాజు, మన్నెపూరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విసిరిగిరి శ్రీను, టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు, పైల బలరాం, దన్నాన రామచంద్రుడు, తాడ్డే సన్యాసినాయుడు, సారేపాక సురేష్, కోట్ల సుగుణకారారవు, పాల్గొన్నారు.

## నంద గ్రామంలో వాలీబాల్ కిట్లు పంపిణీ

మక్కువ, మార్చి 15 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గం ఇన్‌చార్జి తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంద్యారాణి జన్మదినం కారణంగా నంద గ్రామంలో పలు గ్రామాల వారికి వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించారు. అనంతరం వాలీబాల్‌లో విజేతలకు తెలుగుదేశం సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడు, వాలీబాల్ కిట్లను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంపడాపు స్వామినాయుడు, అఖ్యాన తిరుపతిరావు, దాకేటి గౌరినాయుడు, జాగన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా కుమ్మరిగుంట

విజయనగరం అర్బన్, మార్చి 15 ప్రభాతవార్త



విజయనగరం వైశ్య కార్పొరేషన్ జిల్లా డైరెక్టర్ పదవి కుమ్మరిగుంట శ్రీనివాసరావును వరించింది. ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ వారి పిలుపు మేరకు కుమ్మరిగుంట విజయవాడ వెళ్ళారు. శుక్రవారం బి.సి వెల్ఫేర్ కార్పొరేషన్ ఎం.డి. శ్రీధర్‌రెడ్డి, శాసనసభ్యుడు వెల్లంపల్లి శ్రీనివాసరావు సమోంలో ఆర్యవైశ్య జిల్లా డైరెక ్టర్గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం అధ్యక్షుడు నారాయణం శ్రీనివాసరావు, పట్టణ ప్రముఖులు రవ్వా శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

## గ్లకోమాపై అవగాహన సదస్సు

కురుపాం, మార్చి 15 ప్రభాతవార్త



45 సంవత్సరాలు దాటిన తరువాత ఇధిగా నేత్ర పరీక్షలు చేయించాలి జిల్లా కంటి వెలుగు నేంద్ర అధికారి నగేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో గ్లకోమవ్యాధిపై అవగాహన సదస్సు, నివారణ చర్యలపై నేత్ర పరీలు డాక్టర్ నగేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆశాలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని, ముఖ్యంగా రక్తపోటు ఉన్న గ్లకోమ పరీక్షలు చేయించుకోవడానికి ముందుకు రావాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఏడాది మార్చి 2వ వారం వారోత్సవాల ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. నేత్ర వైద్య అధకిఆరి నగేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు ప్రకారం అంధత్వ కేసుల్లో ఐదు శాతం గ్లకోమ అంధత్వం అక్రమించి ఉన్నందని తెలుస్తుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో నేత్రదానంపై అవగాహన సదస్సులు, ర్యాలీలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సుకృత, డాక్టర్ మౌనికక, డాక్టర్ ఆశాలత, నేత్ర వైద్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలి



### టిడిపి కౌన్సిలర్ కింతాడ కళావతి డిమాండ్

నెల్లిమర్ల, మార్చి 15 ప్రభాతవార్త

నెల్లిమర్ల గాంధీనగర్ కాలనీ, మండల పరిషత్ కార్యాలయ సమీపంలోని జగనన్న కాలనీ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు చేపట్టాలని టిడిపి జిల్లా మహిళా అధికార ప్రతినిధి, నగర పంచాయతీ ఒకటో వార్డు కౌన్సిలర్ కింతాడ కళావతి డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా ఆమె తహసీల్దార్ ధర్మరాజును కలిసి లిఖిత పూర్వక ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్బంగా కళావతి విలేకర్లతో మాట్లాడుతూ గాంధీనగర్ కాలనీలోని పాత తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఓ నాయకుడు 20 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అమ్మకాలు చేస్తున్నారని, ముస్లింల స్మశానానికి వెల్లే దారి లేక స్తానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆరోపించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన ్న జగనన్న కాలనీలో అధికార పార్టీకి చెందిన మరో నాయకుడు స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగాషెడ్ ను నిర్మించాడని ఆమె ఆరోపించారు. తక్షణమే ఈ రెండు అంశాలపై రెవెన్యూ అధికారులు విచారణ చేసి ఆక్రమణ దారులపై చర్యలు చేపట్టాలని కళావతి డిమాండ్ చేశారు.

## నల్లబ్యాడ్జీలతో పంప్ హౌస్ కార్మికులు నిరసన

నెల్లిమర్ల, మార్చి 15 ప్రభాతవార్త

ముషిడిపల్లి, రామతీర్థం, నెల్లిమర్ల మాస్టర్ పంప్ హౌస్ కార్మికులు నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తమకు గత 8 నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదని వారు ఆరోపించారు. సోమవారం నాటికి జీతాలు చెల్లింపు చేయకపోతే మంగళవారం అర్థ రాత్రి నుంచి రక్షిత మంచి నీటి పథకాల నుంచి తాగు నీటి సరఫరా నిలిపివేస్తామని వారు హెచ్చరించారు. ఇందులో భాగంగా శుక్రవారం వారు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం నాయకులు అప్పారావు,పైడిరాజు, సన్యాసిరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## సెంచూరియన్‌లో గజజ్యోతి 2024 వేడుకలు

నెల్లిమర్ల, మార్చి 15 ప్రభాతవార్త



విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించడానికి గజజ్యోతి వేడుకలు ఎంతో దోహదపడతాయని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి అన్నారు. శు క్రవారం ఆయన ఈ వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారు ్దలు హద్దులో ్లు ఉంటూ తమ ఆనందోత్సాహాలను పాలుపంచుకోవాలని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ విద్యారు ్దలు ఈ వేడుకల్లో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, ఐక్యూఏసి డీన్ ప్రొపెసర్ పిఎస్‌వి రమణారావు, డీన్ డాక్టర్ సన్నిడియోల్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, డీన్ డాక్టర్ పుష ్పలత తదితరులు మాట్లాడరు. తర్వాత క్యాంపస్‌లో నృత్య ప్రదర్శనలు, పులివేషాలతో పాటు పలు సాంస్కృతిక ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలకు కల్చరల్ స్పోర్ట్స్ అండ్ రెస్పాన్సిబిలిటీ బృంద సభ్యులు డాక్టర్ జోగినాయుడు, ఎం.శ్రావణి, చిరంజీవి మహంతి, నారాయణ, ఎస్. అలనతేజ తదితరులు నేతృత్వం వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 11:14 AM Page 1





# 'భీమా'కు అద్భుతమైన స్పందన వస్తోంది: హీరో గోపీచంద్

మాచోస్టార్ గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా... ఎ.హార్షదర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ నిర్మించారు.. ప్రియా భవానీశంకర్, మాళవిక శర్మ హీరోయిన్లు. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న ప్రపంచ వ్యాప్తం గా విడుదలై సంచలన విజయం అందుకుంది.. ఈనేపథ్యంలో యూనిట్ థాంక్స్ మీట్ నిర్వహిం చింది.. హీరో గోపీచంద్ మాట్లాడుతూ, ఇంత విజయాన్ని అందించినప్రేక్షకులకు ధన్యవాదాలు అని అనానవరు. సినిమాకు చాలా మంచి ప్రశంసలు వస్తున్నాయని తెలిపారు. సినిమాచాలా బాగుం దన్నారు. రెండు క్యారెక్టర్స్‌లోచక్కని వేరియేషన్స్ చూపించారని మంచి అప్లాజ్ వచ్చిందన్నారు.. ఇంకా చూడని, వారంతా సినిమాను చూడాలని కోరారు..



ఇందులోగ్రాఫిక్స్, యాక్షన్, కామెడీ అద్భుతంగా ఉంటాయన్నారు.. మా విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవటానికి వచ్చిన మారుతి, సంపత్‌నంది గార్లకు థాంక్స్ అన్నారు. ఇంత మంచి కథ తీసుకొచ్చి, ఆడియెన్స్‌కు ఏంకావాలో అలాంటి మంచి కమర్షియల్ ప్యాక్డ్ సినిమా ఇచ్చిన హార్షకి థాంక్స్ అన్నారు. నిర్మాత కెకె రాధా మోహన్ మాట్లాడుతూ, భీమా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుందని చెప్పారు..పిల్లలు, పేరెంట్స్ కలిసి చూసే సినిమా అన్నారు.వచ్చేవారం నుంచి కలెక్షన్స్‌పెరుగుతాయని భావిస్తున్నామని తెలిపారు.. ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన బాగుందని తెలిపారు. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయని, తప్పకుండా అందరూ చూడాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు మారుతి, సంపత్ నంది, చిత్ర దర్శకుడు హార్ష,మాళవికా శర్మ,

# కేవలం నవ్వించాలనే ...

హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ హుషారు ఫేమ్ శ్రీహర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ఓం భీం బుష్..తో ప్రేక్షకులను అలరించ బోతున్నారు. విసెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యువి క్రియేషన్స్ సమర్పిస్తోంది.. టీజర్, పస్ట్ సింగిల్‌తో పాజిటివ్ ఇంప్రెషన్‌ను క్రియేట్ చేసింది..మేకర్స్ తాజగా సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ముగ్గురు గ్రామంలోకి వచ్చా, బ్యాంగ్ బ్రోస్‌ఎటు జెడ్ సొల్యూషన్స్‌ను ఎస్టాబ్లిష్ చేయటంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది.. శ్రీ విష్ణు తన అద్భుతమైన కామెడీ టైమింగ్‌తోఆకట్టుకున్నారు. సామజవరగమనతో ఇంత పెద్ద హిట్ కొట్టినప్పటికీ, నవ్వులు



పంచటానికి ప్రియదర్శి, రాహుల్‌రామకృష్ణలకు సమానమైన స్థానాన్నికల్పించిన శ్రీవిష్ణును తప్ప కుండా అభినందించాలి.. ఈ కార్యక్రమంలో శ్రీవిష్ణు మాట్లాడుతూ, మార్చి 22న థియేటర్స్‌కు రావాలని, మీరు నవ్విన నవ్వులకు థియేటర్స్ బద్ధలైపోతాయని అన్నారు. బాగా ఎంజాయ్ చేస్తారని అన్నారు. 22న ఎవరూ మిస్ కావద్దని అన్నారు. మిమ్మల్ని నవ్వించాలనే ఉద్దేశ్యంతోనే సినిమా చేశామని అన్నారు. రెండు వందల శాతం పిచ్చిపిచ్చిగా నవ్వుతారని అన్నారు. కేవలం ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వాలని ఫిక్స్‌అయి చేసిన సినిమా అని తెలిపారు. అవకాశం ఇచ్చిన యువీ వంశీ, సునీల్‌గారికి థాంక్స్ అన్నారు. దర్శకుడు హార్ష చాలా హిలేరియస్‌గా సినిమా తీశారన్నారు. సినిమా యూనిట్ అందరికీ ధన్యవాదాలు అని అన్నారు. ప్రియదర్శిమాట్లాడుతూ, మార్చి 22న తప్పకుండా అందరూ థియేటర్లకు రావాలని డబుల్ డోస్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇస్తామని ప్రామిస్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ హార్ష కొనగంటి, నిర్మాత సునీల్ బలుసు మాట్లాడారు.


# వెంకటేష్ కుమార్తె మెహందీ వేడుకలో నమ్రత, సితార సందడి

త్వరలో 'విక్టరీ' వెంకటేష్ ఇంట పెళ్లిబాజాలు మోగనున్నాయి.వెంకటేష్ చిన్నకుమార్తె హయవాహిని,.. వివాహబంధంతో అడుగుపెట్టబోతోంది. ఇప్పటికే ఈస్టార్‌కిడ్ నిశ్చితార్థం జరిగిన విషయం విదితమే.. విజయవాడకు చెందిన ఓ డాక్టర్‌తో హయ వాహిని నిశ్చితార్థం జరిగింది...ఈ ఇంట వివాహ వేడుక రామానాయుడు స్టూడియోలో జరగబోతోందని తెలిసింది. తాజాగా హయ వాహిని మెహందీ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకు మహేష్‌బాబు సతీమణి





నమ్రత శిరోద్కర్ తోపాటు, సితార కూడా హాజరయ్యారు.. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.. నమ్రత క్రీమ్ కలర్ లెహంగాలోన కన్పించింది.. సితార బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్‌లో సందడి చేసింది., వధూవరులతో కలిసి నమ్రత దిగిన ఫొటోలకు నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తు న్నారు. మహేష్ ఫ్యామిలీ మంచి బాండింగ్ మెయింటైన్ చేస్తుందని కామెంట్లు పెడుతు న్నారు.. సితార ఎవర్‌గ్రీన్ బ్యూటీ..అంటూ కొనియాడుతున్నారు.





న్యూ ఈవెంట్ లుక్ బర్త్‌డే వేడుకలో ఆలియాభట్

# హీరో ఆనంద్ దేవరకొండ బర్త్‌డే స్పెషల్ 'గం..గం..గణేశా' కొత్త పోస్టర్

యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ, కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేసింది 'గం..గం..గణేశా' టీం.. ఈసినిమాను హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు.. ఉదయ్‌శెట్టి ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆనంద్ దేవరకొండ తన కెరీర్‌లో చేస్తున్న ఫస్ట్ యాక్షన్ మూవీ ఇదే కావటం విశేషం. గం..గం.గణేశా... నుంచి కొత్త పోస్టర్‌లో రకరకాల



ఆయుధాలు పట్టుకుని మీదకు వస్తున్న విలన్స్‌ను నవ్వుతూ చూస్తున్న ఆనంద్‌దేవరకొండ స్టిల్ ఉంది.. ఈ విలన్స్‌తోపాటే రోజ్ ఫ్లవర్ ఇస్తున్న హీరోయిన్‌ను కూడ చూపించటం ఆసక్తికరంగా ఉంది.. ప్రస్తుతం ఈచిత్రం రిలీజ్‌కు రెడీగా ఉంది.. త్వరలోనే సినిమా గ్రాండ్ రిలీజ్‌కు రానుంది.

# 'డ్యూయెట్' లో మదన్ క్యారెక్టర్



ఆనంద్ దేవరకొండ నటస్తున్న ఆయూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్ 'డ్యూయెట్'.. ఈచిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో కెఇ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్‌రెడ్డి సహనిర్మాతగా వ్యవహారి స్తున్నారు. మిధున్ వరదాజ కృష్ణన్ ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శుక్రవారం ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈచిత్రంలో ఆయన నటిస్తున్న మదన్ క్యారెక్టర్ లుక్‌ను రిలీజ్ చేశారు.. మనసంతా ప్రేయసిని నింపుకున్న ప్రేమికుడిగా ఆనంద్ దేవరకొండ ఈ లుక్‌లో కన్పించారు. త్వరలోనే డ్యూయెట్ సినిమా ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేస్తామని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ చిత్రీ కరణలో ఉంది.. ఓ డిఫరెంట్ ప్రేమ కథగా ప్రేక్షకులకు సరికొత్త అను భూతిని కల్గించేలా డ్యూయెట్ ఉంటుందని

# మిలాన్ ఫ్యాషన్ వీక్ టాప్ 10 బ్రాండ్స్‌లో చోటు

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహారిస్తున్న జపాన్ ఫ్యాషన్ బ్రాండ్ ఒనిట్సుక టైగర్ మిలాన్ ఫ్యాషన్ వీక్‌లో టాప్10లో ఒకటిగా నిలిచింది.. ఎర్న్‌మీడియా వాల్యూ ఈ జాబితాను తయారుచేసింది.. ఫ్యాషన్ బ్రాండన విలువను డాలర్స్‌తో చూసినపుడు రష్మిక బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఒనిట్సుక టైగర్ బ్రాండ్ టాప్10లో 9వ



స్థానంలోనిలిచింది. ఎర్న్ మీడియా వ్యాల్యూ ప్రకారం ఒనిట్సుక టైగర్ ఫ్యాషన్ బ్రాండ్ 75 లక్షల డాలర్ల వర్త్ కలిగి ఉంది.. గత నెల 20 నుంచి 26 వరకు ఇటలీలోని మిలాన్‌లో జరిగిన ఫ్యాషన్ వీక్‌లోరష్మిక మందన్న ర్యాంప్ పై నడిచింది.. ఈ ఫ్యాషన్ షోలో పాల్గొని ఒనిట్సుక టైగర్ బ్రాండ్‌ను రష్మిక ప్రమోట్ చేసింది.. పుష్ప, యానిమల్ మూవీస్‌తో గ్లోబల్ క్రేజ్ తెచ్చుకుంది రష్మిక మందన్న. ఈ క్రమంలోనే ఆమెకు ఇంటర్నేషనల్ బ్రాండ్స్‌కు ప్రచారకర్తగా పనిచేసే అవకాశాలు దక్కుతు న్నాయని.. తనకున్న వరల్డ్ వైడ్ క్రేజ్‌తో ఆ బ్రాండ్స్‌కు మరింతం ప్రచారం కల్పిస్తోందీ భామ.

# కుర్రకారు గుండెల్లో గుబులు



చాన్నాళ్ల తర్వాత అమెరికా కోడలు ప్రియాంక చోప్రా ముంబైలో అడుగుపెట్టింది.. తన పుట్టింటి కి వచ్చింది.. విశేషం ఏంటంటే.. ఒక లగ్జరీ బ్రాండ్ ఈవెంట్ కోసం ఆమెముంబైకి వచ్చింది.. అక్కడు అడుగెడుతూనే మైండ్ బ్లాక్‌చేసింది.. ఇంకేముందీ కెమెరాకళ్లన్నీ ఆమె చుట్టూనే తిరిగాయి.. తాజాగా రిలీజైన ఫొటోల్లో పీసి అందం కుర్ర కారు గుండెల్లో రైళ్లు గెత్తిం చింది. సిల్క్ ప్యాంట్ ధరించిన ఈ భామ దానికి కాంబినేషన్‌గా స్టైలిష్ వైట్‌క్రాప్ టాప్ ధరించి అందాల విందు వడ్డిం చింది.. సుమారు ఏడాది తర్వాత పిసి భారత్ వచ్చి కెమెరాలముందు నవ్వులు పూయిస్తూ కన్పిం చింది. ఒకవైపు కెమెరాలకు ఫోజులి స్తూనే అందరినీ నమస్తే.. అంటూ పలకరిం చింది. అయితే ప్రధానంగా అమె ధరించిన నెక్లెస్ వైపే అందరి చూపు పడింది..

# 'అర్జునుడి గీతోపదేశం' ప్రారంభం

టాలెంటెడ్ యాక్ట్రెస్ వరలక్ష్మీశరత్‌కుమార్ మెయిన్ లీడ్‌గా, అఖిల్ రాజ్, దివిజ ప్రభాకర్ ఇతర ప్రధాన తారాగణతో సతీష్ గోగాడ దర్శకత్వంలో ఫస్ట్ కట్ ఫిల్మ్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్ నెం1గా రూపొందుతున్న చిత్రం 'అర్జునుడి గీతోపదేశం'. త్రిలోక్‌నాథ్.కె ,ప్రదీప్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి కనుమెలి అమ్మిరాజు



క్లాప్ ఇచ్చారు. మల్లాల సీతారామరాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. త్రిలోక్‌నాథ్, పూజిత స్క్రిప్ట్ అందించారు. లక్కంశెట్టి వేణుగోపాల్ తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు.. రాజీవ్ ఆదిత్య శశికమార్ ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు సతీష్ మాట్లాడుతూ,దర్శకునిగా ఇది నా తొలి చిత్రమన్నారు. ఈ కథచెప్పినపుడు నటీనటులంతా చాలా పాజిటివ్‌గా స్పందించారని తెలిపారు.. మార్చి 20 నుంచి మొదటి షెడ్యూల్ అమలాపురంలో మొదలు పెడుతున్నామని తెలిపారు.. తర్వాత వైజాగ్, హైదరాబాద్, చెన్నైలో తర్వాతి షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ, ఫస్ట్‌కట్ ఫిల్మ్ ఫ్యాక్టరీలో ఇది తొలి సినిమా అన్నారు. సతీష్ చెప్పినకథ చాలా అద్భుతంగా ఉందన్నారు. ప్రేక్షకులందరినీ అలరించేలా సినిమా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాజీవ్, దివిజ తదితరులు మాట్లాడారు.

# పలు నూతన భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



పాతపట్నం, మార్చి 14 ప్రభాతవార్త

పాతపట్నం మండలం కొరసవాడ గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మాణం చేపట్టిన రైతు భరోసా కేంద్రం మరియు గ్రామ సచివాలయం నూతన భవనాలను ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభించారు. అలాగే మండల కేంద్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మాణం చేపట్టిన పాతపట్నం-1 గ్రామ సచివాలయ నూతన భవనంను శుక్రవారం ప్రారంభించారు. పరశురాంపురం పంచాయతీ నందన గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, పరశురాంపురం గ్రామంలో గ్రామ సచివాలయ నూతన భవనంను ప్రారంభించారు.

# మహిళలను మహారాణులు చేయాలన్నదే జగనన్న సంకల్పం: ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, మార్చి 15 ప్రభాతవార్త



ఎల్.ఎన్.పేట మండలంలోని కొవిలాం జంక్షన్ నందు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్.ఎన్.పేట మండల స్థాయి వరుసగా 4వ ఏడాది వైఎస్సార్ చేయూత కార్యక్రమానికి శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమెమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళా సాధికారత కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు మరియు చారిత్రాత్మక నిర్ణయాలను గూర్చి వివరించారు. అనంతరం లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేశారు. అనంతరం మహిళలతో కలిసి ఎమ్మెల్యే రెడ్డి శాంతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ పథకం ద్వారా 4 విడతగా ఎల్.ఎన్.ఎటమండలంలోని మొత్తం 2838 మంది లబ్ధిదారులకు 5.32 కోట్లు రూపాయల లబ్ధి చేకూరింది.

# ఇంటిపన్ను లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలి..పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష

సంతబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త



ప్రతి పంచాయతీలో ఇంటి పన్ను వసూలు లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలని టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలో జరుపుతున్న ఇంటిపన్నులు క్యాష్ లెస్ ట్రాన్‌జక్షన్స్, స్వామిత్వపై పురోగతి, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, పిడిఐ, పిఎఫ్ఎంఎస్ పేమెంట్స్ తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు. సంతబొమ్మాళి మండలంలో సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ కస్పా నౌపడ గ్రామ పంచాయతీ తదితర మేజర్ పంచాయతీలు ఇంటి పన్ను వసూళ్లలో లక్ష్యాలకు చేరువు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి ఎ.గోపాలరావు, కార్యదర్శులు డి.శ్రీనివాసరావు, ఎస్.ఢిల్లేశ్వరరావు, కె.పి.సిహెచ్. వి.వి.రాజు, జి.విజయ్‌కుమార్, ఎస్.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

సంతబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త




సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 364 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో వినియోగదారుల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వినియోగ దారుల హక్కులపై ప్రజలలో అవగాహన కలిగించడానికి 'మేలుకో మేలుకో వినియోగదారుడా మేలుకో', 'అరికడదాం అరికడదాం ఆన్‌లైన్ మోసాలను అరికడదాం' 'వినియోగదారుడా మేలుకో నీ హక్కులను తెలుసుకో' అంటూ నినాదాలు చేస్తూ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం కె.చైతన్య, గైడ్ టీచర్ టి.భాస్కరరావులు మాట్లాడుతూ మనమంతా వినియోగదారులమని మన బాధ్యతలను, హక్కులను తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు మీ తల్లిదండ్రులకు, జ్రలకు వినియోగదారుల హక్కులపై చైతన్యం కలిగించాలన్నారు. ప్రభుత్వం విద్యార్థుల వినియోగదారుల క్లబ్ ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేశారని తెలిపారు. మోసపూరిత ప్రకటనలు, ఆన్‌లైన్ మోసాలు, కల్తీ సరుకుల గూర్చి వివరిస్తూ ఓటిపిల పట్ల అప్రమత్తతతో ఉండాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారుల హక్కులు మరియు అవసరాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం మార్చి 15న వినియోగదారుల దినోత్సవం పాటిస్తారన్నారు. నేషనల్ కన్జుమర్ హెల్ప్‌లైన్ (ఎన్‌సీహెచ్) మొబైల్ యాప్‌లో కూడా బాధితులు ఫిర్యాదు చేయవచ్చునని 1915, 1800114000 టోల్‌ఫ్రీ నెంబర్లుకు కాల్ చేసి సమస్య చెబితే వారు పరిష్కరిస్తారని తెలిపారు.

# కత్తుల కవిటి హైస్కూల్ విద్యార్థులకు ఉచితంగా ప్లాంక్‌లు, పెన్నులు పంపిణీ



## శతశాతం ఉత్తీర్ణులుకండి

వీరఘట్టం, మార్చి 15 ప్రభాతవార్త

ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమవుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో శతశాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి బడి పాఠశాలకు, అటు తల్లిదండ్రులకు మంచి గుర్తింపును తీసుకు రావాలని ప్రధానోపాధ్యాయులు పి.సురాణి విద్యార్థులను పిలుపునిచ్చారు. శుక్రవారం కత్తులకవిటి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న 53 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా ప్లాంకులు, పెన్నులు అందించడంతో పాటు హాల్ టిక్కెట్లును కూడా సరఫరా చేసిన సందర్భంగా మాట్లాడారు. ఉన్నత విద్యలో రాణించాలంటే 10వ తరగతి మార్కులే కొలమానికంగా ఉంటాయని, దీన్ని గుర్తెరిగి విద్యార్థులందరూ చక్కగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు రాసే సమయంలో ఏ విద్యార్థి కూడా ఒత్తిడి లేకుండా ఉండాలని ఆమె హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.గౌరీశంకరరావు, బి.అమ్మ తరావు, ఎల్.అనీనాయుడు, సిహెచ్.మోహనరావు,టి.నగేష్, బి.మధుసూదనరావు, ఉమాదేవి, పాల్గొన్నారు.

# కళా వెంకటరావుకు ఎచ్చెర్ల స్థానం కేటాయించాలి

రాజాం, మార్చి 15 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యులు కిమిడి కళావెంకటరావుకు ఎచ్చెర్ల అసెంబ్లీ స్థానాన్ని కేటాయించాలంటూ రాజాంలో ఓ కళ్యాణ మండపంలో జరిగిన విలేకర్ల సమావేశంలో కాపు సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాపు నేతలు మాట్లాడుతూ కళా వెంకటరావు 1982లో దివంగత ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుంచి పార్టీలో ఉంటూ, తెలుగుదేశం పార్టీ గెలుపునకు అహర్నిశలు శ్రమించిన మహనేత అని తెలిపారు. అప్పట్లో ఉణుకూరు నియోజకవర్గం నుంచి శాసనసభ్యుడిగా పోటీ చేసి ఘనమైన మెజార్టీతో విజయం సాధించి మంత్రి పదవులను కూడా చేపట్టి నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందాలని తెలిపారు. ప్రస్తుతం రాజాం నియోజకవర్గాన్ని షెడ్యూల్ కులాలకు కేటాయించడంతో తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకు ఎచ్చెర్ల అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగుతూరని కాపు నేతలు తెలిపారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో కళా వెంకటరావు తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎచ్చెర్ల అసెంబ్లీ స్థానాన్ని కళా వెంకటరావుకు కేటాయించాల్సిందిగా తెలుగుదేశం పార్టీ అధినేతలకు తెలిసే విధంగా మీడియా సమావేశంలో అన్నారు. ఈ సమావేశంలో తెదేపా కాపుసేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టీసీ బుక్‌లను ఆవిష్కరించిన డీఈఓ



వీరఘట్టం, మార్చి 15 ప్రభాతవార్త

బదిలీ సర్టిఫికెట్ (టీసీ) పుస్తకాలను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం డీఈఓ జి.పగడాలమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ టీసీ పుస్తకాల కోసం అటు విజయనగరం, ఇటు శ్రీకాకుళం జిల్లాలకు వెళ్లవల్సి వచ్చేదని అయితే పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటైన తర్వాత ఇంత వరకు టీసీ పుస్తకాలు ఏర్పాటు చేయలేదని, దీని వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురైన దృష్ట్యా మన్యం జిల్లాకు టీసీ పుస్తకాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది ఎంతో శుభపరిణామం అని ఆమె అన్నారు. ఇక్కడ డీఈఓ కార్యాలయంలోనే ఈ టీసీ పుస్తకాలు అందుబాటులో ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ పి.సి.హెచ్. శ్రీనివాసరావు, ఏడీలు రమాజ్యోతి, దామోదరరావు, డీసీ సుధాకర్, సూపరింటెండెంట్ రంగబాబు, డీసీఈబీ సభ్యులు, డీఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 17 నుంచి వీరఘట్టంలో శిర్లు యాత్ర

వీరఘట్టం, మార్చి 15 ప్రభాతవార్త

ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు మండల కేంద్రం వీరఘట్టంలోని సాయినగర్ సమీపంలో ఎల్లమ్మతల్లి ఆలయంలో ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజీ ఆధ్వర్యంలో శిర్లు యాత్ర మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో ఆ ప్రాంతమంతా ముస్తాబైంది. ఈ మూడు రోజులు పాటు విచ్చేసిన భక్తులకు శ్రీసత్యసాయి బాబా భక్తబృందం ఉచితంగా మజ్జిగను సరఫరా చేయనున్నారు. ఈ శిర్లు యాత్రకు వీరఘట్టం మండలంతో పాటు జియ్యమ్మవలస, సీతంపేట, గరుగుబిల్లి, వంగర, పాలకొండ మండలాల నుంచి వేలాది మంది భక్తులు ఎల్లమ్మతల్లిని దర్శించుకున్నారు.

# మండలంలోని పలు గ్రామాల్లో నేడు విద్యుత్ అంతరాయం

కొత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు, పారాపురం, మహసింగి కర్లెమ్మ గ్రామాల్లో శనివారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కొత్తూరు ఏఈకె లక్ష్మణరావు స్థానిక విలేకర్లకు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కొత్తూరు 11 కెవి ఎంహెచ్‌క్యూ ఫీడర్‌లో పనుల నిర్వహణ నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. కావున 11 కెవి టౌన్ ఫీడర్‌పై ఉన్న రైస్ మిల్లులకు, సెల్‌టవర్లకు, పాల కేంద్రాలకుకూడా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతున్న కారణంగా చింతిస్తున్నట్లు ఏఈ లక్ష్మణరావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, మిల్లర్లు, పాలకేంద్రాల యజమాన్యాలకు ఈ అసౌకర్యానికి విద్యుత్ శాఖ సిబ్బందితో సహకరించగలరని ఆయన కోరారు.

# ప్రజా సంక్షేమం కోసం కలిసి పని చేద్దాం

## సమన్వయ సమావేశంలో టీడీపీ నాయకులు



బూర్జ, మార్చి 15 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం కోసం అందరం ఐక్యంతో కలిసి పని చేద్దామని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మొదలవలస రమేష్ అన్నారు. శుక్రవారం ఎపి పేట, కాలపర్తి లాభం, వైకుంఠపురం పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నాయకులతో టీడీపీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఐదేళ్లుగా రాష్ట్రంలో రాక్షస పాలన సాగిందని ఆ పాలనకు నేటితో స్వస్తి చెప్పడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు దుర్భరమైన జీవితాన్ని అనుభవించారని అనేక కేసుల్లో ఇరికించి నకరాన్ని చూపించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలకు అటువంటి పరిస్థితి రాకుండా తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేయనున్న సూపర్‌సిక్స్ పథకాలను జనంలోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరిని ఆకట్టుకోవాలని వారి సమస్యలను తెలుసుకుని వారి సంక్షేమమే ధ్యేయంగా పని చేసి కష్టాల నుంచి వారికి విముక్తి కలిగిద్దామన్నారు. రానున్న ఎన్నికల్లో అరాచకాలు సృష్టించి దౌర్జన్యంతో ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరికాన వెంకటశివసాయి సీతారామరాజు, మండల టీడీపీ నాయకులు హనుమంతు గోపి, కడగల కృష్ణ, అప్పలకృష్ణారావు, బగాది శ్రీరామ్మూర్తి, కొరికాన లలిత మోహనరావు, కొరికాన అరుణ్‌కుమార్, దేవాడ శ్రీనివాసరావు, గిరద శ్రీను, సంపతిరావు సత్యం, రాము, కంట కృష్ణ, రామ్మూర్తి పాల్గొన్నారు.

# మహిళల చేతికిచ్చే ప్రతి రూపాయి సద్వినియోగం అవుతుంది

## జగనన్న హయాంలో మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, మార్చి 15 ప్రభాతవార్త



రాష్ట్రంలో మళ్లీ తిరిగి వైకాపా ప్రభుత్వం వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, అందరికీ మంచి జరుగుతుందని సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. మహిళలు చేతికిచ్చే ప్రతి రూపాయి సద్వినియోగం అవుతుందని గట్టిగా నమ్మే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆ దృఢ సంకల్పంతోనే సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ధిని నేరుగా మహిళల ఖాతాలలోనే సీఎం జగన్ జమ చేస్తున్నారు. నాడు చంద్రబాబునాయుడు మహిళలను మీటింగులకు జన సమీకరణ కోసం ఉపయోగించుకుంటే నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళలను ఆర్థికంగా పైకి తీసుకు వచ్చి లక్షాధికారులను చేశామన్నారు. వైకాపా ప్రభుత్వంలో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించారన్నారు. నియోజకవర్గ పరిధిలో ఆముదాలవలస, పొందూరు, బూర్జ, ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గల లబ్ధిదారులకు వైఎస్సార్ చేయూత నాలుగో విడత సంబరాలు శుక్రవారం పట్టణంలో నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఈ సభలో మహిళ లోకాన్ని ఉద్దేశించి సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడారు. 2014 ఎన్నికల నాటికి 13,400 కోట్ల రూపాయలు ఉన్న డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక గాలికి వదిలేశారన్నారు. ఆ ఎన్నికల్లో తనది కౌంటర్ గ్యారెంటీ అంటూ చంద్రబాబుకు వత్తాసు పలికిన పవన్‌కళ్యాణ్ ఆ తర్వాత కనీసం డ్వాక్రా రుణమాఫీ ఎందుకు చేయలేదని చంద్రబాబును నిలదీసిన సందర్భం ఏనాడు లేదని తమ్మినేని ఎద్దేవా చేశారు. జగనన్న చేయూత పథకం ద్వారా 18750 రూపాయలు లబ్ధిదని నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేశారని అన్నారు. జగనన్న సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ధిని నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత, కాపునేస్తం, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఇలా అనేక సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ధి లక్షలాది రూపాయల మొత్తాన్ని సీఎం జగన్ అక్క చెల్లమ్మల ఖాతాలలో నేరుగా జమ చేశారన్నారు. భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా మహిళలకు ఇంత ఆర్థిక స్వేచ్ఛ ఇచ్చి ఆర్థిక స్వావలంబన చేకూర్చిన దాఖలాలు లేవన్నారు. ఇది జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమని ఇచ్చిన మాట కట్టుబడి పని చేసే ప్రభుత్వమని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపిస్తే ఈ పథకాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాలుగు మండలాలు మరియు మున్సిపాలిటీకి చెందిన కేడర్ మరియు అధికారులు పాల్గొన్నారు.

# డీఈఓ ఆకస్మిక తనిఖీ



సోంపేట, మార్చి 15 ప్రభాతవార్త

సోంపేట మండల విద్యాశాఖ కార్యాలయంను జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా సంబంధిత పెండింగ్ వర్క్స్‌పై మండల విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎస్.జోరాడు, జె.కృష్ణంరాజు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ మరియు విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# బీలబట్టి చెక్‌డ్యాంను పునర్నిర్మాణం చేసి ప్రారంభించిన ఎంపీపీ

సోంపేట, మార్చి 15 ప్రభాతవార్త



మండలం రుషికుడ్డ గ్రామపంచాయతీ పరిధిలో బీలబట్టి చెక్‌డ్యాంను డిఎంఎఫ్ నిధులు 30 లక్షలతో పునర్నిర్మాణం చేసి ప్రారంభోత్సవం చేసిన ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు. ఈ సందర్భంగా ఎంపీపీ దాసు మాట్లాడుతూ చెక్‌డ్యాం వలన సుమారు 900 ఎకరాలు సాగులోకి వస్తుందని, అలాగే వీటి వలన కుత్తుమ, ఇసకలపాలెం, బారువ, జింకిభద్ర, బెంకిలి, పలాసపురం గ్రామాలకు పంట పొలాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నంది రాజు, క్రరి కామేశ్వరరావు, మత్స్యకార డైరెక్టర్ మద్దు రాజారావు, ఎస్సీ సెల్ కార్యదర్శి నగిరి బెనర్జీ, గ్రామపెద్దలు, ముఖ్య నాయకులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# బూర్జపాడులో అభివృద్ధి పనులకు జెడ్పీ చైర్‌పర్సన్ భూమిపూజ

ఇచ్ఛాపురం, మార్చి 15 ప్రభాతవార్త



మండలం బూర్జపాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ భూమిపూజ చేశారు. పెద్దలక్ష్మీపురంలో 5లక్షల రూపాయల నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. మరో 5లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, ఎఎంసి చైర్మన్ బాబూరావు, వైస్ఎంపీపీ దున్న గురుమూర్తి, చిట్టిబాబు, కళ్యాణ్, చల్ల దేవరాజు, దక్కత నూకయ్య, ఆశి పురుషోత్తం, కాళ్ల దేవరాజు, గుజ్జు ఢిల్లీరావు, ఉమామహేశ్వరరావు, కాళ్ల నారాయణ, ఆశి ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# మృతుల కుటుంబాలకు జనసేన బీమా పరిహారం పంపిణీ

ఇచ్ఛాపురం, మార్చి 15 ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు బీమా పరిహారం పంపిణీ చేశారు. కత్తుల శంకర్ బైక్ ప్రమాదంలో మరణించడంతో భార్య కత్తుల ధనలక్ష్మి ఇసుకపాలెం గ్రామానికి చెందిన గంట జనార్ధన్ అనేమత్స్యకారుడు సముద్రం బోటు ప్రమాదంలో మరణించడం భార్య నూకమ్మకు 5లక్షల రూపాయల బీమా పరిహారాన్ని అందజేశారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో పిఎసి సభ్యులు నాగేంద్రబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు దాసరి రాజు, బైపల్లి ఈశ్వరరావు, అనపాన దుర్యోధన, దూగాన దివాకర్, రోకళ్ల భాస్కర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

ఇచ్ఛాపురం, మార్చి 15 ప్రభాతవార్త



బస్టాండ్ జంక్షన్‌లో భగవతి స్వేచ్ఛావతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎంవిఐ టి.దుర్గాప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. మొదటి రోజు మజ్జిగ పంపిణీ చేస్తూ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి లోను కాకూడదు



ఇచ్ఛాపురం, మార్చి 15 ప్రభాతవార్త

పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కాకూడదని ఇంపాక్ట్ ట్రైనర్ మోటివేషనల్ స్పీకర్ పల్లంటి చిరంజీవి అన్నారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. నీరు ఎక్కువగా తాగాలని, పండ్ల రసాలు తీసుకోవాలని సాత్విక ఆహారం తీసుకోవాలని, మసాలా పదార్థాలకు దూరంగా ఉండాలని, జంక్ ఫుడ్స్ తినరాదని సూచించారు. అనంతరం చిరంజీవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కెసిపూరి, సురేఖ పట్నాయక్, లక్ష్మీనర్సింహారెడ్డి, తేజష్, మాధవి,పాల్గొన్నారు.

# డొంకూరు చర్చ్ ప్రహరీ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు

ఇచ్ఛాపురం, మార్చి 15 ప్రభాతవార్త



డొంకూరులో ఆంధ్రా బాపిస్ట్ చర్చ్ ప్రహరీగోడ నిర్మాణానికి 5లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులు మంజూరయ్యాయి. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌పిరియా విజయమ్మ, ఎంఎల్‌సి నర్తు రామారావులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్, ఫాస్టర్ రాజశేఖర్, బిమ్మో బెహరా తదితరులు పాల్గొన్నారు. అనంతరం డొంకూరులో 5లక్షల రూపాయల జెడ్పీ నిధులతో అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పది లక్షల రూపాయల ఉపాధిహామీ నిధులతో బీచ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయపార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు మేలు చేయాలి



ఇచ్ఛాపురం, మార్చి 15 ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష రాజకీయపార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు మేలుచేసేవిధంగా పొందుపర్చాలని నియోజకవర్గ రైతు కుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బెల్లుపడ జామి ఎల్లమ్మ గుడి వద్ద రైతు కుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జన్నెల సూర్యవరప్రసాద్, కాళ్ల ధర్మారావు, తిప్పన కూర్మారెడ్డి, దక్కత విశ్వనాధరెడ్డి, దుర్గాశి పాపారావు, దున్న లోకేష్, బచ్చు రఘునాథ్, ఆనందరావు, వీరాస్వామి, దామోదరరావు, గిరిబాబు, సత్యనారాయణ, కృష్ణ, నూకయ్య, ఉమాపతి, కిరణ్‌కుమార్, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడండి... ప్రాణాలు కాపాడుకోండి

ఆముదాలవలస, మార్చి 15 ప్రభాతవార్త



ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సీఐ దివాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆముదాలవలసలో ఎవరూ హెల్మెట్ ధరంచడం లేదని, ఇటీవల నాలుగైదు ప్రమాదాల్లో తలకు దెబ్బ తగలడంతో ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకుని తమ కుటుంబాల కోసం ఆలోచించాలన్నారు. అలాగే ప్రజలు ఫేక్‌లింక్‌లు క్లిక్ చేసి మోసపోతున్నారని, ఇది ప్రతి ఒక్కరు గమనించాలని, సైబర్ నేరగాళ్లు బ్యాంకు జోన్ల పేరిట మోసం చేస్తున్నారని జాగ్రత్త వహించాలన్నారు. మూడేళ్ల క్రితం గంజాయి ముద్దాయి తప్పించుకుని తిరుగుతున్నాడని, శుక్రవారం అతన్ని మెయిన్‌రోడ్డు సమీపంలో వన్‌వే జంక్షన్ వద్ద సీసీ పుటేజ్ ఆధారంగా పట్టుకున్నామని తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్సై వెంకటేష్ పాల్గొన్నారు.



# పోలీసుల కవాతు

కంచిలి, మార్చి 15 ప్రభాతవార్త

రానున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పోలీసులు కవాతు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం కంచిలి మెయిన్‌రోడ్డు మీదుగా అలాగే గొల్ల కంచిలి గ్రామంలో ఎస్సై జి.రాజేష్ ఆధ్వర్యంలో సిఆర్‌పిఎఫ్ బృందంతో ఈ కవాతు నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా ముందస్తు చర్యగా ఈ కవాతు నిర్వహించినట్లు తెలిపారు.

# 17లోగా ధరఖాస్తులు చేసుకోవాలి

కోటబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త

మండలం చిన్నహరిశ్చంద్రపురంగ్రామంలో శ్రీ పంచదామ క్షేత్రం ఇప్పటి వరకు ఉన్న కార్యవర్గం పదవీ కాలం ఈ నెల 18తో ముగుస్తుందని క్షేత్ర అభివృద్ధి సేవా సంస్థాన్ ఉప్పాడ కనకరాజు తెలిపారు. కొత్త కార్యవర్గం నియామకం కొరకు కొత్తగా సభ్యులుగా చేరదల్చిన వారు ఈ నెల 17లోగా ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ధరఖాస్తులు చేసుకున్న వారు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారై ఉండాలని ఆదార్‌కార్డు, శ్రీపంచదామ క్షేత్ర సేవాసంస్థాన్ చిన్నహరిశ్చంద్రపురం పేరున వెయ్యి రూపాయల డీడీ తీయాలని ఇది వరలో తీయించుకున్న ఫోటోలు, అలాగే జిల్లా వాసిగా గుర్తింపబడిన ధృవపత్రం, లేదా జన్మ ధృవపత్రం, ఇంటి పన్ను రశీదు గాని, భూమిపన్ను రశీదుగాని ఉండాలని ఆయన పేర్కొన్నారు. అయితే నూతన కార్యవర్గంలో తీసుకోవడమన్నది శ్రీపంచదామ క్షేత్ర అభివృద్ధి సేవాసంస్థాన్ నిర్ణయమని, నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నవారికే నియామకం జరుగుతుందన్నారు.

# ఈ ఐపిఎల్‌లోనైనా అదృష్టం వరించేనా?

## ఇంత వరకూ ఒక్కసారి కూడా టైటిల్ గెలవని టీములివే



**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** మారో వారం రోజుల్లో ప్రారంభం కానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నెల 22 నుండి మొదలయ్యే ఈ టోర్నీని దక్కించుకునేందుకు అన్ని జట్లూ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాగా ఐపిఎల్ క్రికెట్ టోర్నీలో పాల్గొంటున్నా ప్రముఖమైన, స్టార్ ఆటగాళ్లు ఉన్న పలు టీములు సైతం పరాజయాన్ని చవిచూస్తున్నాయి. ఐపిఎల్ ప్రారంభమైన 2008 నుండి 2023 వరకూ జరిగిన 16 సీజన్లలో ప్రధానమైన జట్లు ఒక్కసారి కూడా టైటిల్‌ను సాధించలేకపోయాయి. ఇప్పటికీ కొన్ని జట్లు తొలి టైటిల్ సాధించాలనే ఆశతో ఎదురు చూస్తూనే ఉన్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ), పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ క్రికెట్ టోర్నీలో చాంపియన్ షిప్‌ను సాధించలేకపోయాయి.

ఈ ఐపిఎల్ 17వ సీజనుల్లో అయినా చాంపియన్ కావాలని ఈ జట్టు గట్టి పట్టుదలతో ఉన్నాయి. కాగా భారీ ఫ్యాన్స్ ఫాలోయింగ్ కలిగిన ఆర్సీబీ జట్టును ఐపీఎల్‌లో ప్రతీ సీజనులోనూ దురదృష్టం వెంటాడుతూనే ఉంది. స్టార్ ప్లేయర్లు ఈ బెంగుళూరు టీముకు ఉన్న ప్రత్యేకత. అయినా ఇంత వరకూ ఒక్క సారి కూడా టైటిల్‌ను కైవసం చేసుకోలేకపోయింది. బ్యాటింగ్, బౌలింగ్ పరంగా బలంగా ఉన్న బెంగుళూరు జట్టు ప్రతీ సీజనులోనూ భారీ అంచనాలతో ఐపీఎల్ బరిలోకి దిగడం, ఏదో ఒక దశలో నిరాశపర్చడం ఆనవాయితీగా మారింది. కోహ్లీ నుండి డుప్లేసిస్ కెప్టెన్సీ లోకి వచ్చినా జట్టు పరిస్థితిలో ఏ మాత్రం మార్పు రాలేదు. కోహ్లీ, డు ప్లేసిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, కామెరూన్ గ్రీన్ వంటి హాజట్టర్లను కలిగి ఉండటం ఈ జట్టుకు ప్రధాన బలం. అలాగే సిరాజ్, అర్జారీ జోసెఫ్, ఆకాశ్ దీప్, ఫెర్గూసన్, వైశాక్ విజయ్‌కుమార్ వంటి నాణ్యమైన బౌలర్లు సైతం ఉన్నారు. 2009, 2011, 2016 సీజన్లలో చివరి మెట్టు వరకూ వెళ్లినా అక్కడ పల్టీ కొట్టింది. గత సీజనులో ప్లే ఆఫ్స్‌కు కూడా అర్హత సాధించ లేక 6వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ నెల 22న ఐపీఎల్ ఓపెనింగ్ మ్యాచ్‌లో చెన్నయ్‌తో ఈ ఆర్సీబీ జట్టు తలపడనుంది. ఇక మంచి అంచనాలతో బరిలోకి దిగడం, చెత్త ప్రదర్శనతో ముగింపు పలకడం పంజాబ్ కింగ్స్‌కు ఆనవాయితీ అయింది. 16 సీజన్లలో ఒక్కసారి మాత్రమే ఫైనల్‌లో అడుగు పెట్టింది. 2014లో టైటిల్ పోరుకు అర్హత సాధించినా కోల్‌కత్తా చేతిలో ఓడిపోయింది. మొతతనంగా లీగ్‌లో ఈ జట్టు రెండుసార్లు మాత్రమే ప్లే ఆఫ్‌కు చేరుకుంది. గత ఏడాది శిఖర్ ధావన్ కెప్టెన్సీలో ఈ టీమ్ 8వ స్థానంతో సరిపెట్టింది. ధావన్, బెయిర్ స్టో, లివింగ్‌స్టోన్. జితేశ్ శర్మలతో గట్టి బ్యాటింగ్‌దళం, రబాడ, అర్ష్‌దీప్ సింగ్, సామ్ కర్రన్, నాథన్ ఎలిస్, హార్షల్ పటేల్, క్రిస్ వోక్స్ వంటి మంచి బౌలర్లు ఈ జట్టు సొంతం. ఈ నెల 23న ఢిల్లీతో పంజాబ్ టోర్నీని ప్రారంభించనుంది. కాగా ఢిల్లీ క్యాపిటల్ టీమ్ ఇప్పటి వరకూ ఒక్కసారి మాత్రమే ఫైనల్ వరకూ వెళ్లగలిగింది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఢిల్లీ 2020లో ఫైనల్‌కు చేరినా అక్కడ ముంబై చేతిలో ఓడింది. బ్యాటింగ్ పరంగా డేవిడ్ వర్నర్, మిచెల్‌మార్ష్, పృథ్వీషా, బౌలింగ్‌లో కుల్దీప్‌యాదవ్, లుంగిఎంగిడి, ముఖేష్ కుమార్, నోర్జే, అక్షరపటేల్, ఖలీల్‌అహ్మాద్ వంటి గట్టి ఆటగాళ్లు ఉండగా, ఈనెల 23న పంజాబ్ కింగ్స్‌తో ఢిల్లీ తనతొలిమ్యాచ్ ఆడనుంది.

లక్నో సూపర్ జైయింట్స్ గత ఏడాది మంచి ప్రదర్శన చేసింది. వరుసగా రెండు సార్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. రాహుల్, క్వింటాన్ డికాక్, దేవదత్ పడిక్కల్, నికోలస్ పూరన్‌లతో బ్యాటింగ్ దళం, కైల్ మేయర్స్, మార్కస్ స్టోయినిస్, కృనాల్ పాండ్యా వంటి ఆల్ రౌండర్లు, ఉల్ హక్, డేవిడ్ విల్లీ, శివమ్ మావి, యశ్ ఠాకూర్, మోహ్సిన్ ఖాన్, బిష్ణోయ్‌లతో బౌలింగ్ దళం కలిగిన ఈ జట్టు ఈ నెల 24న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీ కొట్టనుంది.

# రెండో రౌండ్‌లో స్టార్ షట్లర్ సింధు ఓటమి



**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో రెండో రౌండ్‌లోనే స్టార్ షట్లర్ల సింధు ఓటమిపాలైంది. ప్రపంచ 11వ ర్యాంకర్‌గా ఉన్న సింధు ఈ రెండో రౌండ్‌లో దక్షిణ కొరియాకు చెందిన వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ అన్ సె యంగ్ చేతిలో 19-21, 11-21 తేడాతో పరాజయం చెందింది. ఈ మ్యాచ్ కేవలం 42 నిముషాల్లోనే ముగిసింది. కాగా అన్ సె యంగ్‌తో ఇప్పటి వరకూ సింధు ఆరుసార్లు తలపడగా, అన్ని సార్లు ఆమెకు ఓటమే ఎదురైంది. తాజాగా ఏడో సారి కూడా ఓడిపోయింది. ఇకపోతే రీసెంట్‌గా పారిస్ వేదికగా ముసిగిన ఫ్రెంచ్ ఓపెన్‌లోనూ క్వార్టర్స్‌లోనే సింధు నిష్క్రమించింది. ఈ పోరులో అన్ సె యంగ్ పూర్తిగా సింధును డామినేట్ చేసింది. తొలి గేమ్‌లో సింధు కాస్త పోటీ ఇచ్చినా రెండో గేమ్‌లో మాత్రం మొత్తంగా చేతులెత్తేసింది. తొలి గేమ్‌లో యంగ్‌పై అనుసరించాల్సిన వ్యూహం కోసం మధ్యలో కాసేపు కోర్టు పక్కనే ఉన్న తన మెంటార్, బ్యాడ్మింటన్ లెజెండ్ ప్రకాశ్ పదుకొణెతో సింధు చర్చించింది. అయినా కూడా సింధు మొదటి గేమ్‌లో ఓటమిని అందుకుంది. ఫస్ట్ గేమ్‌లో డిఫెన్స్‌ను సడెన్‌గా అటాకింగ్‌గా మార్చేసి సింధుపై యంగ్ పైచేయి సాధించింది. అలా సింధు గేమ్‌ను 19-21తో కోల్పోయింది. రెండో గేమ్‌లోనూ యంగ్ ఆధిపత్యం చెలాయించింది. అలాకింగ్, డిఫెన్స్‌తో సింధుపై విరుచుకుపడింది. అలా 21-11తో గేమ్‌తో పాటు, మ్యాచ్ గెలిచి యంగ్ క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టింది. అలా సింధు పరాజయంతో ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ ఉమెన్స్ సింగిల్స్ కేటగిరీలో భారత్ పోరాటం ముగిసింది. అంతకుముందు తొలి రౌండ్‌లోనే ఆకర్షి కశ్యప్ ఓటమి పాలైంది.



## కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున

# మిచెల్ స్టార్క్ సిద్ధం

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ఎనిమిది సీజన్లతో పాటు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌కు దూరంగా ఉన్న మిచెల్ స్టార్క్ 2024 సీజన్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఈ నెల 23న ఈడెన్ గార్డెన్స్‌లో జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 కోల్‌కత్తా తమ తొలి మ్యాచ్‌లో సన్ రైజర్స్‌తో తలపడుతోంది. గత డిసెంబరులో దుబాయ్‌తో జరిగిన వేలంలో కోత్‌కత్తా నైట్ రైడర్స్ ఈ ఆస్ట్రేలియా పేసర్‌ను 24.75 కోట్ల రూపాయల భారీ ధరకు కొనుగోలు చేసింది. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక రేటు పలికిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. ఒక బౌలర్ కోసం ఇంత పెద్ద మొత్తాన్ని వెచ్చించడంతో స్టార్క్ తన ధరకు న్యాయం చేయగలుగుతాడా అనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా స్టార్క్ ఇండియన్ ప్రీమియల్ లీగ్‌లో ఇప్పటి వరకూ 27 మ్యాచ్‌ల్లో 34 వికెట్లు పడగొట్టాడు. పదునైన యార్కరాలు వేయడంలో దిట్ట. స్టార్క్ 2018లో నైట్ రైడర్స్ వేలంలో చివరిసారిగా తీసుకుంది. అయితే గాయం కారణంగా టోర్నీ నుండి దూరమయ్యాడు. ఈ సారి ఈ పేస్ బౌలర్‌పై కోల్‌కత్తా నైట్ రైడర్స్ భారీగానే ఆశలు పెట్టుకుంది. కేకేఆర్ మెంటార్‌గా ఉంటున్న గంభీర్ మాత్రం స్టార్క్‌పై చాలా కాన్ఫిడెండ్‌గా ఉన్నాడు. ఈ ఆసిస్ బౌలర్‌పై ప్రశంసల వర్షం సైతం కురిపించాడు. స్టార్క్ కోసం ఎంత డబ్బు ఖర్చు చేసినా అతనిపై ఎలాంటి ఒత్తిడి ఉండదన్నాడు. అతను మా జట్టుకు కీనప్లేయర్‌గా మారతడాడని వ్యాఖ్యానించాడు.

# ఆస్ట్రేలియాకు స్టార్ క్రికెటర్ బిగ్ షాక్



**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ వేళ ఆస్ట్రేలియాకు స్టార్ క్రికెటర్ పెద్ద షాక్ ఇచ్చాడు. టెస్టు క్రికెట్‌కు మాథ్యూ వేడ్ రిటైర్మెంట్ ప్రకటించారు. వన్డేలు, టీ 20ల్లో కొనసాగుతానని వెల్లడించాడు. జూన్ నెలలో ప్రారంభమయ్యే టీ 20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టుకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న మాథ్యూ వేడ్ ఆరంభంలో కొన్ని మ్యాచ్‌లకు ఉంటాడని ఇటీవల ఆ జట్టు యాజమాన్యం ఇప్పటికే ప్రకటించింది. కాగా మాథ్యూ ఇప్పటి వరకూ 36 టెస్టులు, 29.87 సగటుతో 1,613 పరుగులు చేశాడు. అలాగే 4 సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు కొట్టాడు. అనేక మ్యాచ్‌ల్లో జట్టును కీలక సమయాల్లో ఆదుకున్నాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.